తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం








సంపుటి :03, సంచిక :40 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, సోమవారం ఆగస్టు 04, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur


## సిఎం రేవంత్‌తో చిరంజీవి భేటీ



**హైదరాబాద్,ఆగస్టు 03(తెలుగు వెలుగు):**ప్రముఖ సినీ నటుడు, మెగాస్టార్ చిరంజీవి ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసానికి విచ్చేసిన చిరంజీవిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. ఇరువురూ కొంత సేపు వివిధ అంశాలపై చర్చించారు. కలిసారే తప్ప రాజకీయ అంశాలేవీ చర్చించలేదని తెలిసింది.

# రాష్ట్రపతితో మోడీ, అమిత్ షా సమావేశం

**న్యూఢిల్లీ:ఆగస్టు 03(తెలుగు వెలుగు):** ఆదివారం అనూహ్య రీతిలో ప్రధాని నరేంద్ర మోడీ, హోం మంత్రి అమిత్ షా వేర్వేరుగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో సమావేశం అయ్యారు. ఓ వైపు పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సోమవారం తిరిగి ఆరంభమవుతున్న దశలో ఈ భేటీలపై ఆసక్తి నెలకొంది. వెంట వెంటనే గంటల వ్యవధిలో వీరు రాష్ట్రపతి భవన్‌కు వెళ్లడం, ఎక్కువసేపే చర్చించడం వెనుక కారణాలు వెంటనే వెల్లడికాలేదు. ప్రధాని కార్యాలయం నుంచి కానీ, హోం మంత్రి ఆఫీసు నుంచి కానీ ఈ భేటీ గురించి ఎటువంటి సమాచారం వెలువడలేదు. అయితే రాష్ట్రపతి భవన్ నుంచి ఎక్స్ సామాజిక మాధ్యమ వేదిక ద్వారా వీరి సమావేశం గురించి తెలిసింది. ముందుగా సాయంత్రం పూట వెలువడిన సమాచారంలో ప్రధాని మోడీ వచ్చి రాష్ట్రపతిని కలిశారని ప్రకటించారు. గంటల తరువాత హోం



మంత్రి అమిత్ షా రాష్ట్రపతితో సమావేశం అయ్యారని వివరణలు వెలువడ్డాయి. విదేశీ పర్యటనల తరువాత ప్రధాని మోడీ రాష్ట్రపతిని కలుసుకోవడం ఇదే మొదటిసారి. మిగతా2లో...




## సర్‌పై మరింత జోరు నిరసన హోరు

**7న ఇండియా కూటమి విందు భేటీ**

**మరుసటి రోజు ఇసి వద్దకు ర్యాలీ**

**పార్లమెంట్‌లోనూ మరింతగా పట్టు**

**న్యూఢిల్లీ:ఆగస్టు 03(తెలుగు వెలుగు):** బీహార్ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ(సర్)పై ప్రతిపక్ష ఇండియా కూటమి తమ నిరసన కార్యక్రమాలను ఉధృతం చేయనుంది. మిగతా2లో...

## ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌కు కర్రుకాల్చి వాతపెట్టాలి

**కాంగ్రెస్ అగ్రనేతలు డిక్లరేషన్ల పేరుతో**

**అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారు**

**అసమర్థ, అవినీతి కాంగ్రెస్ పాలనకు**

**తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్పాలి**


**రాష్ట్రంలో బిజెపి, కాంగ్రెస్ పార్టీలు**

**కలిసి కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయి**

**బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్**



**హైదరాబాద్,ఆగస్టు 03(తెలుగు వెలుగు):** జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో మళ్లీ గులాబీ జెండా ఎగరాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టిన గ్రేటర్ హైదరాబాద్ ప్రజలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానన్నారు. బీఆర్ఎస్ పార్టీకి 50వేల మంది కార్యకర్తల సభ్యత్వం ఉన్న నియోజకవర్గం జూబ్లీహిల్స్ నియోజకవర్గమని.. ఉప ఎన్నికల్లో మళ్లీ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలువాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అనేక సంక్షేమ పథకాలు ఆగిపోయాయన్నారు. అబద్ధపు హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని.. అధికారంలోకి వచ్చాక బస్తీల్లో ఉండే పేదల ఇండ్లు కూల్చుతున్నదని మండిపడ్డారు. సీఎం రేవంత్ కొడంగల్‌లో ఎఫ్‌టీఎల్‌లో ఇల్లు కట్టుకున్నాడని.. మిగతా2లో...



## బాపట్ల జిల్లాలో ఘోరం..

**బండరాళ్లు పడి ఆరుగురు మృతి**

**పదిమందికి తీవ్రగాయాలు.. నలుగురి పరిస్థితి ఆందోళనకరం**

**క్వారీ యాజమాన్యం భద్రతా చర్యలు చేపట్టలేదని అధికారుల ప్రాథమిక నిర్ధారణ**

**ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర దర్యాప్తు జరపాలి**

**అధికారులను ఆదేశించిన సిఎం చంద్రబాబు**

**హైదరాబాద్,03(తెలుగు వెలుగు):** ఎపిలోని బాపట్ల జిల్లా బల్లికురవలో ఆదివారం ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. గ్రానైట్ క్వారీలో బండరాళ్లు మీద పడడంతో ఆరుగురు కార్మికులు దుర్మరణం చెందారు.ఇప్పటివరకు నాలుగు మృతదేహాలు వెలికితీశారు. బండరాళ్ల కింద చిక్కుకున్న మరో ఇద్దరి మృతదేహాలను బయటకు తీసేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదం జరిగిన సమయంలో క్వారీలో 16 మంది కార్మి కులు పనిచేస్తున్నారు. ఘటనలో తీవ్రంగా గాయపడిన మరో 10 మంది కార్మికులను మెరుగైన వైద్యం నిమిత్తం నరసరావుపేట ఆసుపత్రికి తరలి ంచారు. వారిలో నలుగురి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. క్వారీ యాజమాన్యం మిగతా2లో...

## ఎపి విభజన చట్టానికి బనకచర్ల వ్యతిరేకం: ఉత్తమ్



**హైదరాబాద్, 03(తెలుగు వెలుగు):** రాష్ట్రం నుంచి ప్రతిపాదన ఇవ్వటం వల్లనే కేంద్రం బనకచర్లను వ్యతిరేకించిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కాళేశ్వరాన్ని మంథని నియోజకవర్గ పరిధిలో కట్టారని ఒక్క ఎకరానికి కూడా నీరు ఇవ్వలేదని అన్నారు. మిగతా2లో...

## నీటి వాటాలో ఒక చుక్క వదులుకోం..

**- లోకేష్‌కు మంత్రి పొన్నం కౌంటర్**



**హైదరాబాద్,ఆగస్టు 03(తెలుగు వెలుగు):**లోగడ కేంద్ర ప్రభుత్వం, ఇంకా ట్రిబ్యునల్ తెలంగాణకు కేటాయించిన నీటి వాటా విషయంలో ఒక చుక్క కూడా వదులుకోం..' అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ మంత్రి మిగతా2లో...



## ఇజ్రాయెల్ భీకర దాడులు..

**- గాజాలో 27మంది జనం బలి**

**డియిర్ అల్ బలాహ్,03(తెలుగు వెలుగు):** ఇజ్రాయెల్ సేనలు ఆదివారం మరోసారి గాజాలోని రెండు అన్నార్థుల సహాయక కేంద్రాల వద్ద దాడులకు పాల్పడింది. ఈ ఘటనలో కనీసం 27 మంది వరకూ మృతి చెందారు. మిగతా2లో...

## ఈ నెల 5న ఢిల్లీలో ఈసీ కీలక భేటీ..

**- బీఆర్‌ఎస్ ప్రతినిధి బృందానికి ఆహ్వానం..!**




2లో

## 'బెంగాలీని బంగ్లాదేశ్ భాష' అంటారా?..

**- ఢిల్లీ పోలీసులపై మమత ఫైర్..!**

**న్యూఢిల్లీ:ఆగస్టు 03(తెలుగు వెలుగు):**పశ్చిమ బెంగా ల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ ఢిల్లీ పోలీసులపై ఫైరయ్యారు. తమ రాష్ట్ర భాష అయిన బెంగాలీని బంగ్లాదేశ్ భాష అంటూ పోలీసులు పేర్కొనడంపై ఆమె మండిపడ్డారు. లోది కల్నల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది రాసిన లేఖను చూపిస్తూ మమతా ఘాటు వ్యాఖ్యలు చేశారు. అయితే.. భారతీయ జనతా పార్టీ మాత్రం ఆమె వ్యాఖ్యలను తోసి పుచ్చింది.బంగ్లాదేశ్ భాషలో ఉన్న కొన్ని డాక్యుమెంట్లను అనువాదం చేసే క్రమంలో బెంగాలీ అని పొరపాటున రాశారు. ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న మమతా ఢిల్లీ పోలీసులపై గరమైంది. ఆ లేఖ ప్రతిని సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ఆమె.. రాజ్యాంగం అనుమతించని భాషతో బెంగాలీని, బెంగాలీలను అవమానించారని కేంద్రాన్ని ఆమె దుయ్యబట్టింది. ఆ లేఖను బంగా భవన్‌కు పోలీసులు రాశారు. సరైన ఆధారాలు లేకుండా భారత్‌లో నివసిస్తున్న ఎనిమిదిమంది అనుమానిత బంగ్లాదేశీయుల గురించి ఆ లేఖలో పోలీసులు పేర్కొన్నారు. అయితే.. బెంగాలీ స్థానంలో బంగ్లాదేశ్ లాంగ్వేజెస్ అని రాశారు. ఈ విషయాన్ని మమత కావాలనే పెద్దది చేస్తున్నారని బీజేపీ అంటోంది. భాష పేరుతో ప్రజల మధ్యే విద్వేషాలు రెచ్చగొట్టాలని మమతా బెనర్జీ చూస్తున్నారని ఆ పార్టీత నేతలు కౌంటర్ ఇచ్చారు.




## రూ.650 కోట్లతో ఎల్బీనగర్-పెద్ద అంబర్ పేట మధ్య ఎలివేటెడ్ కారిడార్

**2 నెలల్లో హైదరాబాద్-విజయవాడ మధ్య గ్రీన్‌ఫీల్డ్ రహదారి పనులు ప్రారంభం**

**మెట్రో రైలు రెండో దశ పనుల బాధ్యత సిఎం నాపైనే ఉంచారు**

**మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి**



**హైదరాబాద్,ఆగస్టు 03(తెలుగు వెలుగు):** నగర శివారులోని ఎల్బీనగర్ నుండి పెద్ద అంబర్ పేట వరకు సుమారు రూ.650 కోట్ల వ్యయంతో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం చేయబోతున్నామని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఎలివేటెడ్ కారిడార్‌కు సంబంధించి వనస్థలి పురం జంక్షన్‌లో మంత్రి ఆదివారం క్షేత్ర స్థాయి పరిశీలన చేశారు. ఎన్‌హెచ్ ఎస్.ఈ ధర్మారెడ్డి, పలువురు ఆర్ అండ్ బి అధికారులు ఎలివేటెడ్ కారిడార్ ప్రతిపాదనలు, డిజైన్లను మంత్రికి వివరించారు. వీటిని పరిశీలించిన మంత్రి త్వరగా కేంద్రం అనుమతి పొంది, పనులు ప్రారంభించే విధంగా తీసుకోవాల్సిన చర్యలపై ఎన్‌హెచ్ అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. మంత్రి వెంట ఇబ్రహీం పట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, ఆర్‌డిసి చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, స్థానిక నేతలు ఉన్నారు. మంత్రి మాట్లాడుతూ ఈ కారిడార్ చాలా ప్రత్యేకమైందని, ఎల్బీనగర్ నుండి హయత్ నగర్, పెద్ద అంబర్ పేట వరకు, ఓఆర్ఆర్ మీదుగా ఎలివేటెడ్ కారిడార్ ఉంటుందని పేర్కొన్నారు. వనస్థలి పురం నుండి హయత్ నగర్ రేడియో స్టేషన్ వరకు సుమారు 6 కి.మీ మెట్రో రైలు మార్గం గుండా ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణాన్ని చేపట్టాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీనీ మిగతా2లో...

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# రాష్ట్రపతితో మోడీ, అమిత్ షా సమావేశం

(మొదటి పేజీ తరువాయి)

అమెరికా పాతిక సుంకాల విధింపు తరువాత ప్రధాని మోడీ హుటాహుటిన రాష్ట్రపతిని కలుసుకోవడం కూడా ఇదే తొలిసారి. రాజ్యసభ ఛైర్మన్, ఉపరాష్ట్రపతి అయిన జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామా, తరువాత ఈ పదవికి ఎన్నిక ప్రక్రియ కూడా కీలక అంశాలుగా మారాయి. బీహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ సర్‌పై పార్లమెంట్‌లో తీవ్ర ప్రతిష్టంభన సభా కార్యక్రమాలకు ఆటంకం కల్గిస్తోంది. జులై 21వ తేదీన వర్షాకాల సెషన్ ఆరంభం తరువాత చిన్న చిన్న బిల్లులు ప్రతిపక్షాల నిరసనల మధ్య ఆమోదం పొందాయి. సిందూర్, పహల్గాం దాడులపై రెండు సభలలో సుదీర్ఘ చర్చ ప్రభుత్వ సమాధానం, విపక్షాల ఘాటైన విమర్శల పర్వం సాగింది. ఇక మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన పొడిగింపుపై లోక్‌సభ ఆమోదం లభించింది. రాజ్యసభలో దీనిపై చర్చ జరగాల్సి ఉంది. ఉప రాష్ట్రపతి పదవికి ఎన్నిక సెప్టెంబర్ 9వ తేదీన జరుగుతుందని పేర్కొంటూ ఎన్నికల సంఘం ఇటీవలే ప్రకటన వెలువరించింది. ఈ కీలక పదవికి ఎన్నిక అంశం కూడా ప్రధాని మోడీ, అమిత్ షాలు రాష్ట్రపతి వద్ద ప్రస్తావనకు వచ్చి ఉంటాయని భావిస్తున్నారు. విదేశీ పర్యటన తరువాత రాష్ట్రపతిని ప్రధాని మర్యాదపూర్వకంగా కలుసుకోవడం జరిగి ఉంటుందని కొన్ని వర్గాలు తెలిపాయి. అయితే కొన్ని కీలక కారణాలతోనే రాష్ట్రపతితో మోడీ, అమిత్ షాలు భేటీ అయి ఉంటారని, ఇది ఈ సోమవారం నుంచి ఆరంభం అయ్యే పార్లమెంట్ సెషన్ క్రమంలో వెల్లడి అవుతుందని మరికొన్ని వర్గాలు విశ్లేషించాయి.

# ఎపి విభజన చట్టానికి బనకచర్ల వ్యతిరేకం: ఉత్తమ్

(మొదటి పేజీ తరువాయి)

రామగుండం నియోజకవర్గం అంతర్గంలో రామగుండం ఎత్తిపోతలలను మంత్రి ఉత్తమ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ..బనకచర్ల విషయంలో ఎపి మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యలను వ్యతిరేకిస్తున్నామని అన్నారు. తెలంగాణ నీటి హక్కుల ఉల్లంఘన అని ఇప్పటికే పలుమార్లు చెప్పామని పేర్కొన్నారు. ఎపి విభజన చట్టానికి బనకచర్ల వ్యతిరేకమని తెలియజేశారు. బిఆర్‌ఎస్ నేతలు మాట్లాడుతూ ప్రజల్లో తప్పుడు సంకేతాలు ఇస్తున్నారని, రూ. లక్ష కోట్లను గత ప్రభుత్వం వ ృథా చేసిందని మండిపడ్డారు. రూ. 38 వేల కోట్లతో ప్రాణహిత- చేవెళ్ల కట్టి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఉపయోగంలో లేకపోయిన రికార్డు స్థాయిలో వరి పంట పండిందని కొనియాడారు. గోదావరి పరివాహక ప్రాంతాలకు పూర్తిస్థాయిలో ఉపయోగంలోకి తీసుకొస్తామని, ఇచ్చంపల్లి వద్ద ప్రాజెక్టు కట్టాలని గతంలో నిర?యం జరిగిందని తెలియజేశారు. దాన్ని అమలు చేస్తామని అన్నారు. గోదావరి జలాలను రాయలసీమకు తీసుకు వెళ్తానని మాజీ సిఎం కెసిఆర్ గతంలో అన్నారని చెప్పారు. ఇప్పటికే నిర్మాణంలో ఉన్న వాటితో పాటు కొత్త ప్రాజెక్టులను గోదావరిపై కడతాం ఉత్తమ్ కుమార్ రెడ్డి అని స్పష్టం చేశారు.

# నీటి వాటాలో ఒక చుక్క వదులుకోం..

(మొదటి పేజీ తరువాయి)

నారా లోకేష్ బనకచర్ల ప్రాజెక్టు విషయంలో చేస్తున్న వాదనలో ఏ మాత్రం వాస్తవం లేదని మంత్రి పొన్నం ఆదివారం మీడియాతో మాట్లాడుతూ విమర్శించారు. నీటికి సంబంధించిన విషయంలో రెండు తెలుగు రాష్ట్రాలు సంయనంతో పరిష్కరించుకుంటే బాగుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. లేనిపక్షంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో నెలకొన్న పరిస్థితులు పునరావ ృత్తం అవుతాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆ పరిస్థితి రాకుండా చూసుకోవాలని ఆయన మంత్రి లోకేష్‌నుద్దేశించి వ్యాఖ్యానించారు. నీటి విషయంలో మా కోటా, వాటా పూర్తికాక ముందే వరద జలాల పేరిట ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టడం భావ్యం కాదని మంత్రి పొన్నం ఆయనకు సూచించారు. రైతుల హక్కుల కోసం తాము బాజప్తా మాట్లాడుతామన్నారు.

# ఇజ్రాయెల్ భీకర దాడులు..

(మొదటి పేజీ తరువాయి)

అనేక మంది గాయపడ్డారు. ఈ విషయాన్ని గాజాలోని ఆరోగ్య మంత్రిత్వశాఖ వర్గాలు తెలిపాయి. గాజాలో ఇజ్రాయెల్ సహకారంతోనే ఆజా హ్యూమానిటేరియన్ ఫౌండేషన్ (.జిహెచ్‌ఎఫ్) అన్నార్థులకు తిండి, మందులు మంచినీళ్ల పంపిణి చేపడుతోంది. పలు ఆసుపత్రులలో, ఈ శిబిరాల వద్ద ఇజ్రాయెల్ దాడుల క్రమంలో సరుకులు మందులు అందక వందలాది మంది చనిపోతున్నారని వార్తలు వెలువడ్డాయి. దీనితో గాజాలోని కొన్ని నిర?త ప్రాంతాలలో ఇజ్రాయెల్ గత కొద్దిరోజులుగా దాడులను రోజుకు కొన్ని గంటల పాటు విరమించింది. అయితే ఇప్పుడు ఆదివారం రెండు చోట్ల దాడులను ఉధ ృతం చేసింది. సహాయక కేంద్రాల వద్ద దాడుల్లో పది మందికిపైగా మ ృతి చెందారు. మృతులు ఎక్కువగా పౌరులే అని వెల్లడైంది. కాగా గాజాలో కిక్కిరిసి జన సంచారం ఉండే జికిమ్ చౌరస్తా వద్ద ఇజ్రాయెల్ సేనల దాడిలో 20 మంది వరకూ చనిపోయారు. తిండి, మందులు మంచినీటి కోసం ఇక్కడికి పెద్ద సంఖ్యలో జనం తరలివచ్చిన దశలోనే కాల్పులు జరిగినట్లు వెల్లడైంది. జిహెచ్‌ఎఫ్ కేంద్రాలకు అమెరికా నుంచి కూడా భారీ స్థాయిలో నిధులు అందుతున్నాయి. ఈ కేంద్రాల వద్దకు అసంఖ్యాకంగా జనం తరలివస్తున్నారు. వీరిని అదుపులో పెట్టడం ఇక్కడి నిర్వాహకులకు వీలు కాని పని అయింది. ఈ దశలో శరణార్థులు, అన్నార్థులు వీధుల్లోకి తరలివెళ్లడం, ఈ దశలోనే ఇజ్రాయెల్ దాడులు జరగడం సాధారణ ప్రక్రియ అయినా రక్తపాతానికి దారితీస్తోంది.

# ఈ నెల 5న ఢిల్లీలో ఈసీ కీలక భేటీ..

**● బీఆర్ఎస్ ప్రతినిధి బృందానికి ఆహ్వానం..!**




**హైదరాబాద్,ఆగస్టు 03(తెలుగు వెలుగు):** బీఆర్ఎస్ పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం ఆహ్వానం పంపింది. రాజకీయ పార్టీలతో ఎన్నికల సంఘం ఈ నెల 5న మధ్యాహ్నం 3 గంటలకు ఢిల్లీలోని నిర్వాచన్ సదన్‌లో కీలక సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సమావేశానికి హాజరు కావాలని బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి బ ృందానికి ఎన్నికల సంఘం కార్యదర్శి అశ్వనీ కుమార్ మోహల్ లేఖ పంపారు. అదే సమయంలో తెలంగాణ ముఖ్య ఎన్నికల అధికారి ద్వారా సైతం బీఆర్ఎస్ అధినేతకు సమాచారం అందించారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలోని ఉన్నత స్థాయి బ ృందం ఢిల్లీకి వెళ్లనున్నది. ఈ బ ృందంతో పార్టీ సీనియర్ నేతలతో పాటు, ప్రస్తుత ఎంపీలు, మాజీ ఎంపీలు సభ్యులుగా ఉండనున్నారు. రాజ్యసభలో బీఆర్ఎస్ పక్షనేత కేఆర్ సురేశ్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంపీలు బోయినపల్లి వినోద్ కుమార్, బాల్క సుమన్, పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఈ బ ృందంలో సభ్యులు. సమావేశంలో ప్రధానంగా ఎన్నికల సంస్కరణలు, వివిధ పార్టీలు సమర్పించిన వినతులు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ తదితర కీలక అంశాలపై చర్చించే అవకాశాలున్నాయి. పలు రాష్ట్రాల్లో కొనసాగుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఈ సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది. త్వరలోనే పలు రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగనున్నాయి. బిహార్‌తో పాటు పలు రాష్ట్రాల్లో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ – SIR) డ్రైవ్‌పై పెద్ద ఎత్తున దుమారం రేగుతున్నది. ఈ క్రమంలోనే ఈసీ సమావేశం నిర్వహించనుండడం గమనార్హం. ప్రస్తుతం సర్ అంశంపై ప్రతిపక్షం కాంగ్రెస్ సహా విపక్షాలన్నీ లోక్‌సభ, రాజ్యసభను స్తంభింపజేస్తున్నాయి.

# సర్‌పై మరింత జోరు నిరసన హోరు

(మొదటి పేజీ తరువాయి)

కూటమి నేతలు ఈ నెల 7వ తేదీన విందు సమావేశం ఏర్పాటు చేసుకుని తమ తదుపరి కార్యాచరణను ఖరారు చేసుకుంటారు. మరుసటి రోజు 8 వ తేదీన ఎన్నికల సంఘం కార్యాలయానికి ప్రదర్శనగా వెళుతారు. రెండు రోజుల విరామానంతరం సోమవారం నుంచి తిరిగి పార్లమెంట్ సమావేశాలు ఆరంభమవుతాయి. వీటిలో కూడా ప్రతిపక్షాలు సర్ ఉపసంహరణకు పట్టుపట్టేందుకు రంగం సిద్ధం చేసుకున్నాయి. సర్ వ్యవహారం ఈ సెషన్ దశలో అత్యంత వివాదాస్పద అంశం అయింది. దాదాపుగా సెషన్ ఆరంభం నుంచి నిరసనలతో కార్యకలాపాలు స్తంభించిపోతూ ఉన్నాయి. ప్రతిపక్ష కూటమి ఐక్యత సంఘటిత శక్తికి ప్రతీకగా విందు సమావేశం ఏర్పాటు కానుంది. ఉప రాష్ట్రపతి పదవికి ఖాళీ భర్తీకి ఇప్పటికే ఎన్నిక ప్రక్రియను ప్రకటించారు. ప్రతిపక్షాల తరఫున ఉమ్మడి అభ్యర్థిని నిలిపే దిశలో కూడా ఇండియా కూటమి సంప్రదింపులు సాగుతాయి. బీహార్‌లో ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా సవరణ రాజ్యాంగ , పార్లమెంటరీ పద్ధతులకు విరుద్ధం అవుతోందని ప్రతిపక్షాలు ఆక్షేపించాయి. నిజమైన ఓటర్లకు అన్యాయం జరిగి , బిజెపి అనుకూల ఓటర్లకు పెద్ద పీట వేసేందుకు ఈ ప్రక్రియ చేపట్టారని కాంగ్రెస్ విమర్శించింది. ఇది వోటుబందీ, ఓటు చోర్ అని రాహుల్ గాంధీ పలు వేదికలపై నిరసనకు దిగుతున్నారు. **సర్‌పై చర్చకు ప్రభుత్వం ససేమిరా.. మోడీ సర్కారుకు క్లాసు తీసుకుంటామన్న విపక్షం** ఎట్టి పరిస్థితుల్లోనూ సభలలో సర్‌పై చర్చకు వీలు కుదరదని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెణ్ రిజిజూ గత వారం స్పష్టం చేశారు. నియమనిబంధనల పరిధిలోనే ఏ విషయంపై అయినా చర్చ జరగాల్సి ఉంటుంది. ఎన్నికల సంఘం లేదా ఇతర రాజ్యాంగ వ్యవస్థల కార్యనిర్వాహక పంథాపై సభలలో చర్చ కుదరని, ఇది వ్యవస్థ అతిక్రమణ కిందికి వస్తుందని గతంలో లోక్‌సభ స్పీకర్ బలరాం జక్కర్ పేర్కొని ఉన్నారు. దీనిని తాము పాటిస్తామని చర్చకు అనుమతించేది లేదని ప్రభుత్వం తెలిపింది. దీనితో ఈ వ్యవహారం సర్దుబాట్లకు వీలులేని స్థాయికి రాజుకుంది. సభల్లో తాము సర్‌పై చర్చకు పట్టుపడుతూనే ఉంటామని విపక్షాలు స్పష్టం చేశాయి. దీనితో ఇప్పుడు ఈ వారం కూడా సభా కార్యక్రమాలు సజావుగా సాగుతాయా? అనే మీమాంస నెలకొంది. వణుకుతున్న మోడీ సర్కారుకు ప్రతిపక్షాలు సభా నిబంధనల గురించి ఇక పాఠాలు తీసుకుంటాయని టిఎంసి సీనియర్ నేత డెరెక్ ఒ బ్రెయిన్ తెలిపారు. చర్చ జరిగేలా చేసి తీరుతామన్నారు. సర్ అంటే సైలెంట్ ఇన్‌విజిబుల్ రిగ్గింగ్ అని, సడీసప్పుడు లేకుండా ఎన్నికల రిగ్గింగ్ సన్నాహక ప్రక్రియ అని విమర్శించారు. ఓట్ల చౌర్యమంటేనే పరమ చెత్త దొంగ పని, ఇక దీనిపై చర్చకు నిబంధనల సాకు ఎందుకు? దీనిపై చర్చకు బిజెపి వణుకుతోంది. అందుకే వద్దంటోంది. సభకు ఆటంకాలు కల్పిస్తున్నది అధికార పక్షమే అన్నారు. సోమవారం నుంచి విపక్షాలు ఏ విధంగా మోడీ సర్కారుకు క్లాసులు తీసుకుంటామనేది అంతా చూస్తారని స్పందించారు. చర్చకు అంగీకరించేలా చేస్తామని హెచ్చరించారు.

# ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌కు కర్రుకాల్చి వాతపెట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్‌లో రేవంత్, ఆయన సోదరుడు తిరుపతి రెడ్డి ఇల్లు ఎఫ్‌టీఎల్‌లోనే ఉందని.. ఇలా చెప్పుకుంటే పోతే కాంగ్రెస్ నేతల ఇండ్లన్నీ బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్ లోనే ఉన్నాయన్నారు. కూట్లో రాయి తెయ్యలేని వాడు, ఎట్లో రాయి తీస్తా అని రేవంత్ మాట్లాడుతున్నాడని విమర్శించారు. మాగంటి గోపీనాథ్ చేసిన సేవలకు నివాళిగా, మరొక్కసారి జూబ్లీహిల్స్‌లో గులాబీ జెండా ఎగురవేద్దామని శ్రేణులకు పిలుపునిచ్చారు. 20 నెలల కాంగ్రెస్ అసమర్థ, అవినీతి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. ఎన్నికల ముందు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున్ ఖర్గే వంటి నేతలంతా వచ్చి తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారన్నారు. రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఇప్పుడు తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. మోసగాళ్లకు, మోసగాళ్ల పార్టీ అయిన కాంగ్రెస్‌కు తెలంగాణ ప్రజలు గట్టి బుద్ధి చెప్పాలని, రానున్న ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టాలన్నారు. 20 నెలల కాంగ్రెస్ మోసాన్ని చూసిన తర్వాత కూడా కాంగ్రెస్‌కు ఓటు వేస్తే, అన్ని సంక్షేమ పథకాలు ఆగిపోతాయన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ గెలిచిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు ఆగిపోయాయని.. మళ్లీ ఉపఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఒక్క ఓటు వేసినా, ఉన్న పథకాలన్నీ పోతాయన్నారు. కాంగ్రెస్ మోసానికి తెలంగాణ ప్రజలు అంగీకరిం చారని కాంగ్రెస్, రేవంత్ రెడ్డి భావిస్తున్నారన్నారు. కాంగ్రెస్, బీజేపీల ఏకైక ఎజెండా తెలంగాణ రాష్ట్ర సమితిని ఓడించడమేనన్నారు. అందుకే ఈ రెండు పార్టీలు కలిసి తెలంగాణలో కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నారన్నారు. జూబ్లీ హిల్స్ నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణులకు తాను ఒక్కటే చెబుతున్నానని.. గెలుస్తామన్న ధీమాతో నిర్లక్ష్యం వద్దని.. గెలుస్తామని ఇంట్లో ఉండకుండా ప్రతి ఒక్కరూ ఇంటింటికి తిరిగి బీఆర్ఎస్ గెలుపునకు క ృషి చేయాలన్నారు. కొందరు ఎమ్మెల్యేలు పార్టీ మారినా మాగంటి గోపినాథ్ బీఆర్ఎస్ పార్టీని వీడలేదని.. ఉపఎన్నిక గెలిచి మాగంటి గోపీనాథ్ అంకితమివ్వాలన్నారు.

# బాపట్ల జిల్లాలో ఘోరం..

(మొదటి పేజీ తరువాయి)

భద్రతా చర్యలు చేపట్టలేదని అధికా రులు ప్రాథమికంగా నిర్ధారించారు. పదహారు మంది కార్మికులు క్వారీలో పని చేస్తుండగా అకస్మాత్తుగా బండరాళ్లు కిందపడ్డాయని ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారు. దీంతో ఆరుగురు కార్మికులు రాళ్ల కింద పడి నలిగిపోయారని వివరించారు. చనిపోయిన వారంతా ఒడిశాకు చెందిన వారని అధికారులు తెలిపారు. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, రెస్క్యూ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ సంఘటనపై ఆందోళన వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబునాయుడు అధికారుల నుండి వివరణా త్మక నివే దికను కోరారు. గాయపడిన వారికి నాణ్యమైన వైద్య సంరక్షణ అందించాలని ఆదేశించారు. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర దర్యాప్తు జరపాలన్నారు. క్వారీ కూలి ప్రాణనష్టం తనను తీవ్రంగా కలచివేస్తుందని మంత్రి నారా లోకేష్ అన్నారు. 'ప్రభుత్వం మృతుల కుటుం బాలకు అండగా నిలుస్తుంది' అని ఆయన తన సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాను. మంత్రులు అనగాని సత్య ప్రసాద్, గొట్టిపాటి రవి కుమార్ ఈ సంఘటనపై విచారం వ్యక్తం చేశారు. బాధితులకు ఉత్తమ వైద్య సంరక్షణ అందించాలని అధికారులను కోరారు. కలెక్టర్ మురళి సమగ్ర దర్యాప్తునకు ఆదేశించారు. రక్షణ, సహాయ చర్యలను పర్యవేక్షించాలని ఉమ్మడి, డివిజన్ స్థాయి అధికారులను ఆదేశించారు.

# రూ.650 కోట్లతో ఎల్బీనగర్-పెద్ద అంబర్ పేట మధ్య ఎలివేటెడ్ కారిడార్

(మొదటి పేజీ తరువాయి)

కలిసి కోరుతా నని అన్నారు. ఈ ప్రాంత ప్రజల ట్రాఫిక్ కష్టాలు తనకు తెలుసునని, ఎంపీగా ఉన్నప్పుడే ఈ ప్రాంతంలో రోడ్ల అభివృద్ధి కోసం తాను కృషి చేశానని అన్నారు. ఇప్పుడు రోడ్లు భవనాలు శాఖ మంత్రిగా తాను ఉన్నందున ఈ పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేసేందుకు క ృషి చేస్తాన ని తెలిపారు. ఎల్బీనగర్ నుండి మల్కాపూర్ రోడ్డు కోసం రూ.541 కోట్లు మంజూరు చేయించానన్నారు. ఆరు లేన్ల రోడ్డు మంజూరు కాగా నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, అందులో నాలుగు వెహికల్ అండర్ పాస్‌లు ఇప్పటికే పూర్తి చేసినట్లు మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయంతో పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేసేందుకు క ృషి చేస్తానని అన్నారు. రూ.2300 కోట్లతో గౌరెల్లి, వలిగొండ, భద్రాచలం గ్రీన్ ఫీల్ హైవే మంజూరైందని, ఇప్పటికే వలిగొండ తొర్రూరు మధ్య నిర్మాణ పనులు పూర్తయ్యాయని అన్నారు. తొర్రూరు భద్రాచలం మధ్య రోడ్డు పనుల కోసం టెండర్ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ఆందోల్ మైసమ్మ నుండి విజయవాడ వరకు రూ.375 కోట్లతో రోడ్డు నిర్మాణం శరవేగంగా కొనసాగుతుందని, ఈ మధ్య 17 బ్లాక్ స్పాట్స్ (యాక్సిడెంట్ స్పాట్స్) గుర్తించామని, యాక్సిడెంట్స్ జరిగి ఏ ఒక్క ప్రాణం పోకుండా రోడ్డు నిర్మాణం చేయడమే తమకు అత్యంత ప్రాధాన్యమని అన్నారు. **హైదరాబాద్-విజయవాడ మధ్య గ్రీన్ ఫీల్డ్ రోడ్డు నిర్మాణం** హైదరాబాద్ నుండి విజయవాడకు రెండు గంటల్లో చేరుకునేలా గ్రీన్ ఫీల్డ్ రోడ్డు నిర్మాణం చేయబోతున్నామని కూడా వెల్లడించారు. ఈ విషయమై కేంద్ర మంత్రి గడ్కరీని ఈ నెల 6న కలుస్తామని పేర్కొన్నారు. హైదరాబాద్ నుండి విజయవాడ వెళ్లేందుకు విమాన ప్రయాణం ద్వారా మొత్తం 5 గంటల సమయం పడుతుందని, కానీ రోడ్డు మార్గం ద్వారానే రెండు గంటల్లో చేరుకునేలా ఈ గ్రీన్ ఫీల్డ్ రోడ్డు నిర్మాణం చేయబోతున్నామని తెలిపారు. రెండు నెలల్లో పనులు ప్రారంభం కానున్నాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వివరించారు. కార్పోరేట్ స్థాయి వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా సెప్టెంబర్‌లో సనత్ నగర్ టిమ్స్ ప్రారంభిస్తామని మంత్రి వెల్లడించారు. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ నిర?యం ప్రకారం 'ఎవరెంతో వారికంతా ఇవ్వాలనేది తమ ఇందిరమ్మ ప్రభుత్వ విధానమని అన్నారు. ఈనెల 5,6,7 తేదీల్లో ఢిల్లీ వేదికగా కేంద్రాన్ని ప్రశ్నిస్తామని తెలిపారు. బీసీ రిజర్వేషన్ల అంశాన్ని కేంద్ర ప్రభుత్వం కావాలనే నాన్చుతుందని మంత్రి దుయ్యబట్టారు. **టెండర్ ప్రక్రియకు చేరుకున్న పలు జాతీయ రోడ్లు:మల్ రెడ్డి రంగారెడ్డి** కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆర్ అండ్ బి మంత్రి కావడం రాష్ట్ర ప్రజల అద ృష్టమని ఇబ్రహీం పట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. గౌరెల్లి, వలిగొండ భద్రాచలం గ్రీన్ ఫీల్ హైవే, బాట సింగారం, బండరావిరాల ప్రాంతాల జాతీయ రోడ్లు టెండర్ ప్రక్రియకు చేరుకున్నాయని అన్నారు. ఇబ్రహీం పట్నం, ఎల్బీనగర్ నియోజకవర్గాల్లో రోడ్ల కనెక్టివిటీ పెంచి, ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించేందుకు మంత్రి విశేష క ృషి చేస్తున్నారని కొనియాడారు. రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఆర్‌డిసి) ఛైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంలో తనకున్న వ్యక్తిగత పరిచయాలతో రాష్ట్రంలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో రోడ్లకు అనుమతులు ఇప్పిస్తూ, నిధులు మంజూరు చేయిస్తున్నారని మంత్రి కోమటి రెడ్డి కి ఈ సందర్భేగా ధన్యవాదాలు తెలిపారు.

# గొర్రెల కుంభకోణం..

**మాజీ మంత్రి తలసాని పాత్రపై ఇడి ఆరా**


**త్వరలో తలసానికి నోటీసులు?**

**ఓఎస్‌డి ఇంట్లో లభించిన ఆధారాలు**

**రూ. 253 కోట్ల కుంభకోణంగా తేల్చిన కాగ్**

**ఇడి విచారణలో రూ.వెయ్యికోట్లుగా తేలింది**

**హైదరాబాద్,ఆగస్టు 03(తెలుగు వెలుగు):** బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గొర్రెల పంపిణీ పథకంలో జరిగిన భారీ కుంభకోణం కొత్త మలుపు తిరగబోతోంది. ఇప్పటి వరకు ఈ కుంభకోణంలో ఆ శాఖ అధికారులు, ఉద్యోగుల వరకే పరిమితం అయిన దర్యాప్తు, ఇక నుంచి అప్పట్లో ఆ శాఖ మంత్రిగా పనిచేసిన తలసాని శ్రీనివాస్ యాదవ్ పై ద ృష్టి సారించబోతున్నట్లు విశ్వసనీయవర్గాల సమాచారం. త్వరలో ఆయనకు ఇడి నోటీసు జారీ చేయబోతున్నట్లు తెలిసింది. మొదట ఈ కుంభకోణం రూ.253 కోట్లుగా 'కాగ్' తేల్చగా, దీనిపై తీగలాగితే అది వెయ్యికోట్లపైగానేఉన్నట్టు తేలిందని ఇడి అధికారికంగా ప్రకటించింది. దీంతో ఈ భారీ కుంభకోణం వెనుక బడాబాబు పాత్రపై నిగ్గుతేల్చేందుకు ఇడి అధికారులు రంగం సిద్ధం చేస్తోన్నట్టు ఈ వర్గాల సమాచారం. ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగా మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ పాత్రపై ఇడి ఆరా తీస్తున్నట్టు తెలిసింది. అప్పట్లో మంత్రి వద్ద ఓఎస్‌డిగా పనిచేసిన కళ్యాణ్ నివాసంలో ఇడి నిర్వహించిన తనఖీలలో కీలకమైన ఆధారాలు లభించినట్టు ఈ వర్గాల సమాచారం. సంబంధిత శాఖ మంత్రికి తెలియకుండా ఓఎస్‌డి రూ.వెయ్యి కోట్ల కుంభకోణానికి పాల్పడుతారా? అని ఇడి అనుమానానికి తనఖీలలో లభించిన సాక్షాధారాలు బలం చేకూర్చినట్టు తెలిసింది. దీంతో ఇడి అధికారులు త్వరలో తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు నోటిసులు జారీ చేసి విచారణకు పిలువబోతున్నట్టు తెలిసింది.



## ఘనంగా మాజీ సర్పంచ్ గణేష్ గుప్తా జన్మదిన వేడుకలు



**తెలుగు వెలుగు ఆగస్టు 3:** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు శంషాబాద్ మాజీ సర్పంచ్ శ్రీ గణేష్ గుప్తా జన్మదినన్ని పురస్కరించుకొని టీం గణేష్ అన్న సభ్యుడు మడపతి మణికంఠ ఆధ్వర్యంలో గణేష్ అన్న నిండు నూరేళ్ళు అష్ట ఐశ్వయలాతో వర్ధిల్లాలని పేదలకు అన్న వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో తలారి వెంకట్రాం, మడపతి నాగరాజు, శివ శంకర్, మహేందర్, చాకలి మహేష్, చాకలి శివ కుమార్, వెంకట్ రెడ్డీ, ప్రశాంత్, మొయిన్ పాల్గొన్నారు

## కూకట్పల్లి లక్ష్మి నగర్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటీ నియామకం...

**- నూతన అధ్యక్షులుగా అర్చనపల్లి దామోదర్ రావు...**



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లిలోని లక్ష్మీ నగర్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. సంక్షేమ సంఘం నూతన అధ్యక్షులుగా అర్చనపల్లి దామోదర్ రావు, ఉపాధ్యక్షులుగా షేక్ షాజహాన్, ప్రధాన కార్యదర్శిగా గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు, కోశాధికారిగా వి. శ్రీధర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా దాసోజు శ్రీరామ్ జగన్, ముఖ్య సలహాదారులుగా దుర్గ రాజేందర్రావు, భాస్కర్ రెడ్డి తదితరులు నియమితులయ్యారు.

## నేతలకు దళితరత్న అవార్డుల ప్రధానం...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** యూనియన్ బ్యాంక్ హైదర్ నగర్ బ్రాంచ్ మేనేజర్ ఎర్రుల శ్రవణ్ కుమార్, ఐసిఐసిఐ బ్యాంకు హౌసింగ్ ఫైనాన్స్ ఇన్చార్జి బేగరి నర్సింహా లకు తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ, డా.బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రాం జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ ఇటుక రాజు మాదిగ ఆదివారం దళిత రత్న అవార్డులను ప్రదానం చేశారు. ఉద్యోగం చేస్తూ తాము పడ్డ కష్టాలను తోటి దళితులు పడకూడదని తమ వంతు సహాయం చేస్తున్నా ఎర్రుల శ్రవణ్ కుమార్, బేగరి నర్సింహా ఆదర్శ వంతులని ఇటుక రాజు కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు నపారి చంద్రశేఖర్, కుసుమ బోగరాజు, కల్వగూరి శ్రీనివాస్, కొండూరి అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## "శ్రీ పోచమ్మ, శ్రీ బాలమ్మ విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నా మాజీ మంత్రి



**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి ఆగస్టు 3:** జహీరాబాద్ పట్టణంలోని వెంకట రమణ కాలనీ లో జరిగిన శ్రీ. పోచమ్మ, బాలమ్మ అమ్మవార్ల విగ్రహా ప్రతిష్టాపనలో పాల్గొని అమ్మా వారి దీవెనలు తీసుకోవడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ అమ్మా వారి క ృపా ఆశీస్సులు, చల్లని దీవెనలు నియోజకవర్గ ప్రజల పై ఉండాలని కోరుకున్నారు. ఎ.యం.సి. డైరెక్టర్ వంశీ రాజ్ కాంగ్రెస్ నాయకులు సిద్దన్న పాటిల్ వీరారెడ్డి ,మూర్జల్ శ్రీనివాస్ నాయక్ శ్రీనివాస్ శాంసన్ గౌసోద్దీన్ జామీల్ మరియు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## పెట్రోల్ పంప్‌ను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ బోర్డు చేర్మెన్ ఏనుగు కొండల్ రెడ్డి





**తెలుగు వెలుగు ఆగస్టు 3 శంకర్ పల్లి:** పట్టణంలో బుల్కాపూర్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గుంతల దయాకర్ రెడ్డి ఏర్పాటు చేసిన నూతన హిందుస్థాన్ పెట్రోలియం పెట్రోల్ పంప్ ను రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు దేవ్లా నాయక్ తో కలిసి ప్రారంభించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత తమకు నచ్చిన రంగాన్ని నేర్చుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు పెట్రోల్ పంపు ఏర్పాటు చేసిన దయాకర్ రెడ్డిని అభినందించారు, ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ బద్దం శశిధర్ రెడ్డి, శంకర్ పల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాశెట్టి చంద్రమోహన్, మాజీ జిల్లా ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు బొల్లారం వెంకట్ రెడ్డి,మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు జూలకంటి పాండురంగారెడ్డి, చంద్రమౌళి, బుల్కాపూర్ మాజీ సర్పంచ్ గుంతల లక్ష్మారెడ్డి, శంకర్ పల్లి సొసైటీ డైరెక్టర్ ప్రతాప్ రెడ్డి, కడిగారి రాజశేఖర్ రెడ్డి,ఎల్వర్తి మాజీ ఉపసర్పంచ్ విక్రం రెడ్డి, నాయకులు భరత్ రెడ్డి, ఏం కృష్ణారెడ్డి, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ ప్రాంతానికి పేరు తేవడం అభినందనీయం...

**● బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు**







**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కేరళ రాష్ట్రంలో నిర్వహించిన అఖిలభారత కూచిపూడి నృత్య ప్రదర్శనలో మానస స్కూల్ ఆఫ్ డాన్స్ గురువు కుమారీ ప్రణవితో పాటు వారి బృందం బహుమతులు గెలుచుకొని తెలంగాణ రాష్ట్రానికి పేరు తీసుకొచ్చిన సందర్భంగా కూకట్ పల్లి అయ్యప్ప స్వామి దేవస్థాన ప్రాంగణంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, అయ్యప్ప స్వామి ఆలయ ఇంచార్జ్ సుదర్శన్ రావు విచ్చేశారు. కుమారి ప్రణవి వారి శిష్య బృందాన్ని వడ్డేపల్లి రాజేశ్వరరావు అభినందించి సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మీ నైపుణ్యానికి, శ్రమకు, కూచిపూడి నృత్యం పట్ల మీకు కలిగి ఉన్న అంకితభావానికి ఈరోజు తగిన గుర్తింపు లభించిందని, మీరు మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్పూర్తిగా కోరుకుంటూ అభినందనలు తెలియజేస్తున్నానన్నారు. అదేవిధంగా మీ కళాబృందానికి కావలసిన సహాయ సహకారాలను సమకూరుస్తామని తెలియజేశారు. తదనంతరం కుమారి ప్రణవి ముఖ్యఅతిథితులైన వడ్డేపల్లి రాజేశ్వరరావు వారి ఆహ్వానాన్ని మన్నించి కార్యక్రమానికి విచ్చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ వారిని ఘనంగా సన్మానించారు.

## శ్రీనివాసరెడ్డి పార్తివ దేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని ఫతేనగర్ డివిజన్ లోని దీన్ దయాల్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు పి. విజయభాస్కర్ రెడ్డి తండ్రి పి. శ్రీనివాస్ రెడ్డి ఆదివారం తీవ్ర అస్వస్థతకు గురై గుండెపోటుతో స్వర్గస్తులైనారు. స్థానిక నాయకులు ద్వారా విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు దీన్ దయాల్ నగర్ లోని వారి నివాసానికి వెళ్లి శ్రీనివాస్ రెడ్డి పార్థివ దేహాన్ని సందర్శించారు. ఆయన మృతి పట్ల చింతిస్తూ వారి పార్థీవ దేహం వద్ద ఘన నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతితో సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రామ్మోహన్, సతీష్ గౌడ్, నగేష్, కే. మహేందర్, జి. సాయిలు యాదవ్, సి. సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## "జిబిఆర్" పూర్వపు విద్యార్థుల అపూర్వ కలయిక



**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి,కాకినాడ):**మధురమైనది స్నేహబంధం మరపురానిది స్నేహబంధంసృష్టిలో అన్నిటినీ మించిఅందరిని అలరించే బంధం"స్నేహబంధం".ఆదివారం ఫ్రెండ్షిప్ డే సందర్భంగా 1987-1990లో అనపర్తి జిబిఆర్ కళాశాలలో డిగ్రీ చదువుకున్న పూర్వపు విద్యార్థులు ఉల్లాసంగా,ఉత్సాహంగా గడిపారు.కాకినాడలో హెూటల్ సీజన్స్ 5 లో పూర్వపు విద్యార్థి నల్లమిల్లి రామ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వరుసగా మూడోసారి ఆత్మీయ కలయిక ఘనంగా నిర్వహించడం విశేషం.ఉద్యోగ, వ్యాపార రంగ,ఇతరేతర వృత్తిలో స్థిరపడిన పూర్వపు విద్యార్థులంతా ఒకే చోటికి చేరుకున్నారు.ఈ సందర్భంగా పూర్వపు విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని ఒకరి యోగ క్షేమాలను మరొకరు అడిగి తెలుసుకున్నారు.కళాశాలలో చదువుకున్న రోజులు,గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. నిర్విరామంగా మూడేళ్ళుగా స్నేహితుల దినోత్సవం పురస్కరించుకుని ఆత్మీయ కలయిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నల్లమిల్లి రామ గోపాల్ రెడ్డిని స్నేహితులంతా ఘనంగా సత్కరించి, అభినందించారు.

# అంగరంగ వైభవంగా నగర సంకీర్తన





**జహీరాబాద్, తెలుగు వెలుగు ప్రతినిధి ఆగస్టు 3:** జహీరాబాద్ పట్టణం హౌసింగ్ బోర్డు కాలనీలో నూతనంగా నిర్మించిన పోచమ్మ, బాలమ్మ ఆలయంలో ఆదివారం నాడు 166 వ నగర సంకీర్తన అంగరంగ వైభవంగా జరిగింది. పోచమ్మ, బాలమ్మ విగ్రహాల ప్రాణ ప్రతిష్ట సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ బృందం శ్రీ కృష్ణ కీర్తనలు ఆలపిస్తూ ప్రజలను రంజింపజేశారు. కీర్తనలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ భక్తి పారవశ్యంలో ముంచెత్తారు.అనంతరం సంగారెడ్డి జిల్లా కంది హరేకృష్ణ టెంపుల్ ప్రతినిధి విభిషణ్ ప్రభుజీ భగవద్గీత లోని శ్లోకాలను తాత్పర్య సహితంగా వివరిస్తూ తాత్కాలిక ఆనందం కోసం మనిషి తాపత్రయం చెందుతున్నాడని ఆవేదన వెలిబుచ్చుతూ శాశ్వత మైన ఆనందం కృష్ణ భక్తి రసభావనలోనే ఉంటుందని పేర్కొన్నారు. భౌతికపరమైన విషయ వాంఛను పక్కనపెట్టి ఆధ్యాత్మిక వైపు దృష్టి సారించడం ద్వారా ఆత్మ సంతృప్తి, శాంతియుత వాతావరణం నెలకొంటుందని హితవు పలికారు. గత 166 వారాలుగా అప్రతిహతంగా సంకీర్తనలు నిర్వహిస్తూ జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ అత్యంత ప్రజాదరణ పొందిన సంస్థ గా అభివృద్ధి చెందిందని కొనియాడారు. ఇందుకు బాధ్యులైన బృందం సభ్యులందరినీ ఆశీర్వదించారు. భక్తులందరూ సామూహికంగా కీర్తనలు చేయడానికి సంకీర్తన లాంటి కార్యక్రమాలు దోహదపడుతాయన్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రారంభోత్సవానికి విచ్చేసిన వివిధ పీఠాధిపతులు వేద ఆశీర్వచనాలు అందజేశారు. పిమ్మట స్థానిక హనుమాన్ మందిరం నుండి మహిళలు ఊరేగింపుగా బోనాలు తీసుకొని వచ్చారు. ఇదిలా ఉండగా మండలంలోని హుగ్గెల్లి గ్రామం లోనూ పల్లె సంకీర్తన భక్తి శ్రద్ధలతో జరిగింది. గ్రామ ఆంజనేయ స్వామి ఆలయం నుండి హరేకృష్ణ హరేరామ కీర్తనలు పాడుతూ శోభాయాత్ర నిర్వహించారు.

## ప్రభుత్వ పథకాలు ప్రజలందరికీ అందేలా కృషి చేస్తా...: కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ప్రభుత్వ పథకాలు ప్రజలందరికీ అందేలా కృషి చేస్తానని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పేర్కొన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ లో పాదయాత్ర చేసి కాలనీ వాసులతో మాట్లాడి కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న పథకాలు ప్రజలకు అందుతున్నాయో లేదో అని కాలనీ మహిళలను చిరు వ్యాపారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. మహిళలకు ఉచిత బస్, ఉచిత కరెంట్, గ్యాస్, సన్న బియ్యం వంటి మొదలగు పథకాలతో మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలియచేసారు. స్థానిక నాయకులతో మాట్లాడుతూ కాలనీలో త్రాగు నీరు, డ్రైనేజీ, రోడ్లు వంటి అన్ని మౌలిక సదుపాయాలు అందించామని అన్నారు. ఇంకా ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కాలనీలో తిండి ఇల్లు లేకుండా మెట్ల కింద ఒంటరిగా జీవిస్తున్న పేద వృద్ధురాలుకి కార్పొరేటర్ నిత్యావసర సరుకులు ఇచ్చి ఆర్థిక సాయం అందించారు. కాలనీ వాసులు అందరూ వృద్ధురాలికి సహకరించి ఎటువంటి సహాయం కావాలన్న తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు జి.రవి, అగ్రవాసు, గోపాల్, రవీందర్, మహేష్, శివ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలంలో దివంగత నేత వడ్డేపల్లి నర్సింగరావు కాంస్య విగ్రహం ఆవిష్కరణ...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి సన్నిధిలో ఆల్ ఇండియా వెలమ అసోసియేషన్ అధ్యక్షులు పాపరావు ఆధ్వర్యంలో పల్నాటి బ్రహ్మనాయుడు బ్లాక్ ' బి ' భోజనశాల వద్ద సంఘం వ్యవస్థాపకులు దివంగత నేత స్వర్గీయ వడ్డేపల్లి నర్సింగ్ రావు కాంస్య విగ్రహాన్ని ఘనంగా ఘనంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి పలువురు సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు హాజరై వడ్డేపల్లి నర్సింగ్ రావు సేవలను కొనియాడారు. నర్సింగ్ రావు ఒక సమాజ సేవకుడు, దార్శనిక నాయకుడనీ వెల్మకుల అభ్యున్నతికి, హక్కుల కోసం జీవితాంతం పాటుపడ్డ గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఆయన చూపిన మార్గం యువతకు ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు. ఈ విగ్రహం ద్వారా నర్సింగ్ రావు సేవలు యుగయుగాల పాటు గుర్తుంచబడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త కురుమయ్య గారి కొండల్ రావు, వడ్డేపల్లి నరసింహారావు కుమారుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు, కోరుట్ల శాసనసభ సభ్యులు సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ కురుమయ్య గారి నవీన్ రావు, బల్మూర్ వెంకట్, నాయినేని సూర్యారావు, గొట్టిముక్కుల వెంకట్రావు, జూపల్లి సత్యనారాయణ, కురుమయ్యగారి సుదర్శన్ రావు,గోనే శ్రీనివాస్ రావు రామాంజనేయులు, పొన్నాల రామచంద్ర రావు, వెంగల్ రావు, కూకట్ పల్లీ వాసులు ఆల్ ఇండియా వెల్ మా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# దమ్మపేట మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారె





**తెలుగు వెలుగు ప్రతినిధి ( అశ్వారావుపేట):** స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆదివారం నియోజకవర్గ పరిధిలోని దమ్మపేట మండలంలో పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మండలంలో పట్వారిగూడెం పంచాయితీ సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్న తాతినేని వేణుగోపాలరావు అరుణ దంపతుల కుమార్తె వివాహ వేడుక గంగారం వాసు గార్డెన్స్ లో జరుగుతుండగా వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులను జారె ఆశీర్వదించారు. మొద్దులగూడెం గ్రామంలో ఈడ శ్రీను కుమారుల నూతన వస్త్రాలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. మందలపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన దారా రంగారావు మనవడి దశదిన కార్యక్రమం, పాలడుగుల ప్రశాంతి దశదిన కార్యక్రమాలలో పాల్గొని నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదే గ్రామంలో ఇటీవల మరణించిన గొర్రెపాటి పుల్లయ్య కుటుంబాన్ని పరామర్శించారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్‌రూమ్‌లను పూర్తిచేయించిన ఎమ్మెల్యే







**తెలుగు వెలుగు ప్రతినిధి ( అశ్వారావుపేట):** అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలోని అన్నపురెడ్డిపల్లి మండలం భాస్కరపురం గ్రామంలో గత ప్రభుత్వ కాలంలో నిర్మాణం ప్రారంభించి అసంపూర?ంగా వదిలివేసిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రత్యేక చొరవతో మిగిలిన నిర్మాణాలు పూర్తి చేయించి ఆదివారం లబ్ధిదారులకు అందజేశారు. ఇళ్ల ప్రారంభంతో ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న లబ్ధిదారుల సొంతింటి కల నెరవేరింది. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యేకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కాంగ్రెస్ మండల నాయకులు, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల కలెక్షన్స్ ప్రారంభోత్సవంలో కాట సుధా









పటేల్‌గూడ లోని భ్రమరాంబ మల్లికార్జున కాలనీలో తిరుమల కలెక్షన్స్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి కాట సుధా శ్రీనివాస్ గౌడ్ గారు ముఖ్య అతిథిగా హాజరై షాపును ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేసి, వ్యాపారం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.


# మన్నేవారి జలాల్‌పూర్ గ్రామంలో శ్రావణమాస బోనాల వేడుకలో పాల్గొన్న కాట సుధా





శ్రావణ మాసం బోనాల పండుగను పురస్కరించుకొని, సంగారెడ్డి జిల్లా వెల్దుర్తి మండలంలోని మన్నేవారి జలాల్‌పూర్ గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ మహాకాళి దేవస్థానంలో నిర్వహించిన బోనాల వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి కాట సుధా శ్రీనివాస్ గౌడ్ గారు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "బోనాలు తెలంగాణ జాతి ఆత్మను ప్రతిబింబించే పండుగని, ఇటువంటి ఉత్సవాలు భక్తి, భద్రత, భ్రాతృభావాలను పెంపొందిస్తాయి" అని అన్నారు.

# కూటమి ప్రభుత్వంలో వ్యవసాయానికి ప్రాధాన్యం: ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృషా రెడ్డి



**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి, రాజమహేంద్రవరం):** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యత,పంట పండించిన రైతుకు గిట్టుబాటు ధరలు ఇవ్వాలనే ఆలోచనతో దానికి మార్కెట్ కమిటీలను ఆవలంబనగా చేసుకొని రైతుకు గిట్టుబాటు ధర కల్పించి ప్రతి రైతు కళ్ళలో ఆనందం చూడాలని చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృషా?రెడ్డి అన్నారు. ఆదివారం రాజమహేంద్రవరం మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం లో పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా కేంద్ర ప్రభుత్వం పంటలకు మద్దతు ధరను బడ్జెట్లో ప్రస్తావించడం జరిగిందని తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో వ్యవసాయాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేయడం జరిగిందని విమర్శించారు.ఇక్కడ మార్కెట్ కమిటీ అన్ని రకాల పంటలను మార్కెట్ చేసుకుంటూ తూర్పుగోదావరి జిల్లాలోనే అతిపెద్ద మార్కెట్ గా ఉందని అటువంటి పేరు ఉన్న మార్కెట్ యార్డుకు ఈరోజు మార్ని వాసుదేవ్ ని మిగతా సభ్యులను పాలకవర్గంగా ప్రభుత్వం ప్రకటించడం చాలా సంతోషమని ఎమ్మెల్యే నల్లమిల్లి పేర్కొన్నారు. గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి వ్యవసాయ రంగం విషయంలో చాలా వ్యత్యాసం ఉందని రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో గాని సాగునీరు అంశంలో కానీ పండ్ల ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించడంలో గాని కూటమి ప్రభుత్వం రైతుల పక్షాన పనిచేస్తుందని ఎమ్మెల్యే నల్లమిల్లి వివరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి(రాజమహేంద్రవరం రూరల్), బత్తుల బలరామకృషా?(రాజానగరం), మార్కెట్ కమిటీ పాలకవర్గం, ఎన్డీఏ నాయకులు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

● మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 3 తెలుగు వెలుగు:** వికారాబాద్ జిల్లా బి ఆర్ స్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మర్పల్లి మండలం తుమ్మలపల్లి గ్రామంలో జరిగిన తుమ్మలపల్లి ఎంపీటీసీ పరిధి లోని బి ఆర్ స్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు.ఈ సమావేశంలో భాగంగా



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు బి ఆర్ స్ పార్టీ నాయకులు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని తెలిపారు.గెలిచిన కాలం నుండి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు చేస్తున్న అన్యాయాన్ని, కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను, రేవంత్ రెడ్డి అసమర్థత వంటి విషయాలపైన గ్రామాల్లోని ప్రజలందరికీ తెలియజేయాలని సూచించారు.రైతులకు యూరియా, విత్తనాల కొరత, నీటిపారుదల సమస్య, విద్యుత్ సరఫరా సమస్యలు, రైతు బంధు/భరోసా పథకాలు అమలు చేయకుండా రైతుల పట్ల ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యాన్ని సమగ్రంగా చర్చించారు, వాటిపై కాంగ్రెస్ పార్టీ నాయకులను ఎక్కడికక్కడ నిలదీసేలా ప్రజలను కోరాలని తెలిపారు.బీసీ లకు 42% రిజర్వేషన్ల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఇచ్చిన 420 వాగ్దానాలపై ప్రస్తుతం సమాజంలో విద్యార్థుల దగ్గర్నుండి వృద్ధుల వరకు చేస్తున్న నిరసనల గురించి ప్రజలకు మరొకసారి గుర్తు చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో మర్పల్లి మండల బి ఆర్ స్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటింటికి పథకాలు రాకపోయినా మద్యం ఝూరూ: మాజీ ఎమ్మెల్యే "సత్తి"



**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** అనపర్తి నియోజకవర్గం లో పేకాట కేసులతోపాటు బెల్ట్ షాపులు, అక్రమ వ్యాపారాల పై మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ వైఎస్ఆర్సిపి కోఆర్డినేటర్ డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పలు విమర్శలు చేశారు. ఆదివారం అనపర్తి వైసిపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే సత్తి మాట్లాడుతూ ఇంటింటికి పథకాలు రాకపోయినా ఇంటికి మద్యం చేరుతుందని ఎద్దేవా చేశారు. నియోజకవర్గంలో ని ప్రతి గ్రామంలో మూడు నుంచి నాలుగు బెల్ట్ షాపులు నడుస్తున్నాయని మాజీ ఎమ్మెల్యే ఆరోపించారు. దమ్ముంటే బెల్ట్ షాపులను మూసివేసి మాట్లాడాని మాజీ ఎమ్మెల్యే సవాల్ చేశారు. ఇటీవల జరిగిన ఒక ప్రెస్ మీట్ లో "చెంచాగాళ్ళ"తో నా కుమారుడు పై విమర్శలు చేయించడం జరిగిందని ఘాటుగా స్పందించారు. ప్రజల డబ్బులు మోసం చేసి ఆస్పత్రి కట్టించలేదని బ్యాంకు రుణంతో కట్టించామని ధీటుగా మాజీ ఎమ్మెల్యే సత్తి సమాధానం చెప్పారు.

# స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు

**- సిద్దులూర్ హై స్కూల్ పాఠశాలలో చదువుకున్న పూర్వ స్నేహితులు**




**వికారాబాద్ జిల్లా ఆగస్టు 3 తెలుగు వెలుగు:** వికారాబాద్ మండలం సిద్దులూర్ గ్రామంలో హై స్కూల్ పాఠశాలలో చదువుకున్న పూర్వ స్నేహితులు ఆరోజులలో అందరం కలిసి మెలిసి ఉంటూ తన చిన్ననాటి జ్ఞాపకాలు అన్నిటిని స్నేహానికి అంకితమైన రోజు అందరికీ ఒక ముఖ్యమైన సందర్భం. మనం చదువుకున్న రోజులు ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపారు. ఉద్యోగ, వ్యాపార రంగ, ఇతరేతర వృత్తిలో స్థిరపడిన పూర్వపు విద్యార్థులంతా ఒకే చోటుకి చేరుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని ఒకరి యోగక్షేమాలను మరొకరు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో చదువుకున్న రోజులు, గత స్మృతులను గుర్తు చేసుకున్నారు.మన బిజీ జీవితాల మధ్య, ఈ రోజు మన స్నేహితులతో ఉన్న సంబంధాన్ని విలువైనదిగా గుర్తు చేస్తుంది.ఈ ప్రత్యేకమైన బంధాన్ని గౌరవించటానికి, భారతదేశంలో ఆగస్టు మొదటి ఆదివారం స్నేహ దినోత్సవాన్ని జరుపుకుంటారు.ప్రతి రోజు మన జీవితాల్లో ఆనందం, బలం,మద్దతును తీసుకువచ్చే సహచరుల వేడుక. అది మీచిన్ననాటి స్నేహితుడు అయినా, కాలేజీ హాస్టల్ రూమ్‌మేట్ అయినా, లేదా సహోద్యోగి నుండి విశ్వాసిగా మారిన వ్యక్తి రోజు రోజువారీ జీవితాన్ని మెరుగుపరిచే ఆ బంధాలను గుర్తించడం గురించే.స్నేహితులతో ప్రత్యేక బంధాన్ని గౌరవించడానికి,పాత స్నేహితులతో సంబంధాలను పునరుద్ధరించడానికి స్నేహ దినోత్సవం ఉత్తమ సందర్భం కావచ్చు.హ్యాపీ ఫ్రెండ్‌షిప్ డే శుభాకాంక్షలు, సందేశాలువెర్రి నవ్వుల నుండి లోతైన సంభాషణల వరకు, మీరు నా పక్కన ఉండటం నా అదృష్టంగా భావిస్తున్నాను. స్నేహానికి మించిన బంధం ఏది లేదు. స్నేహితుల మధ్య ఎవరికైనా ఆపద వస్తే స్నేహితులు అందరూ కలిసి సహాయం చేయడానికి ముందుకు వస్తారు.మరొక్కసారి స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు అన్నారు.ఈ కార్యక్రమంలో నరహరి,కుమార్, శ్రీశైలం, వెంకట,దాసు,శ్రీనివాస్,పరమేష్ గోపాల్,రవీందర్,మల్లరెడ్డి, ఆర్ పరమేశ్వర్, ప్రసాద్, మల్లికార్జున, రామస్వామి, నర్సిములు,మాణిక్యం శ్రీశైలం తదిరులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌నీ ప్రారంభించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**రామన్నపేట ఆగస్టు 3:** రామన్నపేట మండలం జనంపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ ఎస్ గార్డెన్స్ పంక్షన్ హల్ ను ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేసిననకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ సర్పంచ్ గంగుల వెంకట రాజిరెడ్డి మాజీ ఎంపీటీసీ ఎండి రెహాన్ ప్రముఖ సీనియర్ లాయర్ జినుకల. ప్రభాకర్ జిల్లా వెంకటేశం గోదాసు పృథ్వీరాజ్ జనంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంత మల్లేశం పాల్గొన్నారు

# ఘనంగా స్నేహితుల దినోత్సవం జరుపుకున్న చిన్నారులు

**రామన్నపేట ఆగస్టు 3:** రామన్నపేట మండలం మునిపంపుల గ్రామంలో అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం ఘనంగా జరిగినది సందర్భంగా చేతులకు ఫ్రెండ్షిప్ బ్యాండ్ కట్టుకొని వేడుక చేసుకుంటున్న చిన్నారులు వారిని చూసి పలువురు ఆనందం వ్యక్తం చేశారు



# బిడ్డల భవితకు పునాది ముర్రుపాలు


**యాదాద్రి ఆగస్టు 03:**యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం అనంతారం గ్రామంలో తల్లిపాల వారోత్సవాల్లో బాగంగా బంగారం కంటే విలువైనవి బిడ్డల భవితకు ముర్రుపాలు పూనాది అని , ముర్రు పాలు తాగిన పిల్లలలో రోగనిరోధక శక్తి అధికంగా ఉంటుందని రోగాల బారిన అసలే పడరని మోత్కూర్ ఐసిడిఎస్ సూపెర్వైసర్ షేక్ యాకపాషాబేగం తెలిపారు. ఆమే శనివారం అనంతారం గ్రామంలో తల్లిపాల వారోత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు .ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ ముర్రు పాలు తాగడం వలన పిల్లలకు మెదడు అభివృద్ధి సక్రమంగా జరుగుతుందని ఆరు నెలలపాటు కేవలం తల్లిపాలనే ఇవ్వాలని,తల్లి పాలలో సంపూర్ణ పోషకాలు ఉంటాయని అన్నారు. తోమ్మిది నెలల గర్బవతులకు అంగన్వాడి టీచర్లు,ఆశా కార్యకర్తలు తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ యాకపాషా బేగం,ఎఎన్ఎం రజియ, అంగన్వాడి టీచర్లు స్వప్న, ఉప్పలమ్మ,రెనుక, ఆశా వర్కర్లు సరిత,నాజ్మ, గర్బవతులు,బాలింతలు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి, మాజీ జడ్పీ చైర్మన్



**యాదాద్రి ఆగస్టు 03:**యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం నెమరగోముల గ్రామానికి చెందిన మెట్టు మోహన్ రెడ్డి కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎలిమినేటి ఉమా మాధవ రెడ్డి మరియు యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజా పరిషత్ తాజామాజీ అధ్యక్షులు ఎలిమినేటి సందీప్ రెడ్డి, పీఏసీఎస్ ఛైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి , మాజీ ఎంపీపీ సంకురి పెంటయ్య , గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్



**యాదాద్రి ఆగస్టు 03:**యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలానికి చెందిన వెంకట్ రామ్ రెడ్డి కుమార్తే వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్.వీరివెంటా బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవా శుభాకాంక్షలు

**యాదాద్రి ఆగస్టు 03:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గం ప్రజలందరికీ స్నేహితుల రోజు శుభాకాంక్షలు అన్న తాజామాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి. వారు మాట్లాడుతూ తరాలు మారిన తల రాత మారిన చెక్కు చెదరని ఏకైక బంధం స్నేహ బంధం.కావాలన్న తిరిగి రానిది గతం. వద్దు అనుకున్న వచ్చేది మరణం. ఎంత ఉన్న చాలనిది ధనం. ఎంత ఖర్చుపెట్టిన కొనలేనిది స్నేహం. పేద ధనిక చుడానిది, కులం మతం బేధం లేనిది, బంధుత్వం కన్న గొప్పది స్నేహం మాత్రమే.ఈ సృష్టిలో రక్త సంబంధం లేకుండా మన కోసం ఆలోచించే బంధం ఏదేనా ఉంది అంటే అది స్నేహ బంధం ఒక్కటే. మాటలతో పుట్టి చూపులతో మొదలయ్యేది కాదు స్నేహమంటే. మనస్సుల్లో పుట్టి మట్టిలో కలిసే వరకు ఉండేదే స్నేహమంటే . ఆనందాన్ని పంచేది అనుబంధాన్ని పెంచేది మానవతా విలువల్ని పెంచేది స్నేహం ఒక్కటే అందుకే ఈ ప్రపంచంలో ఈ గడ్డపై ఉన్న మిత్రులందరికీ పేరు పేరునా నా హృదయ పూర్వక అంతర్జా తీయ స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపినభువనగిరి అసెంబ్లీ నియోజక తాజామాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి.



# వనభోజన మహోత్సవం ఘనంగా నిర్వహించిన ఆర్యవైశ్య సంఘం



**హుజూరాబాద్, ఆగస్టు 3 :** స్థానిక కేసీ క్యాంపులోని వైశ్య సదన్ ప్రాంగణంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వనభోజన మహోత్సవం అట్టహాసంగా జరిగింది. వందలాది మంది సంఘ సభ్యులు, వారి కుటుంబసభ్యులు ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ వేడుకలో సన్మానాలతో పాటు సమాజిక చైతన్యంపై అవగాహన కల్పించే కార్యక్రమాలు కూడా నిర్వహించారు.ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణపతులు, మొక్కలను పంపిణీ చేశారు. అలాగే, లక్కీ డిప్ ద్వారా విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమాన్ని మాజీ మున్సిపల్ ఛైర్మన్ గందె రాధిక శ్రీనివాస్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు హరిశంకర్, సెక్రటరీ నూక శ్రీనివాస్, రేణుకుంట్ల సురేష్, ఆర్యవైశ్య సంఘం పట్టణాధ్యక్షుడు కొడిత్యాల నాగరాజు, ప్రముఖులు నార్ల రాజేందర్, గర్రెపల్లి శ్రీనివాస్, చందా చంద్రగుప్త, నార్ల శ్రీనివాస్, అక్కినపల్లి అనిల్, కాపర్తి అనిల్, కొమురవెల్లి హరిప్రసాద్, నార్ల నారాయణ, ఉమాశంకర్, గంగిశెట్టి ప్రభాకర్, రామిడి మల్లేశం, అకినపల్లి శ్రవణ్ సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు.

# కాంగ్రెస్ పార్టీతో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రేషన్ కార్డుల పంపిణీ..

- మంత్రులకు స్వాగతం పలికిన వోడితల ప్రణవ్
- రేషన్ కార్డుల పంపిణీ
- నిరంతర ప్రక్రియ







**మానకొండూర్,ఆగస్టు03:** చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నామని,పదేళ్ల నిరీక్షణకు 18 నెలల్లో పరిష్కారం చూపించామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.ఆదివారం రోజున మానకొండూర్ నియోజకవర్గంలోని శంకరపట్నం మండలంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మంత్రులు పొన్నం,జిల్లా ఇంచార్జీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో పాటు హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రులకు హెలిప్యాడ్ వద్ద స్వాగతం పలికారు ప్రణవ్.ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉండాలని నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియా ప్రారంభించిందని ఇది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వంతో మాత్రమే సాధ్యమని అన్నారు.సంక్షేమ ఫలాలు పేద ప్రజలకు అందజేస్తామని తెలిపారు.

# ఘనంగా జరిగిన కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ సర్వసభ సమావేశం..





**కరీంనగర్ టౌన్, ఆగస్టు 03:** కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ కరీంనగర్ వారి సర్వసభ సమావేశం ఈరోజు రెవెన్యూ గార్డెన్స్ కరీంనగర్ నందు నిర్వహించడము జరిగింది, గడ్డం విలాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సభకు సమావేశంలో పాలకవర్గ సభ్యులతో పాటు సభ్యులు పాల్గొన్నారు. ఈ సమావేశం నందు బ్యాంక్ సీఈఓ బ్యాంకు యొక్క ఆస్తులు అప్పులు వివరాలు తెలియజేశారు, అనంతరం అధ్యక్షుల వారు పలు తీర్మానాలు ప్రవేశపెట్టారు. ఇట్టి తీర్మానంలో హైకోర్టు వారి తీర్పును సభ ముందు నుంచి (21549ఆఫ్2025) సభ్యుల నుంచి ఆమోదం తీసుకొన్నారు. ఈ తీర్మానం ప్రకారం గత కమిటీ అనగా 2007 నుండి 2017 వరకు ఉన్న పాలకవర్గ సభ్యులైన ఈ క్రింది సభ్యులను సభ్యత్వం నుండి తొలగించుటకు సభ ఆమోదం పొందడము జరిగింది, సభ్యత్వం తొలగించిన వారి పేర్లు కర్ర రాజశేఖర్, ఎండి షమియోద్దీన్, ఈ లక్ష్మణ్ రాజు, వరాల జ్యోతి, దేశ వేదాద్రి, అనురాగ్ కుమార్, కే రవి, సరళ ప్రసాద్, వజీర్, తాటికొండ భాస్కర్, భాషేటి కిషన్, బొమ్మరాది సాయి కృష?, దునిగంటి సంపత్, తాడ వీరారెడ్డి, ముత్తసాని క్రాంతి లు ఉన్నారు. వీరిని బ్యాంకు సభ్యత్వం నుండి శాశ్వతంగా తొలగించడానికి సభ ఆమోదం పొందడము జరిగింది.అలాగే బైలా నంబర్ టుకు సంబంధించి గతంలో ఉన్న బైలా ప్రకారం వ్యవహారిక విస్తీర?ం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉన్నదానిని పాత బైలా ప్రకారం 10 కిలోమీటర్లుగా సభ ఆమోదం తెలిపినది. ఎక్కడైతే బ్రాంచ్ ఓపెన్ చేస్తాము ఆ బ్రాంచ్ చుట్టుపక్కల పది కిలోమీటర్లు అని అర్థం. ఈ సమావేశంలో మడుపు మోహన్, ముక్క భాస్కర్, రేగొండ సందీప్, శ్రీమతి మూల లక్ష్మి, విద్యాసాగర్, మంగి రవీందర్, నాగుల సతీష్, మార్గరాజు, గంజి అంజయ్య తో పాటు బ్యాంక్ సీఈవో నునుగొండ శ్రీనివాస్ బ్యాంకు సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో కళ్యాణ ఆదయ బొమ్మ ఈశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారని కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంక్ అధ్యక్షులు విలాస్ రెడ్డి పేర్కొన్నారు.

# జై వాసవి... జై జై వాసవి వాసవి కాపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా ఫ్రెండ్‌షిప్ డే వేడుకలు






**గంగాధర,ఆగస్టు 3 :** కరీంనగర్ జిల్లా కరీంనగర్ లో ఫ్రెండ్‌షిప్ డే సందర్భంగా వాసవి కాపుల్స్ క్లబ్ అధ్యక్షుడు శ్రీ జిల్లా జగదీష్ ఆధ్వర్యంలో, శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయం ప్రాంగణంలో ఫ్రెండ్‌షిప్ డే వేడుకలు వైభవంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఆర్యవైశ్య సేవా సమితి అధ్యక్షుడు శ్రీ కన్నా కృష్ణ, వైశ్య సేవా కేంద్రం అధ్యక్షుడు శ్రీ చిదుర సురేష్, వాసవి ఆలయ కమిటీ అధ్యక్షుడు శ్రీ చిట్టుమల్ల శ్రీనివాస్, పల్లెర్ల రాజకిరణ్, తిరుపతి, పైడ రవి, బొడ్ల శ్రవణ్, తోడుపునోరి రాకేష్, సంకష్ట కన్వీనర్ రాచమల్ల బద్రయ్య తదితరులు,క్లబ్ ప్రధాన కార్యదర్శి సుద్దాల వెంకటేష్ హాజరై వేడుకలను మరింత బాగుచేశారు. సభ్యుల మధ్య స్నేహ బంధాన్ని పెంపొందించేలా విభిన్న సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.అంతటితో కాకుండా, స్నేహం యొక్క విలువను వివరించే పలు సందేశాలు కూడా పాల్గొన్నవారిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమం ముగింపులో స్వీట్స్ పంపిని చేయడం జరగింది.

# ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి: ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి





**మానకొండూర్,ఆగస్టు03:** ఈ శ్రావణ మాసంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపట్టి పనులు వేగవంతం చేయాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఆదివారం 7వ డివిజన్ పరిధిలోని అల్గునూరు గ్రామంలో పలువురు లబ్ధిదారులు చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల భూమిపూజ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఆషాఢ మాసంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులు చేపట్టేందుకు ఆసక్తి చూపించలేకపోయారని, ఇప్పుడు శుభప్రదమైన శ్రావణ మాసంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పొందిన వారంతా వెంటనే నిర్మాణాలు చేపట్టి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో ఇళ్లు మంజూరు చేయక నిరుపేదల్లో నిరాశ మిగిల్చిందన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం నిరుపేదలకు ఇందిమ్మ ఇళ్లు మంజూరు చేస్తూ వారి సొంతింటి కలను సాకారం చేస్తున్నదని చెప్పారు. గూడు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇల్లు మంజూరు చేయాలన్నదే ఇందిరమ్మ ఇంటి పథకం ఉద్దేశమని, దానికి అనుగుణంగా ప్రభుత్వం పని చేస్తున్నదని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారు రమేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, 8వ డివిజన్ అధ్యక్షుడు తమ్మనవేణి రమేశ్ యాదవ్, పార్టీ నాయకులు కాల్వ మల్లేశ్, కంది అశోక్ రెడ్డి, జాప ప్రశాంత్ రెడ్డి, చిందం కిష్టయ్య, అయితం మహేష్, పురంశెట్టి అనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రేషన్ కార్డుల పంపిణీ..

- మంత్రులు పొన్నం,తుమ్మల,ఉత్తమ్‌లకు స్వాగతం పలికిన ప్రణవ్
- రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ





**హుజురాబాద్,ఆగస్టు03:** చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నామని,పదేళ్ల నిరీక్షణకు 18 నెలల్లో పరిష్కారం చూపించామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.ఆదివారం రోజున మానకొండూర్ నియోజకవర్గంలోని శంకరపట్నం మండలంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్,జిల్లా ఇంచార్జీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో పాటు హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ పాల్గొన్నారు.ఈ సందరరేగా మంత్రులకు హెలిప్యాడ్ వద్ద సాదరంగా స్వాగతం పలికారు ప్రణవ్.ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉండాలని నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియా ప్రారంభించిందని ఇది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వంతో మాత్రమే సాధ్యమని, ఇది నిరంతర ప్రక్రియ అని అన్నారు.సంక్షేమ ఫలాలు పేద ప్రజలకు అందజేస్తామని తెలిపారు.



## వెలిగల్లు కుడి కాలువకు నీరు వదిలిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**గాలివీడు ఆగస్టు 03:** ఖరీఫ్ సీజన్ లో రైతుల కోసం 0.5 టీఎంసీల నీటిని విడుదల చేసిన మంత్రి,ఆదివారం రోజు ఉదయం గాలివీడు మండలం వెలిగల్లు ప్రాజెక్టు నుండి ఖరీఫ్ సీజన్ సందర్భంగా వ్యవసాయ రైతుల కోసం మరియు పాడి రైతుల కోసం నీటిని వెలిగల్లు కుడి కాలువ ద్వారా 0.5 టీఎంసీల నీటిని విడుదల చేసిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, వారి సోదరుడు లక్ష్మి ప్రసాద్ రెడ్డి. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నీటిని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని అలాగే కూటమి ప్రభుత్వం ఎప్పుడు రైతుల పక్షమే ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో గాలివీడు మండల టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ పోచమ్మ తల్లి బోనాలలో పాల్గొన్న రవి యాదవ్



**శేరిలింగంపల్లి ఆగస్టు 03:-**లింగంపల్లి గ్రామంలో శ్రావణమాసం బోనాలా పండుగ సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ యూత్ మాజీ వైస్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్,స్థానిక సహోదరులు,తమ్ముళ్లు అందరూ తో కలిసి శ్రీ పోచమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది.రవి యాదవ్ మాట్లాడుతూ “పోచమ్మ తల్లి ఆశీర్వాదాలు మన గ్రామ ప్రజలందరికీ సమృద్ధిని, ఆరోగ్యాన్ని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను.ఈ పుణ్యోత్సవం ద్వారా మన సామాజిక ఐక్యత మరింత బలపడుతుంది.”అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కే.ఎన్.రాములు,రవి కుమార్,గడ్డం శ్రీనివాస్, ప్రభాకర్ గౌడ్, శ్రీకాంత్ యాదవ్, వెంకట్ రెడ్డి, మహేష్, స్వామి, వెంకటేష్ యాదవ్, గంగాధర్ గౌడ్,నవీన్ గౌడ్,మహేష్, శ్రీశైలం, పాల్గొన్నారు.

## రైతులను ఆదుకున్న నేతలకు పాలాభిషేకం



**దేవనకొండ ఆగస్టు 03:-** వ్యవసాయానికి రైతులు ఇబ్బంది పడకుండా రైతులను ఆదుకున్న కూటమి ప్రభుత్వ నేతలకు దేవనకొండ కూటమి నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఆదివారం దేవనకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఆవరణంలో మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్,ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిన్నటి రోజున ప్రారంభించిన అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ మొదటి విడత పంపిణీ ని ప్రారంభించడం జరిగిందని,అందుకు కృతజ్ఞతగా తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఉచిరప్ప, మాజీ ఎంపీపీ రామచంద్ర నాయుడు, అలారుదిన్నె మల్లయ్య,మల్లికార్జున గౌడ్ రాజశేఖర్ గౌడ్, గిడ్డయ్య గౌడ్, రాజగోపాల్ గౌడ్,కరీడికొండ సర్పంచ్ హనుమంతు, గుడిమిరాళ్ల సర్పంచ్ శేషి రెడ్డి, తెర్నేకల్ బాటమీద చిన్న వెంకప్ప, బాట మీద రాజు,కోలంట్ల రంగన్న, జనసేన నాయకులు రామాంజనేయులు,బిజెపి నాయకులు జంగం వీరయ్య,మరియు దేవనకొండ మండల కూటమి ప్రభుత్వానికి చెందిన నాయకులు,కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు




**పత్తికొండ ఆగస్టు 03:-** పత్తికొండ యువ స్పందన సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా స్నేహితుల దినోత్స వాన్ని జరుపుకున్నారు. ఆదివా రం హెూసూర్ రహదారిలో ఉన్న రూరల్ డెవలప్మెంట్ ట్రైబల్ సొసైటీ వృద్ధాశ్రమంలో స్నేహితుల దినోత్సవం సందర్భంగా యువ స్పందన సొసైటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా యువ స్పందన సొసైటీ ఉపాధ్యక్షులు లక్ష్మన్న,సెక్రటరీ నాగరాజు మాట్లాడుతూ తమ స్నేహితులపై ఉన్న తమ ప్రేమను వ్యక్తపరచడానికి స్నేహితుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం అన్నారు.మా స్నేహితులందరూ కలిసి యువ స్పందన సొసైటీ ఎన్జీవోను ఏర్పాటు చేసుకొని,ప్రతి సంవత్సరం స్నేహితుల దినోత్సవం సందర్భంగా వృద్ధాశ్రమంలో కార్యక్రమాన్ని జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు ఎటువంటి ఇబ్బందులు ఉన్న తమ స్నేహితులుగా మేము అండగా ఉంటామన్నారు.అనంతరం యువ స్పందన సభ్యులు వృద్ధులకు భోజనాలు వడ్డించారు. ఉపాధ్యాయులు మారుతి,వెంకటేష్ నాయక్,యువ స్పందన సొసైటీ సభ్యులు మధుబాబు, గిరీష్,రంగస్వామి,చందు,వృద్ధాశ్రమ సిబ్బంది రంగమ్మ,వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# అందుబాటులోకి కడపలో సరికొత్త రాయల్‌ఓక్ బ్రాండు ఫర్నీచర్




**కడప ఆగస్టు 03:-** కడప నగర పరిధిలోని స్థానిక బిల్టప్ సర్కిల్,మరియపురం,కడప వద్ద సుమారు 19,000 చదరపు అడుగుల విస్తీర్ణం లో అద్భుతమైన భారతదేశంలోని ప్రముఖ బ్రాండు రాయల్‌ఓక్ ఫర్నీచర్ స్టోర్ ఆదివారం ప్రారంభించారు.ఈ స్టోర్ ఆవిష్కరణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాయల్‌ఓక్ బ్రాండు ఉనికిని బలోపేతం చేసినది.అంతేకాక కడప పరిసర ప్రాంత ప్రజలకు వారి ఫర్నీచర్ అవసరాలకు చక్కని పరిష్కారాలను సూచిస్తుంది.ఈ ప్రతిష్టాత్మక స్టోర్ ఆవిష్కరణ కార్యక్రమంనకు రాయల్‌ఓక్ ఇన్ కార్పొరేషన్ చైర్మన్ విజయ్ సుబ్రహ్మణ్యం,మేనేజింగ్ డైరెక్టర్ మదన్ సుబ్రహ్మణ్యం హాజరైనారు.ఇంకనూ కిరణ్ చబారియా, రాయల్‌ఓక్ ఫ్రాంచైజ్ హెడ్,తమ్మయ్య కొటేరా,రాయల్‌ఓక్ వి.ఎం,ఎన్ఎస్ఓ కేపీ.వినోద్, ఆంధ్ర,తెలంగాణా రాయల్‌ఓక్ హెడ్,ఫ్రాంచైజీ యజమానులు నాని శ్రీమతి మోనికా ఈ ప్రారంభోత్సంలో పాల్గొన్నారు.ఈ సువిశాలమైన రాయల్‌ఓక్ బ్రాండు స్టోర్ నందు ఇంటిని అందంగా మరియు విలాసవంతంగా గొప్పగా ప్రతిబింబించు విధంగా ఇంటికి మరియు ఆఫీసుకు అవసరమైన అన్ని రకాల లివింగ్ రూమ్,డైనింగ్ హాల్,బెడ్ రూమ్,కిచెన్ రూమ్,వెలుపల వేసుకునే ఫర్నీచర్,ఆఫీసు ఫర్నీచర్ మొదలైనవి ఇప్పుడు కడప పరిసర ప్రాంతాల వారికి ఆకర్షనీయమైన ధరలలో లభిస్తాయి.వారి ఫర్నీచర్ కలలను సాకారం చేస్తుంది. రాయల్‌ఓక్ ఫర్నీచర్ చైర్మన్ విజయ్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మా ఫ్రాంచైజ్ పార్టనర్ శ్రీ నాని గారితో కలసి ఆంధ్రప్రదేశ్ లోని కడపలో మరో అద్భుతమైన స్టోర్ ప్రారంభించటం ఎంతో గర్వంగా ఉంది.నాని గారి మా అభినందలు తెలియచేస్తున్నాను అన్నారు. దేశ వ్యాప్తంగా మా బ్రాండు స్టోర్స్ విస్తరించు ప్రణాళికలో భాగంగానే ఈ కడప స్టోర్ ప్రారంభించామని ఇది ఈ ప్రాంతా విలువైన ఖాతాదారుల అన్ని రకాల ఫర్నీచర్ అవసరాలను తీరుస్తుందని విశ్వసిస్తున్నాము అన్నారు. రాయల్‌ఓక్ ఎల్లప్పుడూ నాణ్యమైన ఉత్తమ ఫర్నీచర్ అందించుటలో ముందు నిలుస్తుంది అన్నారు.ఈ రాయల్‌ఓక్ స్టోర్ ను అందంగా రూపుదిద్దటమే కాక ఇక్కడ కంట్రీ కలెక్షన్ ఫర్నీచర్ తోపాటు అమెరికా,ఇటలీ,మలేషియా వంటి దేశాలను తెచ్చిన అత్యున్నత నాణ్యమైన ఫర్నీచర్ రకాలను అందు బాటులో ఉంచారు.గృహ సౌందర్యాన్ని పొందికగా అమర్చిన ఫర్నీచర్ తోటి మరింత ఆధునికంగా ,విలాసవంతంగా చూపటమే రాయల్‌ఓక్ ఫర్నీచర్ ప్రత్యేకత.రాయల్ ఓక్ లక్షలాది ఖాతాదారుల జీవన శైలి ఫర్నీచర్ అవసరాలను తీరుస్తున్నాది. రాయల్‌ఓక్ కాశీరు నుండి కన్యాకుమారి వరకు ,గుజరాత్ నుండి నాగాలాండ్ వరకు అన్ని మెట్రో, టైర్-2, టైర్-3 నగరాలలో విస్తరించి ఉన్నది. సుమారు 200 పైగా స్టోర్స్ కలిగి ఉన్నది. సంప్రదించావలసిన కాంటాక్ట్ నెం.88862 88885/86

# హాస్టల్ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం బి.సి సంఘం అద్వర్యంలో ధర్నా

**శేరిలింగంపల్లి ఆగస్టు 03:-**జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన హాస్టల్ విద్యార్థి ,విద్యార్థినిలకు సొంత భవనాలు ఇతర సౌకర్యాలు, ప్యాకెట్ మనీ పెంపుదల కోసం ఇందిరా పార్క్ దగ్గర నిర్వహించిన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పాల్గొన్నారు. కృష్ణయ్య మాట్లాడుతూ. పేద విద్యార్థి, విద్యార్థినిల హాస్టల్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఫీజు రీయింబర్స్మెంట్ మరియు నెలకు 1000 రూపాయలు విద్యార్థులకు అందించాలని నెలకు ఒకసారి స్థానిక ఎమ్మెల్యేలు మంత్రులు, ముఖ్యమంత్రితో సహా హాస్టల్ లను మరియు గవర్నమెంట్ స్కూలు సందర్శించాలని ఆయన డిమాండ్ చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు వల్లెపు మాధవరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 3, సంవత్సరాలు దగ్గరికి వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలను పట్టించుకోవట్లేదు అని తెలంగాణ రాష్ట్రంలో స్కూల్స్. హాస్పిటల్స్ లో వర్షాకాలంలో నీళ్లు రావడం వల్ల కలిగే అనర్థాలు చాలా ఉన్నాయని గవర్నమెంట్ కాలేజీలలో స్కూల్ లో విద్యార్థులు కూర్చోవడానికి బెంచీలు కూడా లేవని, టాయిలెట్ రూములు లేకపోవడం సిగ్గుచేటని ,ఉన్న ప్రదేశాలలో గోడలు కూలిపోయి బాత్రూంలు అధ్వానంగా అయిపోయాయని రాష్ట్రవంతట స్కూలు విద్యార్థుల భవిష్యత్తుపై మంచి నిర్ణయాలు రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలి.లేనియెడల బీసీ సంక్షేమ సంఘం తరపున రాష్ట్ర లో ప్రతి జిల్లాలో ధర్నాలు చేస్తామని మాధవరావు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.సంగం రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు , హైదర్ నగర్ 123 డివిజన్ అధ్యక్షులు బాలకృష్ణ పాల్గొని విద్యార్థి విద్యార్థినులకు మద్దతు తెలిపారు.




# రాజకీయ చిహ్నాలు,జెండాలు ‘పాఠశాలలోకి నో ఎంట్రీ’

**• విద్యా డైరెక్టర్ విజయరామరాజు • పిల్లలతో ఫోటోలు నిషేధం • విద్యార్థి సంఘాలకు చెంప దెబ్బ • ఇది చెత్త జీవో - వైసిపి విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షులు మంజునాథ రెడ్డి**




**ఉరవకొండ ఆగస్టు 03:-** రాజకీయ చిహ్నాలు,పార్టీ జెండాలు పెట్టుకుని పాఠశాలలోకి వస్తే ఏంటి పరిస్థితుల్లో అనుమతించ వద్దంటూ పాఠశాల విద్యా డైరెక్టర్ విజయరామరాజు ఇచ్చిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.అనధికార వ్యక్తులకు పాఠశాల ప్రాంగణంలోకి ప్రవేశించేందుకు అనుమతి లేదంటూ ఈ మేరకు పాఠశాల విద్యా డైరెక్టర్ విజయరామ రాజు విద్యాశాఖ అధికారులకు పంపిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.తల్లిదండ్రులు,పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యులు మినహా ఎవ్వరిని అనుమతించ కూడదంటూ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.ఈ మేరకు ఆయనరాష్ట్రంలోని అన్ని ప్రాంతీయ సంయుక్త డైరెక్టర్లు,జిల్లా విద్యాధికారులకు పంపిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. పాఠశా ప్రధానోపాధ్యాయుల ముందస్తు అనుమతి లేకుండా అనధికార వ్యక్తులు మరియు గుంపులు పాఠశాలల్లోకి ప్రవేశిస్తున్నట్లు ఆరోపణలు వచ్చినట్లు విద్యా డైరెక్టర్ దృష్టికి రావటంతో ఈ మేరకు ఆయన చర్యలు చేపట్టారు.విద్యార్థులకు లేదా పాఠశాలకు బహుమతులు,విరాళాలు ఇవ్వడంకోసం కూడా ఇలా అనధికార ప్రవేశాలు జరుగుతున్నాయని తెలిపారు.ఈ విధమైన ప్రవేశాలు పాఠశాలల బోధన ప్రక్రియకు పెద్ద అంతరాయంగా మారుతున్నాయని ఆరోపించారు.ఈ పరిస్థితిని నియంత్రించేందుకు మరియు విద్యా బోధనలో అంతరాయం లేకుండా కొనసాగించేందుకు తక్షణమే ఆయన 30/67/2025 ఉత్తర్వులను ఆగస్టు ఒకటో తేదీన అమలులోకి వచ్చే వచ్చే విధంగా ఆదేశాలు మంజూరు చేశారు.**పరిమిత ప్రవేశం:** తల్లిదండ్రులు మరియు పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యులు తప్ప ఇతర ఎవరూ పాఠశాలలోకి ప్రవేశించడానికి అనుమతించరాదంటూఎవైనా విరాళాలు లేదా పదార్థాలు ఇవ్వదలిస్తే,అవి తలుపు వద్ద ప్రధానోపాధ్యాయునికి మాత్రమే ఇవ్వాలి. పిల్లలతో మాట్లాడటం లేదా తరగతుల్లోకి ప్రవేశించడం నిషేధించబడింది.పిల్లలతో ఫోటోలు తీయడం పూర్తిగా నిషేధించబడింది.**ఫిర్యాదుల పరిష్కారం:** ఏవైనా ఫిర్యాదులు,వినతులు,అభ్యర్థనలు ఉంటే,అవి పాఠశాల పరిపాలనా కార్యాలయానికి మాత్రమే ఇవ్వాలి.బాహ్య వ్యక్తులు లేదా సంస్థలతో విద్యార్థులు మరియు సిబ్బంది నేరుగా సంప్రదించకూడదు.**రాజకీయ చిహ్నాల నిషేధం:** రాజకీయ పార్టీలు లేదా సంస్థలకి చెందిన జెండాలు,షాల్లు,బ్యానర్లు లేదా పోస్టర్లు వంటి రాజకీయ చిహ్నాలు పాఠశాల ప్రాంగణంలో ప్రదర్శించడం నిషేదిస్తూ విద్యా డైరెక్టర్ విజయరామరాజు పంపిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.ఈ మార్గదర్శకాలను ఖచ్చితంగా అమలు చేయించాలి.ఏవైనా ఉల్లంఘనలు ఉంటే,వెంటనే డైరెక్టర్ దృష్టికి తీసుకు రావాలని విజయరామరాజు కోరారు.**విద్యా సంఘాలకు పెద్ద చంప దెబ్బ:** విద్యా డైరెక్టర్ పంపిన ఉత్తర్వులు విద్యార్థి సంఘాలకు పెద్ద ఎత్తున చెంప దెబ్బ.ఆ సంఘాల నాయకులకు ముకుతాడు వేయటానికే ఈ ఉత్తరువు తెచ్చినట్లు తెలుస్తోంది.పాఠశాలలోకి గుంపులుగా ప్రవేశ అనుమతి లేదు. దీంతో ప్రధానోపా ధ్యాయుని ముంద స్తు అనుమతి తప్పనిసరి. తల్లిదండ్రులు కమిటీ సభ్యులు కానీ వ్యక్తులు కనుక ఎట్టి పరిస్థితుల్లో అనుమతించరు. మధ్యాహ్న భోజన పరిశీలన, మౌలిక సదుపాయాల ఆరా తీసే అవకాశం లేకుండా పోతు ంది. అందుకే ఈ ఉత్తర్వును విద్యార్థి సంఘం నాయ కులు చెత్త ఉత్తరువుగా పేర్కొన్నారు.తక్షణమే జీవోను రద్దు చేయాలని వైసీపీ విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్య క్షులు మంజునాథ్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



PROCEEDINGS OF THE DIRECTOR OF SCHOOL EDUCATION
ANDHRA PRADESH :: MANGALAGIRI
Present:: Sri Vijay Rama Raju.V, IAS

RC.No.30/67/2025-A&I. Dated:01.08.2025

Sub: School Education No Access to School Premises for unauthorized persons except parents and SMC members-Certain Instructions - Issued.

******

Attention of all the Regional Joint Directors of School Education (RJDSES) and District Educational Officers (DEOs) in the State is invited to the subject cited above. It has come to the notice of the undersigned that unauthorized individuals and groups are entering school premises without prior permission from the Head of the Institution. Such unauthorized entry even for giving gifts/ donations to the students/ schools, except by parents and School Management Committee (SMC) members, which are causing disruptions to the ongoing academic activities are not permitted.

In order to prevent such unauthorized entry and to ensure uninterrupted continuation of academic instruction in the schools, the following instructions shall be implemented with immediate effect:

**1. Restricted Entry:**

No individual or group, other than parents or members of the SMC, shall be permitted entry into the school premises under any circumstances. If any contributions or materials in kind are to be given, they shall be submitted directly to the Headmaster/Headmistress (HM) without interacting with children or entering the classrooms.

Photographs with children are strictly prohibited.

**2. Redressal of Grievances:**

All grievances, complaints, or requests are to be submitted only to the Administrative Office. Staff and students should not engage directly with external individuals or organizations for grievance-related matters.

**3. Prohibition of Political Symbols:**

The display of any political symbols or materials, including flags, shawls, banners, or posters related to political parties or organizations are strictly prohibited within school premises.

Therefore, all the Regional Joint Directors of School Education (RJDSEs) and District Educational Officers (DEOs) in the State are herewith directed to issue clear and strict instructions to all Heads of Institutions and field functionaries under their jurisdiction to ensure strict compliance with the above guidelines. Any violations are to be reported to the undersigned with immediate effect.

VIJAY RAMA RAJU V
Director of School Education

To
All the Regional Joint Directors of School Education in the State.
All the District Educational Officers in the State.

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

సోమవారం,
04 ఆగస్టు 2025



# మారుతి అకాడమి లోగో ఆవిష్కరణ

**• విద్యతోపాటు టెక్నాలజీకి ప్రాధాన్యత: మారుతి అకాడమి ప్రత్యేకత**



**హైదరాబాద్, ఆగస్టు 03 :** విద్యార్థులకు అందించే విద్యలో నాణ్యత ప్రమాణాలు పాటించడం ఎంతో ముఖ్యమని విబిజి ఫౌండర్ చైర్మన్ టి ఎస్ వి ప్రసాద్ , ఫౌండర్ మడిపడిగె రాజు అన్నారు. ఆదివారం జరిగిన విబిజి బిజినెస్ సమావేశంలో మారుతి అకాడమి లోగోను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత ప్రపంచంలో విద్యా రంగంలో పోటీ మరింత పెరిగిపోతోంది. విద్యార్థులకు పాఠశాల స్థాయిలోనే ఉత్తమమైన శిక్షణ ఇవ్వడం అత్యవసరం. ఇది వారికి భవిష్యత్తులో మరింత విజయం సాధించడానికి దోహదం చేస్తుందని, విజయం సాధించాలంటే కేవలం పాఠ్యపుస్తక విద్య సరిపోదు. విద్యతోపాటు ఆధునిక సాంకేతిక నైపుణ్యాలు కూడా విద్యార్థులకు అవసరం. ప్రత్యేకించి ప్రవాస భారతీయుల పిల్లలకు ఈ రెండు అంశాలను సమన్వయపరచే సంస్థగా మారుతి అకాడమి ఆవిర్భవించడం అభినందనీయమని, రానున్న కాలంలో ఈ సంస్థ మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మారుతి అకాడమి మేనేజింగ్ డైరెక్టర్ మారుతి గుప్తా మాట్లాడుతూ గత 23 సంవత్సరాలుగా 46వేల మందికి పైగా విద్యార్థులకు మారుతి టెక్నాలజీస్ మరియు ఇతర సంస్థల ద్వారా వివిధ కంప్యూటర్ కోర్సులలో ఉత్తమ శిక్షణ అందించామని, ప్రస్తుతం వివిధ దేశాలలో స్థిరపడిన ప్రవాస భారతీయుల పిల్లలకు వారి తరగతులకు సంబంధించి పాఠశాలలో ఉన్న విద్యాబోధన సరిపోవడంలేదని, వారు మరింతగా నేర్చుకోవాలంటే సరియైన మార్గదర్శకత్వం మరియు ఉత్తమ ఉపాధ్యాయులు దొరకడం లేదని, దీనిని అధిగమించడానికి ప్రవాస భారతీయుల పిల్లలకు అత్యుత్తమ శిక్షణను ఆన్ లైన్ ద్వారా అందించాలనే దృఢ సంకల్పంతో ఈ అకాడమి స్థాపించడం జరిగిందని, దీని ద్వారా ప్రవాస భారతీయుల పిల్లలు వారి విద్యాభ్యాసాన్ని మరింత మెరుగుపరుచుకుని, బలమైన భవిష్యత్తు నిర్మించేందుకు ఉత్తమమైన మార్గదర్శకత్వం పొందగలుగుతారని, వారు తమ విద్యాభ్యాసాన్ని మరింత మెరుగుపరచుకునేందుకు ఇది గొప్ప వేదికగా మారుతుందని,నాణ్యమైన విద్యకు తోడు, టెక్నాలజీ, ప్రాజెక్ట్ బేస్డ్ లెర్నింగ్, పర్సనలైజ్డ్ ట్యూటరింగ్ వంటి ఆధునిక విద్యా విధానాలు ఈ అకాడమీలో అందుబాటులో ఉంటాయని, పూర్తి వివరాలకు 9966061444 ను సంప్రదించగలరని ,అందరి సహాయ సహకారాలతో దీనిని మరింత ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో విబిజి కో ఫౌండర్స్ వెంకటేష్, సతీష్, జగదీష్, శ్రీనివాస రావు , గ్లోబల్ టీం సతీష్, సంతోష్, సుమన్ , హెడ్ టేబుల్, కోర్ కమిటీ, సభ్యులు పాల్గొన్నారు.

# ఘర్ ఘర్ బిజెపి ప్రోగ్రాం విజయవంతం చేయాలి...

**• గ్రామీణ వికాసం బిజెపితోనే సాధ్యం...**


**• మోడీ ప్రభుత్వ అభివృద్ధి, పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి..**

**• కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను గడపగడపకు తీసుకు వెళ్ళాలి..**

**• బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...**









**కరీంనగర్ జిల్లా,ఆగస్టు03:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఈనెల మూడు నాలుగు తేదీన కరీంనగర్ జిల్లాలో తలపెట్టిన ఇంటింటికి ఘర్ ఘర్ బిజెపి (బిజెపి- ప్రతి ఇంటికి) కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. వీణవంక మండలంలోని బెత్ గల్ లో బిజెపి మండల అధ్యక్షుడు బత్తిని నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘర్ ఘర్ బిజెపి ప్రోగ్రాం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 3 - ఆగస్టు 4, 2025 వరకు తెలంగాణ వ్యాప్తంగా ఇంటింటికి బిజెపి- ప్రతి ఇంటికి పోలింగ్ బూత్ అధ్యక్షుడు కార్యక్రమం చేపట్టాలని రాష్ట్ర పార్టీ పిలుపునిచ్చిందని తెలిపారు. ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో సాధించిన ప్రగతిని,చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడమే 'ఘర్ ఘర్ బిజెపి' ముఖ్య ఉద్దేశమన్నారు. బిజెపి ఆధ్వర్యంలో మహా సంపర్క్ అభియాన్ విస్తృత కార్యక్రమమని, ఇది కేవలం ఓ ప్రచార కార్యక్రమం కాదని , . స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించడానికి, బూత్ స్థాయి నుంచి జిల్లా స్థాయివరకు పార్టీని సంసిద్ధం చేయడానికి చేపట్టిన కార్యాచరణ అని చెప్పారు. ఈ ప్రోగ్రాం ద్వారా పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్ళబోతున్నారని తెలిపారు. ముఖ్యంగా ప్రతి బూత్ కమిటీ అధ్యక్షుడు కనీసం 100 ఇండ్లను సందర్శించి, ప్రధాని మోదీ సందేశం అందించాలనన్నారు. మోదీ మిమ్మల్ని ఆశీర్వదించమని పంపారు" అనే భావనతో ప్రచారం చేపట్టాలని సూచించారు. మద్దతు తెలిపేందుకు 92400 15366 అనే మిస్డ్ కాల్ నెంబర్ ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు..ఇది కేవలం ఓ ప్రచారం కాదని ,ప్రస్తుత కాంగ్రెస్, గత బీఆర్ఎస్ ప్రభుత్వాల అవినీతి పాలనను ప్రజల్లో బహిర్గతం చేసేలా, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజలను మేల్కొల్పేలా.. ప్రజల నుంచి ఆ పార్టీలపై ధిక్కారం వెల్లువెత్తేలా చేసే ఉద్యమం అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో గతంలో కేసీఆర్ ప్రభుత్వం ప్రజలను ఎలా మోసం చేసిందో.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే మార్గంలో నడుస్తుందని , ఈ వివరాలన్నింటినీ ప్రజలకు తెలియజేస్తామన్నారు. "తెలంగాణలో మార్పు రాలే... బతుకులు మారలే... అనే నినాదంతో ప్రజల మధ్యలోకి వెళుతున్నామని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో ప్రతి గ్రామంలో, ప్రతి వార్డులో, ప్రతి కుటుంబంలో ఓ గోస ఉందని, నిధుల్లేక చాలామంది తాజా మాజీ సర్పంచులు ఆత్మహత్య చేసుకుంటున్నారని , కౌలు రైతుల బాధ వర్ణనాతీతం అన్నారు.బీసీలకు సంబంధించి ు 42 శాతం రిజర్వేషన్లు బీసీలకే ఇవ్వాలనీ, ముస్లింలను కలిపి బీసీలకు ద్రోహం చేస్తే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను , పనితీరును ప్రజల్లోకి తీసుకెళ్లడమే కాకుండా భారతీయ జనతా పార్టీ - నరేంద్ర మోదీ నాయకత్వ ంలో గ్రామాలలో ఎలాంటి వివక్షత లేకుండా చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలకు వివరిస్తారని తెలిపారు.మొక్కలు నాటే కార్యక్రమాల నుంచి మొదలుకొని, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన కింద రోడ్ల విస్తరణ వరకు అనేక కార్యక్రమాలు అమలవుతున్నాయి. "అంత్యోదయ" లక్ష్యంగా, రేషన్ కార్డుల ద్వారా ప్రతి కుటుంబానికి బియ్యం అందిస్తున్నారు. తాజాగా ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధులను విడుదల చేసి రైతు కుటుంబాలను ఆదుకుంటుంది మోడీ ప్రభుత్వమేనన్నారు."గ్రామీణ వికాసం బీజేపీతోనే సాధ్యం" అనే నినాదంతో ప్రతి గ్రామాన్ని చేరుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా కార్యదర్శి నరసింహారాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు గొట్టు ముక్కుల సంపత్ రావు కిషన్ ప్రధాన కార్యదర్శి మాడుగురి సమ్మిరెడ్డి, మాజీ మండల అధ్యక్షులు సిలువేరు గణపతి రామిడి ఆదిరెడ్డి, ఆ రిచర్ల రాజు, దాసరి భాస్కర్,ముత్యాల రవీందర్ మడికొండ వెంకన్న ఉడుత కుమార్, పెద్ది మల్లారెడ్డి, కొండల్ రెడ్డి, దేవాలు రెడ్డి, నాని, మధునయ్య బూత్ అధ్యక్షుడు ఐలయ్య,మడ్డి శ్రీకాంత్, నాగరాజ్.

# పండుగ సాయన్న కలలు కన్నా బహుజనుల రాజ్యాధికారం సాధిద్దాం: గడ్డం సాయికిరణ్

**• బహుజనులు ఏకమైతే రాజ్యాధికారం మనదే • నేటి యువత పండుగ సాయన్నను ఆదర్శంగా తీసుకోవాలి**



**ఉప్పల్, ఆగస్టు03:** హబ్సిగూడ డివిజన్ వెంకట్ రెడ్డి నగర్ బస్టాండ్ లో తెలంగాణ రాబిన్ హుడ్, ప్రజల వీరుడు, పాలమూరు ముద్దుబిడ్డ పండుగ సాయన్న జయంతి ని అంగరంగ వైభవంగా రామంతపూర్ ముదిరాజ్ సంఘం ఐక్యవేదిక వర్కింగ్ ప్రెసిడెంట్ పిసరి శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా బిజెపి పార్టీ రాష్ట్ర నాయకుడు గడ్డం సాయికిరణ్, సోమశేఖర్ గౌడ్ విచ్చేశారు. ఈ సందర్భంగా గడ్డం సాయికిరణ్ మాట్లాడుతూ పండుగ సాయన్న కలలు కన్నా రాజ్యాధికారాన్ని సాధించాలని పోరాటం భౌతిక దోపిడీకి వ్యతిరేకంగా మాత్రమే కాదు, సామాజిక న్యాయం కోసం రాజ్యాధికారం లో బీసీలకు న్యాయమైన వాటా కోసం సాగిన పోరాటమని పేర్కొన్నారు. బహుజనులు రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలన్నదే పండుగ సాయన్న లక్ష్యమని అన్నారు. పండుగ సాయన్న కలలను నిజం చేయవలసిన సమయం ఆసన్నమైందని బహుజనుల మందరం ఏకమైతే రాజ్యాధికారం మనదే అవుతుందని, మన హక్కులను మనం సాధించుకుందామని, 42 శాతం రిజర్వేషన్ అమలుకై బహుజనులు పార్టీలకతీతంగా పోరాడవలసిన సమయం ఆసన్నమైందని ఈ సందర్భంగా గడ్డం సాయికిరణ్ అన్నారు. ఈ సందర్భంగా పీసరి శంకర్ మాట్లాడుతూ ఆనాటి నిరంకుశ నిజాం అధికారాలను ప్రశ్నిస్తూ బహుజన రాజ్యాన్ని స్థాపించడానికి పండుగ సాయన్న ప్రయత్నించాడ ని భూస్వాములను దొరలను దోచుకొని ఆ సొమ్మును పేద ప్రజలకు పంచాడని బహుజనులు రాజ్యాధికారం సాధించాలని కలలు కన్నా పండుగ సాయన్న కలలను నెరవేర్చాలని, నేటి యువత పండుగ సాయన్న ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం ఐక్యవేదిక అధ్యక్షులు కొంపల్లి ఉపేందర్, మరియు ముదిరాజ్ సంఘం నాయకులు సురేష్,కనకయ్య చంద్రకాంత్, మురళీకృష్ణ, కల్మకాల లింగం,ప్రవీణ్ కుమార్, కృష్ణ, గడ్డం నరసింహ,విజయ్ భాస్కర్, శశి, నరసింహ, రాము, అన్వేష్, మహేందర్,మరియు వివిధ కుల సంఘాల నాయకులు పారుపల్లి హనుమంతరావు, చెల్లోజు ఎల్లా చారి, ఆవుల సుధాకర్, వెంకట్ సాయి, అనిల్ గౌడ్, సుధా గాని మల్లేష్ గౌడ్, నరేష్ గౌడ్, వినయ్ గౌడ్, తోట శ్రీనివాస్,యాడ ఉపేందర్, బిల్లా కంటి చిన్న యాదయ్య,ఎండపల్లి సుదర్శన్ రెడ్డి, శ్రీనివాస్, నర్సింగ్, శ్రీనివాస్ ప్రసాద్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జనహిత యాత్రలో పాల్గొన్న టీపీసీసీ కార్యదర్శి పల్లె శ్రీనివాస్ గౌడ్



**యాదాద్రి ఆగస్టు03:** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్లో ఆదివారం రోజు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ చేపట్టిన కాంగ్రెస్ పార్టీ జనహిత యాత్రలో పాల్గొన్న టీపీసీసీ కార్యదర్శి పల్లె శ్రీనివాస్ గౌడ్.

## మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత



**యాదాద్రి ఆగస్టు03:** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామానికి చెందిన జూపల్లి చిన్న సత్తెమ్మ ఇటీవల మరణిం చడంతో ఆమె కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత సహకారంతో 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు బొత్త రాములు, గ్రామ శాఖ అధ్యక్షుడు జింకల ఎల్లేష్ యాదవ్, ఆవుల అశోక్, ఆలేటి శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కుకుట్ల ఇస్తారి, జూపల్లి నాగేష్, సాప బిక్షపతి, పాల్గొన్నారు.

## శ్రీ ముత్యాలమ్మ తల్లిని బొడ్రాయి నాభి శిలను దర్శించుకున్న ఎమ్మెల్యే కుంభం



**యాదాద్రి ఆగస్టు03:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం అరూరు గ్రామం పంచాయతీ మధిర అప్పారెడ్డిపల్లి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ తల్లి, బొడ్రాయి నాభి శిలను దర్శించుకున్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,మండల నాయకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా పోచమ్మతల్లి బోనాల పండుగ



**యాదాద్రి ఆగస్టు03:** రాష్ట్రంలో ప్రతి గ్రామంలో గ్రామ దేవతలను అత్యంత వైభవంగా కొలిచే శ్రావణ మాసంలో తుర్కపల్లి మండల కేంద్రంలో ఆదివారం పోచమ్మ తల్లి బోనాల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని అన్నీ కులాల వారు గ్రామ దేవతల పండుగల్లో భాగంగా మొట్టమొదట పెద్దమ్మ తల్లికి బోనాలను సమర్పించడం ఆనవాయితీ,అందులో భాగంగా శనివారం పెద్దమ్మ తల్లికి బోనం సమర్పించారు.కాగా ఆదివారం గ్రామ మహిళలు పెద్ద ఎత్తున డప్పు చప్పుళ్ళు, వాయిద్యాలతో పోచమ్మ అమ్మవారికి బోనాలను సమర్పించి మొక్కలను తీర్చుకు న్నారు.ఈ బోనాల పండుగలో గ్రామ పెద్దలు,మాజీ ప్రజాప్రతి నిధులు, గ్రామ యువకులు,పండుగ నిర్వాహకులు,పాల్గొన్నారు.



# 7న పెన్నహెూబిలం దేవస్థానంలో వేలం పాటలు



**ఉరవకొండ ఆగస్టు 03:-** సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పెన్నహెూబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఈ నెల 7వ తేదీన తలనీలాలు, కొబ్బరి చిప్పలు సేకరించు కొను హక్కు,టెంకాయలు అమ్ముకొనుటకు పాత్ర సామానులు,కలగలపు బియ్యము బేడలు కోసం బహిరంగ వేలాలు నిర్వహిస్తున్నట్లు దేవస్థాన సీనియర్ ఈవో సాకే రమేష్ బాబు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి ఉండి,వేలంపాటలో పాల్గొనేవారు ముందుగా ధరావత్తు డిపాజిట్ చెల్లించి పాల్గొనాలని రమేష్ తెలిపారు. వేలంలో హెచ్చు ధర పలికిన వారు టెండర్ దక్కించుకుంటారని ఈవో తెలిపారు

# డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాలుర వసతి గృహంలో మిగిలిన సీట్లు భర్తీ

### - ప్రిన్సిపల్ పులి రామకృష్ణ



**రామాపురం ఆగస్టు 03:-**రామాపురం మండలం,గంగినేరు క్రాస్ వద్ద వున్న డా.బి. ఆర్. అంబేద్కర్ బాలుర వసతి గృహం విద్యాలయంలో 2025-26 సంవత్స రానికి మిగిలిన వున్న సీట్లు భర్తీకి ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ పులి రామకృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ ఎస్పీ,బి.సి విభాగానికి చెందిన ఇంటర్ బైపిసి ఎంపీసి 120 సీట్లు ఐదో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు సీట్లు మిగిలి ఉన్నయని,వీటిని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు ఆగష్టు 8వ తేది విద్యార్థుల ఆధార్, కులధ్రువీకరణ పత్రం,చరవానీ సంఖ్యతో నేరుగా కళాశాలకు వచ్చి సంప్రదించాలని కోరారు.

# పాఠశాలకు క్రీడా వస్తువులు అందజేసిన రోటరీ క్లబ్




**నంద్యాల ఆగస్టు 03:**నంద్యాల మిడ్ టౌన్ రోటరీ క్లబ్ అధ్యక్షులు కేశవమూర్తి , కార్యదర్శి వెంకటేశ్వర్లు ఆధ్వర్యం లో ఆదర్శ ప్రాథమిక పాఠశాల మసీదుపురం (మహానంది మండలం) ప్రధానోపాధ్యాయులు జాకీర్ హుస్సేన్ కు విద్యార్థుల క్రీడలకు ఉపకరించే సామాగ్రిని అందజేయడం జరిగింది.... నంద్యాల పట్టణంలోని రోటరీ పాఠశాలలో ఆదివారం నిర్వహించిన ముఖ్యఅతిథిగా రోటరీ క్లబ్ మాజీ గవర్నర్ చిన్నపురెడ్డి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యా వికాసానికి తమ క్లబ్ సభ్యులు ముందుకు రావడం సంతోషదాయకం అన్నారు. రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు డివి సుబ్బయ్య, కాల్వ నాగరాజు ,ప్రసాద్, రమేష్, శేషఫణి, అన్నెం శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ కర్నూలు జిల్లా కార్యదర్శిగా ఉసేనప్ప యాదవ్......



**ఆదోని ఆగస్టు 03:**ఆదోని భారతీయ జనతా పార్టీ కర్నూలు జిల్లా కార్యదర్శిగా నన్ను నియమించినందుకు, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు. పివిఎన్ మాధవ్ కి, కర్నూలు జిల్లా ఇంచార్జి అంకల్ రెడ్డి కి, నాపై నమ్మకం ఉంచి నన్ను జిల్లా కార్యదర్శిగా నియమించిన కర్నూలు జిల్లా బిజెపి అధ్యక్షులు అక్కమ్మతోట రామకృష్ణ పరమహంస కి మరియు ఆదోని ఎమ్మెల్యే పివి పార్థసారథి కి మరియు నియోజకవర్గ బిజెపి నాయకులకు నా యొక్క హృదయపూర్వక ధన్యవాదములు అని మీడియా ముఖంగా. ఉసేనప్ప యాదవ్ తెలిపారు.

# సమస్యను పరిష్కరించిన టి.డి.పి నాయకులు:జె.సి.అభిమానులు.



**యాడికి ఆగస్టు 03:-**యాడికి మండలం సుపరిపాలనలో తొలి అడుగు పర్యటన లో యాడికి లాలప్ప కాలనీలో వచ్చిన స్పీడ్ బ్రేకర్ల సమస్యలను పరిష్కారం చేసిన జె.సి.అభిమానులు మరియు టిడిపి నాయకులు..గత సోమవారం సుపరి పాలనలో తొలి అడుగులో భాగంగా లాలెప్ప కాలనీలో టిడిపి నాయకులు మరియు జె.సి.అభిమానులు పర్యటించినప్పుడు ఆకాలనీలో కొద్దిమంది స్పీడ్ బ్రేకర్ల సమస్య ఉందని ఎదురెదురు సందులో ఉన్న పిల్లలు వచ్చినప్పుడు వెహికల్స్ నుంచి మోటార్ వాహనాల నుండి సమస్యలు ఎదురవుతున్నాయని,యాక్సిడెంట్లు అవుతున్నాయని కాబట్టి ఆ కాలనీలో మూడు చోట్ల స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కోరగా,తక్షణమే స్పందించిన జె.సి.అభిమాని విశ్వం మన ఎమ్మెల్యే జె.సి.అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు మూడు చోట్ల స్పీడ్ బ్రేకర్లను వేయించడం జరిగినది..దీనిపట్ల కాలనీవాసులు శ్రీధర్,కిషోర్,గురు,విజయ్,నాగేంద్ర,కుండా లక్ష్మి నారాయణ, మధు,శివ హర్షం వ్యక్తం చేస్తూ,ఎన్నో సార్లు అధికారులకు అర్జీలు ఇచ్చినా సమస్య తీరలేదని, సమస్యను చెప్పిన వారంలోపే తీర్చిన జె.సి. అభిమానులకు,టీ.డీ.పీ.నాయకులకు కృతజ్ఞ తలు తెలియజేశారు..అలాగే ఆ కాలనీలో ఉన్న కాలువను శుభ్రం చేసి,చిన్న చిన్న సమస్య లను పరిష్కరించడం జరిగింది. టౌన్ ప్రెసిడెంట్ వెలిగండ్ల ఆదినారాయణ, బీ.సీ.సెల్ మండల కన్వీనర్ తిరంపురం నీలకంఠ,రామచంద్ర, సుభాన్,గుండా నారాయణస్వామి, వెంకట స్వామి,గన్నే రమేష్, పోలా రామాంజినేయులు,క్లస్టర్ ఇంచార్జ్ మాయకుంట్ల నారాయణస్వామి,పూల తోట రవి, రహమతుల్లా, చాంద్ బాషా,తిరుమలేష్,శివ,చందు,కరీం,మేకల రామాంజి,రమణ,లల్లూ,గిల్లి పాల్గొన్నారు.

# హలో ముదిరాజ్ చలో హైదరాబాద్

- ముదిరాజులను బిసి-డి నుండి "ఏ"లోకి మార్చాల్సిందే..!
- ఈనెల 12న టీఎంపిఎస్ ఆవిర్భావ సభ
- పిలుపునిచ్చిన తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి అధికార ప్రతినిధి శ్రీధర్ వర్మ, నియోజకవర్గ ఇంచార్జ్ అశోక్
- నీల మధు చేతుల మీదుగా పోస్టర్స్ ఆవిష్కరణ
- అవసరమైతే బీసీ కులాలను కలుపుకొని పోరాడాలి... నీలం మధు



**షాద్ నగర్,ఆగస్టు 03:**రాష్ట్ర జనాభాలో అత్యధికంగా ఉన్న ముదిరాజ్ కులస్తులను బిసి-డి నుండి బీసీఏ గ్రూపులోకి మార్చాల్సిన అవసరం ఉంది అని పలువురు ముదిరాజ్ సంఘం నేతలు అభిప్రాయపడ్డారు. ఆదివారం ఈ మేరకు తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి అధికార ప్రతినిధి శ్రీధర్ వర్మ ముదిరాజ్, షాద్ నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ మంగ అశోక్ ముదిరాజ్ ల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున హైదరాబాద్ తరలివెళ్లి నీలం మదు తన క్యాంప్ ఆఫీసులో టీఎంపీఎస్ పోస్టర్లను ఆవిష్కరింప చేయడం జరిగినదని తెలిపారు. సందర్భంగా తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి సభ్యులకు కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ ఎంపీ నీలం మధు కండువా వేసి ఆహ్వానించారు. ఆర్థిక, సామాజిక, విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో ముదిరాజులు ముందుండాలని ఆయన పిలుపునిచ్చారు. అవసరమైతే బీసీ కులాలను కలుపుకొని పోరాడాలని అన్నారు. సందర్భంగా శ్రీధర్ వర్మ ముదిరాజ్ మాట్లాడుతూ.. తెలంగాణలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నీలం మధు అని, నిరంతరం సమస్యలపై పోరాడుతూ అలుపెరుగని యోధుడిగా ప్రతి ఒక్కరికి దిక్సూచిగా నిలిచారని కొనియాడారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో ప్రతి ఒక్కరు ప్రభుత్వానికి అండగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంసెన్సీ కోశాధికారి కొండే యాదయ్య, సభ్యులు పిట్టల అంజయ్య ముదిరాజ్, లీగల్ అడ్వైజర్స్ మానపాటి ప్రదీప్ కుమార్ ముదిరాజ్, కూతలి వేణుగోపాల్ వీరితోపాటు నారబోయిన శ్రీనివాస్, మహేష్, రంజిత్, కే శేఖర్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.




# నిస్వార్థ నాయకుడికి ఘనమైన నివాళి



**తొండూరు ఆగస్టు 03:-** స్థానిక పార్టీ కార్యాలయంలో సిపిఐ పులివెందుల ఏరియా సమితి ఆధ్వర్యంలో కడప తొలి ఎంపి నాలుగు సార్లు కడప ఎంపీగా,ఒకసారి పట్టబద్రుల ఎమ్మెల్సీగా,కడప ఎయిర్ పోర్ట్,ఆకాశవాణి, మైలవరం డ్యాం,జిల్లా కేంద్ర గ్రంథాలయం,ఎర్రగుంట్ల సిమెంట్ కర్మాగారాల,స్థాపనకు కృషి చేసిన మహనీయుడు కామ్రేడ్ ఈశ్వర్ రెడ్డి గారి 39 వ వర్థంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకటరాములు మాట్లాడుతూ ప్రజలే ధ్యాసగా అభివృద్దే శ్వాసగా నమ్ముకున్న సిద్ధాంతాలతో కడవరకు ఆదర్శ కమ్యూనిస్టుగా శ్రమజీవులు అభ్యున్నతికై జీవితాన్ని ధారపోసిన మహా మనిషి,ప్రజా గొంతుకగా నిలిచిన కమ్యూనిస్టు నాయకుడు ప్రజాసేవకై తపించిన హృదయం ప్రజోద్యమాల్లో ప్రజ్వరిల్లిన తేజం మహెూన్నత వ్యక్తిత్వ శిఖరం కామ్రేడ్ ఎద్దుల ఈశ్వర్ రెడ్డి అని స్వాతంత్ర సంగ్రామంలో పాల్గొని జైలు శిక్ష అనుభవించి పార్టీలో క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా నాయకునిగా ప్రజాభిమానం చొరగొని ప్రజాసేవే జీవిత లక్ష్యంగా 600 ఎకరాల సొంత భూమిని పేద ప్రజలకు పంచి ప్రజాపక్షపాతిగా పేరుగాంచిన ఈశ్వర్ రెడ్డి గారి పేరును గండికోట రిజర్వాయర్ కు అప్పటికి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో పెట్టడం జరిగింది జీతాన్ని సైతం పార్టీ అభివృద్ధికి అందించిన త్యాగశీలి జీవితం నేటి రాజకీయ నాయకులకు యువతకు ఆదర్శమని తెలియజేశారు కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు బుర్రి ఈశ్వరయ్య,సింహాద్రిపురం మండల కార్యదర్శి అమీర్ భాష,తొండూరు మండల నాయకులు విజయకుమార్, అంకన్న,అనిల్,వినయ్,సురేష్,భాష తదితరులు పాల్గొన్నారు

### శక్తి యాప్ సేవలు వినియోగించుకుని

# పోలీసు భద్రత పొందండి



**కడప ఆగస్టు 03:-**జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు శిల్పారామం సందర్శకులకు 'శక్తి' యాప్ గురించి అవగాహన కల్పించిన రిమ్స్ పి.ఎస్ ఎస్.ఐ సుభాష్ చంద్రబోస్ శక్తి యాప్ మహిళలు, బాలికల రక్షణకు ఆపద సమయంలో ఎంతగానో ఉపయోగ పడుతుందనిరిమ్స్ పి.ఎస్ ఎస్.ఐ సుభాష్ చంద్రబోస్ పేర్కొన్నారు. శక్తి యాప్ ఆవశ్యకత, ప్రాధాన్యత గురించి ఆదివారం సాయంత్రం కడప నగర శివార్ల లోని శిల్పారామం సందర్శకులకు 'రిమ్స్ పి.ఎస్ ఎస్.ఐ సుభాష్ చంద్రబోస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రత. రక్షణ కొరకు అందుబాటులోకి తీసుకువచ్చిన 'శక్తి' యాప్ ఉపయోగం, సేవలు, నిక్షిప్తం, రిజిస్ట్రేషన్ గురించి జిల్లాలో ప్రతి మహిళ, బాలికలకు, విద్యార్థులకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా రిమ్స్ పి.ఎస్ ఎస్.ఐ సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ ఆపద సమయంలో మహిళలు బాలికల కు ఈ శక్తి యాప్ ఎంతగానో ఉపయోగ పడుతుందని ప్రతి మహిళ విద్యార్థులు బాలికలు సెల్ఫోన్లో ప్లే స్టోర్ నందు ఈ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని వ్యక్తిగత వివరాలు ఫోన్ నెంబర్లతో రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి సూచించారు. ఎస్.ఓ.ఎస్ బటన్, డయల్ 112 నెంబర్ ద్వారా ఫిర్యాదు చేయగా పది నిమిషాల్లో మీ చెంతకు సంబంధిత పోలీస్ అధికారులు చేరుకొని మీయొక్క సమస్యను ,ఆపదను పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతామని తెలిపారు. మహిళలు , చిన్నారులపై జరిగే నేరాలు, సైబర్ మోసాల పై డయల్ 112, చైల్డ్ లైన్ 1098, గృహ హింస 181, మహిళ వేధింపులు 1091,సైబర్ టోల్ ఫ్రి 1930, సైబర్ మిత్ర, సంబంధిత పోలీసు వారికి తక్షణమే సంప్రదించి పోలీసు వారు అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని రిమ్స్ పి.ఎస్ ఎస్.ఐ సుభాష్ చంద్రబోస్ సూచించారు.

# కుమ్మర్లు రాజకీయాల్లోకి రావాలి

- శాలివాహన కుమ్మరి సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్



**యాదాద్రి ఆగస్టు 03:-** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం ఆదివారం రోజు కుమ్మరి సంఘం మోత్కూరు మండల అడహాక్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కుమ్మరి సంఘం కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ శాలివాహన కుమ్మర్లు రాజకీయాల్లోకి రావాలని మన తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు ఒక్క ఎమ్మెల్యే గానీ , ఒక్క ఎంపీ గాని లేరని మన శాలివాహన కుమ్మర్లు ముందుకు రావాలని చట్టసభల్లో మన వాణి వినిపించాలని మన హక్కుల సాధనకు నిరంతరం కృషి చేయాలని అన్నారు. ఆదివారం మోత్కూరు మండల కేంద్రంలోని పోతాయిగడ్డలో మోత్కూరు మండల కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ కో కన్వీనర్ ఓరుగంటి గోపాల్ యాదాద్రి భువనగిరి జిల్లా సభ్యులు తాడూరి ఆంజనేయులు డీసీఎం, చిన్నగారి బలరాం, చిన్నగారి కృష్ణ, గుమ్మిడేల్లి భాస్కర్ సమక్షంలో కన్వీనర్గా మారుపాక బిక్షపతి మరియు కో కన్వీనర్గా నరుకుడు బిందెల శ్రీనివాస్ తో పాటు సభ్యులుగా నేర్లకంటి మస్యగిరి, నిలుగొండ కృష్ణ, మారుపాక పవన్ కుమార్,చేతరాజు వీరస్వామి, చంద్రయ్య చంద్రయ్య, మారుపాక శేఖర్ లను అన్ని గ్రామాల కుమ్మర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మోత్కూరు అడహక్ కమిటీ కన్వీనర్ మారుపాక బిక్షపతి మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు సంఘాన్ని బలోపేతం చేస్తానికి నా వంతు కృషి తప్పకుండా చేస్తానని అన్నారు. ఈ కమిటీకి హాజరైనవారిలో శాతరాశి వీరస్వామి, నిలిగొండ అశోక్ నిలిగొండ కృష్ణ, శాతరాశి అంజయ్య, నిడిగొండ కృష్ణ, శాతరాశి చంద్రయ్య, నేర్లకంటి మచ్చ గిరి, మారుపాక వెంకటేష్, పోలేపల్లి అంజయ్య, నిలిగొండ అశోక్ మరియు మోత్కూరు మండల కన్వీనర్ మారుపాక బిక్షపతి, రామన్నపేట కన్వీనర్ బొడ్డుపల్లి సైదులు, ఆత్మకూరు(ఎం)మండలం కొత్తపల్లి గోవర్ధన్,ఈ సమావేశానికి మోత్కూరు మండల పరిధిలోని గ్రామాల కుమ్మర్లు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## తేజస్వి యాదవ్‌కు ఎన్నికల కమిషన్ నోటీసు



**న్యూఢిల్లీ:** బిహార్ ఎన్నికల జాబితా నుంచి తన పేరు తొలగించారంటూ ప్రకటించిన ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్‌కు ఎన్నికల కమిషన్ ఆదివారంనాడు నోటీసు జారీ చేసింది. తేజస్వి తన వాదనను నిరూపించుకోవాలని ఆ నోటీసులో కోరింది. శనివారంనాడు మీడియా సమావేశంలో ఆర్జేడీ నేత చూపించిన ఓటర్ ఐడీ అధికారికంగా జారీ చేసినది కాదని తెలిపింది.ఓటరు లిస్ట్‌లో తన పేరు చేర్చలేదని యాదవ్ చేసిన ఆరోపణలను ఈసీ తోసిపుచ్చింది. నిజానికి ఆయన పేరు సీరియల్ నెంబర్ 416లో పోలింగ్ స్టేషన్ 204లో ఉందని తెలిపింది. పోలింగ్ బూత్ పాట్నాలోని బిహార్ యానిమల్ సైన్సెస్ యూనివర్శిటీ లైబ్రరీలో ఉందని, నెంబర్0456228 అని పేర్కొంది.కాగా, పాట్నా జిల్లా అడ్మినిస్ట్రేషన్ ఆదివారంనాడు రాసిన లేఖను కూడా ఈసీ ప్రస్తావించింది. ప్రెస్ కాన్ఫరెన్స్‌లో తేజస్వి చూపించిన ఓటర్ ఐడీ 916120పై ప్రాథమిక విచారణ జరుపగా అది అధికారికంగా జారీ చేసిన కార్డు కాదని అధికారులు అభిప్రాయపడినట్టు తెలిపింది. ఆ దృష్ట్యా తేజస్వి మీడియా సమావేశంలో చూపించిన ఐడీ కార్డు, ఒరిజినల్ కార్డుతో సహా వివరాలు అందజేయాలని, తద్వారా విచారణ నిర్వహిస్తామని ఈసీ ఆ నోటీసులో పేర్కొంది. కాగా, ఈ వివాదానికి సంబంధించి తేజస్విపై బీజేపీ విమర్శలు గుప్పించింది. రెండు ఓటర్ల కార్డులు కలిగి ఉండటం ద్వారా తేజస్వి నేరానికి పాల్పడ్డారని ఆరోపించింది. 2020 పోల్ అఫిడవిటిట్‌లో తేజస్వి చూపించిన ఓటర్ ఐడీ, శనివారంనాడు చూపించిన ఓటర్ ఐడీ ఒకటి కాదని బీజేపీ జాతీయ ప్రతినిధి సంబిత్ పాత్ర మీడియాకు తెలిపారు.

## 4న ఆటోలు బంద్ ఆటో డ్రైవర్ల ఆత్మహత్యలు ప్రభుత్వ హత్యలే




**హిమాయత్‌నగర్, ఆగస్టు 3 :** ఆటో డ్రైవర్ల ఆత్మహత్యలు ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలేనని తెలంగాణ ఆటో డ్రైవర్స్ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ మహ్మద్ అమానుల్లాఖాన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజాహిద్ హష్మి అన్నారు. ఉచిత బస్సు ప్రయాణంకు బదులు సంపూర్ణ మద్యపాన నిషేదం విధించడంతో పాటు ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల14న ఒక రోజు జరిగే ఆటో బంద్‌లో ఆటో డ్రైవర్లు అధిక సంఖ్యల్లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.ఆదివారం హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం అనాలోచితంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిం చడం వల్ల ఆటో డ్రైవర్లు ఉపాధి కోల్పోయి వారి కుటుంబాలను పోషించులేక ఆత్మ హత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఆటో డ్రైవర్లకు జీవన భృతి ఇవ్వడంతో పాటు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రోడ్డు ప్రమాదాలు, హత్యలు, నేరాలు, మహిళలు, యువతులపై వేధింపులు, దాడులు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. కొందరు డీలర్లు, ఆటో ఫైనాన్షియర్లు కుమ్మకై కొత్త ఆటోలను అధిక ధరలకు విక్రయిస్తున్నారని, ఆటో బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడే వారిపై పి.డి.యాక్ట్ చట్టం కింద కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలన్నారు. ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఏడాదికి రూ.12000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆటో జేఏసీ నేతలు మహ్మద్ లతీఫ్, షరీఫ్, యాహియా, సలీం, షేక్ అమీర్ పాల్గొన్నారు.

## కుమార్తె, ఇద్దరు అబ్బాయిలతో కలిసి భర్తను హత్య చేసిన భార్య



**గౌహతి:** ఒక మహిళ, ఆమె కుమార్తెకు ఇద్దరు అబ్బాయిలతో సంబంధం ఉన్నది. ఈ నేపథ్యంలో వారంతా కలిసి మహిళ భర్తను హత్య చేశారు. గుండెపోటు వల్ల చనిపో యినట్లు నమ్మించేందుకు ప్రయత్నించారు. అయితే మృతదేహం పై గాయాలు ఉండటంతో హత్యగా నిర్ధారణ అయ్యింది. అస్సాంలోని దిబ్రుగఢ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. జూలై 25న లాహౌన్ గావ్‌లోని బోర్బరువా ప్రాంతానికి చెందిన ఉత్తమ్ గొగోయ్ గుండెపోటుతో మరణించినట్లు అతడి సోదరుడికి సమాచారం అందింది. దీంతో అతడు వెంటనే ఆ ఇంటికి వెళ్లాడు.కాగా, మరణించిన ఉత్తమ్ చెవిపై గాయం ఉండటాన్ని సోదరుడు గమనించాడు. గుండెపోటుతో చనిపోతే చెవి ఎలా తెగుతుందని ప్రశ్నించాడు. అయితే తమ ఇంట్లో దోపిడీ జరిగిందని, దొంగల దాడిలో ఉత్తమ్ మరణించినట్లు అతడి భార్య బాబీ సోనోవాల్, కూతురు మాటమార్చారు. దీంతో అనుమానించిన మృతుడి సోదరుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.మరోవైపు పోలీసులు ఆ ఇంటికి చేరుకున్నారు. ఉత్తమ్ మృతదేహానికి పోస్ట్‌మార్టం నిర్వహించారు. దాడి వల్ల అతడు మరణించినట్లు రిపోర్ట్‌లో తేలింది. ఈ నేపథ్యంలో మృతుడి భార్య బాబీ, 9వ తరగతి చదువుతున్న ఆమె కుమార్తెను అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు.కాగా, తన బాయ్ ఫ్రెండ్స్‌తో కలిసి తండ్రిని హత్య చేసినట్లు మృతుడి కుమార్తె పోలీసుల ముందు అంగీకరించింది. ఈ నేపథ్యంలో ఇద్దరు అబ్బాయిలను కూడా అదుపులోకి తీసుకున్నారు. కుమార్తెతో పాటు ఆమె తల్లి బాబీతో కూడా ఆ అబ్బాయిలకు సంబంధం ఉన్నట్లు పోలీసులు తెలుసుకున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారి వెల్లడించారు.

## పోలీస్ అధికారి ఇంట్లోకి వరద నీరు.



**లక్నో:** పోలీస్ అధికారి ఇంట్లోకి వరద నీరు ప్రవేశించింది. దీంతో చేసేదేమీ లేక ఆ నీటిలో పవిత్ర స్నానమాచరించారు. అలాగే పూజలు చేసి గంగా హారతి ఇచ్చారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది బీజేపీ పాలిత ఉత్తరప్రదేశ్‌లో ఈ సంఘటన జరిగింది. భారీ వర్షాలకు ప్రయాగ్‌రాజ్‌లోని గంగా, యమున నదులు పొంగి ప్రవహించాయి. దీంతో అనేక లోతట్టు ప్రాంతాలు మునిగిపోయాయి. పలు ఇళ్లను వరద నీరు ముంచెత్తింది.కాగా, సబ్ ఇన్‌స్పెక్టర్ చంద్రదీప్ నిషాద్ ఇంట్లోకి కూడా వరద నీరు ప్రవేశించింది. దీంతో ఆయన వినూత్నంగా స్పందించారు. తన ఇంటి వద్దకు వచ్చిన గంగా ప్రవాహానికి పూలు, పాలు అర్పించి పూజలు చేశారు. ఆ తర్వాత నడుం లోతున ఇంట్లోకి చేరిన నీటిలో పవిత్ర స్నానమాచరించారు. అలాగే గంగా హారతి ఇచ్చారు.మరోవైపు పోలీస్ అధికారి చంద్రదీప్ నిషాద్ ఈ వీడియో క్లిప్స్‌ను తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. దీంతో సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ నేపథ్యంలో నెటిజన్లు భిన్నంగా స్పందించారు. కొంతమంది ఆయన భక్తిని ప్రశంసించగా, మరికొందరు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వంపై మండిపడ్డారు. 'ఈ గంగా తల్లి ఒక పేద వ్యక్తి ఇంటికి వస్తే మొత్తం ఇంటిని నాశనం చేస్తుంది. ఇది చాలా బాధాకరం' అని ఒకరు వ్యాఖ్యానించారు. 'ఇలాంటి నిస్సహాయత, అవినీతితో జీవించడాన్ని మన భారతీయులు నేర్చుకుంటారు. రాబోయే 5,000 సంవత్సరాలలో కూడా పరిస్థితి ఏమీ మారదు' అని మరొకరు విమర్శించారు.

## కృష్ణుడ్ని సీఎం ప్రార్థించినప్పుడల్లా భారీగా వర్షాలు వరదలపై బీజేపీ మంత్రి వ్యాఖ్యలు



**జైపూర్:** భారీ వర్షాలు, వరదల వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులపై బీజేపీ మంత్రి వింతగా వివరణ ఇచ్చారు. కృష్ణుడ్ని సీఎం ప్రార్థించినప్పుడల్లా భారీ వర్షాలు కురుస్తున్నాయని తెలిపారు. ఆ తర్వాత శాంతించాలని వరుణ దేవుడ్ని కోరుతున్నారని అన్నారు. దీంతో ఆ బీజేపీ మంత్రిపై విమర్శలు వెల్లువెత్తాయి. బీజేపీ పాలిత రాజస్థాన్‌లో ఈ సంఘటన జరిగింది. ఆ రాష్ట్రంలో భారీగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో బార్మర్ జిల్లాలోని బలోత్రా ప్రాంతం జలమయమైంది. పరిశ్రమల నుంచి వచ్చే కలుషిత నీరు కూడా ఇళ్లు, పొలాల్లోకి చేరుతుండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.కాగా, రాజస్థాన్ పరిశ్రమలు, వాణిజ్య శాఖ సహాయ మంత్రి కేకే విష్ణోయ్ శనివారం ఈ ప్రాంతాన్ని సందర్శించారు. దీంతో ప్రజలు ఎదుర్కొంటున్న వరద, కలుషిత నీటి కష్టాల గురించి మీడియా ఆయనను ప్రశ్నించింది. దీనికి ఆయన వింతగా సమాధానం ఇచ్చారు. 'బీజేపీ ప్రభుత్వం ఏర్పడినప్పుడు మనం మాట్లాడుతున్న బార్మర్–బలోత్రా జిల్లాలో ఇంద్రుడు చాలా ఉదారంగా ఉంటాడు. మన ముఖ్యమంత్రి భరత్‌పూర్‌లో శ్రీకృష్ణుడిని ప్రార్థించినప్పుడల్లా, ఇక్కడ భారీ వర్షాలు కురుస్తాయి. ప్రజలు తమ జీవితాలను కొనసాగిం చగలిగేలా వర్షాన్ని తగ్గించమని ముఖ్యమంత్రి ఇంద్రుడిని అభ్యర్థించాల్సి వస్తుంది' అని అన్నారు. మరోవైపు మంత్రి విష్ణోయ్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ మండిపడింది. మానవుల వల్ల జరిగే సంక్షోభానికి దేవుళ్లపై బాధ్యతను నెట్టడం హాస్యాస్పదమని కాంగ్రెస్ ఎమ్మెల్యే హరీష్ చౌదరి విమర్శించారు. అసలు సమస్యను పక్కదారి పట్టించడమే కాకుండా, ప్రభుత్వం దానిని పరిష్కరించలేదని, దేవుడికి ప్రార్థనలు మాత్రమే సహాయపడతాయని మంత్రి అనడం విడ్డూరంగా ఉందన్నారు.

## ఎన్నికల సంఘంపై తీవ్ర ఆరోపణలు చేసిన మాజీ కేంద్రమంత్రి చిదంబరం



**న్యూఢిల్లీ:** కేంద్ర ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ కేంద్ర మంత్రి పీ చిదంబరం తీవ్ర ఆరోపణలు చేశారు. బిహార్ ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియకు సంబంధించి ఆయన విమర్శలు గుప్పించారు. రాష్ట్రాల ఎన్నికల నిర్మాణం, ఓటరు సరళిని మార్చేందుకు ఈసీ ప్రయత్నిస్తోందని.. ఇది అధి కార దుర్వినియోగంగా ఆరోపించారు. దీన్ని రాజకీయంగా, చట్టబద్ధంగా వ్యతిరేకించాలన్నారు. బిహార్‌లో 65లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కునే కోల్పోయే ప్రమాదం ఉందని.. తమి ళనాడులో 6.5లక్షల మంది ఓటర్లు పెరుగడం ఆందోళనరమైన చర్యని, చట్టవిరుద్ధమని సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు.ప్రజలు శాశ్వతంగా వలస వచ్చారని చెప్పడం వలన కార్మికులను అవమానించడమేనని.. తమిళనాడు ప్రజలు ప్రతినిధులను ఎన్నుకునే హక్కులో ప్రత్యక్ష జోక్యమన్నారు. ఛత్‌పూజ వంటి పండుగల సమయాల్లో వసల కార్మికులు తమ సొంత రాష్ట్రానికి తిరిగి రాగలిగినప్పుడు అసెంబ్లీ ఎన్నికల సమయంలో తిరిగి రాలేరా? అన్న ప్రశ్నను ఆయన లేవనెత్తారు. చిదంబరం ఎన్నికల కమిషన్‌పై ఆరోపణలు చేస్తూ.. శాశ్వత, చట్టబద్ధమైన నివాసం ఉంటేనే ఏ వ్యక్తినైనా ఓటరు జాబితాలో చేర్చవచ్చ న్నారు. వలస కార్మికుల నివాసం బీహార్, వారి సొంత రాష్ట్రంలో ఉంటే, వారిని తమిళనాడులో ఓటర్లుగా ఎలా చేర్చగలరని ప్రశ్నించారు. ఎన్నికల కమిషన్ ఉద్దేశపూర్వకంగా రాష్ట్రాల ఎన్నికల గుర్తింపు, మోడల్‌ను మార్చడానికి ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. ఈ మొత్తం అంశంపై ప్రతిపక్షం పార్లమెంటులో నిరసన తెలుపుతోందని.. దానిపై చర్చకు డిమాండ్ చేస్తోందన్నారు. ఎన్నికల కమిషన్ ఈ ప్రవర్తన ప్రజాస్వామ్యానికి ముప్పు అని దీన్ని విస్మరించ లేమన్నారు. రాజకీయంగా, చట్టపరమైన రంగాల్లో పోరాడాలని ఆయన దీనిని విస్మరించలేము. ఈ పోరాటం రాజకీయంగా, చట్టపరంగా పోరాడాలన్నారు. ప్రతి భారతదేశ పౌరుడికి శాశ్వత నివాసం ఉన్న ఏ రాష్ట్రంలోనైనా నివసించడానికి, పని చేయడానికి హక్కు ఉందని, స్పష్టంగా సరైందేనన్నారు. బీహార్ ప్రస్తుత ఓటర్ల జాబితాలో పేర్లు ఉన్న లక్షల మంది వ్యక్తులు రాష్ట్రం నుంచి శాశ్వతంగా వలస వెళ్లారని, కావున వారిని మినహాయించాలని ఈసీ ఎలా నిర్ణయానికి వచ్చింది అని ప్రశ్నించారు. ఒక వ్యక్తి ఒక రాష్ట్రం నుంచి శాశ్వతంగా వలస వెళ్లారనే నిర్ధారణకు రాక ముందే, ప్రతి కేసుపై సమగ్ర విచారణ నిర్వహించకూడదా? ఓటుహక్కు తొలగింపు అనేది తీవ్రమైన సమస్యని.. అందుకే సుప్రీంకోర్టు ఆయా పిటిషన్లను విచారిస్తోందన్నారు. చిదంబరం సోషల్ మీడియా పోస్ట్‌ను తమిళనాడు సీఎం కార్యాలయాన్ని ట్యాగ్ చేశారు. అయతే, తమిళనాడు ఓటరు జాబితాలో వలస కార్మికులను చేర్చడంపై అధికార డీఎంకేతో పాటు ప్రాంతీయ పార్టీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

## ప్రియుడితో కలిసి భర్తను చంపిన మహిళ



**న్యూఢిల్లీ:** ఒక మహిళ తన ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసింది. మృతదేహాన్ని కాలువలో పడేశారు. ఆ తర్వాత భర్త కనిపించడంలేదని పోలీసులకు ఫిర్యాదు చేసింది. అయితే ఏడాది తర్వాత అసలు విషయం బయటపడింది. దేశ రాజధాని ఢిల్లీలోని అలీపూర్‌లో నివసించే 42 ఏళ్ల ప్రీతమ్ ప్రకాష్ నేరస్తుడు. అతడిపై పదికి పైగా కేసులు నమోదయ్యాయి. 34 ఏళ్ల సోనియాను 20 సంవత్సరాల కిందట ప్రేమ వివాహం చేసుకున్నాడు. 16 ఏళ్ల కుమారుడితోపాటు ఇద్దరు కుమార్తెలు వారికి ఉన్నారు.కాగా, నాలుగు కేసుల్లో నేరస్తుడు, క్యాబ్ డ్రైవర్ అయిన 28 ఏళ్ల రోహిత్‌తో సోనియాకు వివాహేతర సంబంధం ఏర్పడింది. ఈ నేపథ్యంలో భర్త వేధింపులు, అతడి నేర ప్రవర్తన భరించలేక హత్య చేయాలని వారిద్దరూ ప్లాన్ వేశారు. 2024 జూలై 5న హర్యానాలోని సోనిపట్‌లో సోదరి ఇంట్లో ఉన్న సోనియాను ఢిల్లీకి తెచ్చేందుకు ప్రీతమ్ అక్కడకు వెళ్లాడు. ఈ సందర్భంగా వారిద్దరి మధ్య గొడవ జరుగడంతో అక్కడి నుంచి వెళ్లిపోయాడు. ఈ నేపథ్యంలో తన భర్తను హత్య చేయాలని సోదరి మరిది విజయ్‌కు రూ.50,000 ఇచ్చింది.మరోవైపు కొంతసేపటి తర్వాత ప్రీతమ్ మళ్లీ అక్కడకు వచ్చాడు. తనతో రావాలని భార్యను బతిమాలాడు. దీంతో సోదరి ఇంట్లో ఉండమని చెప్పింది. ఆ రాత్రి టెర్రస్‌పై సోనియా నిద్రించింది. ఇంట్లో నిద్రించిన ప్రీతమ్‌ను విజయ్ హత్య చేశాడు. సమీపంలోని కాలువలో మృతదేహాన్ని పడేశాడు. ఈ వీడియోను సోనియాకు పంపాడు. ఆ తర్వాత దానిని డిలీట్ చేశాడు.కాగా, ప్రీతమ్ హత్య తర్వాత సోనియా ఢిల్లీ చేరుకున్నది. 2024 జూలై 20న భర్త కనిపించడంలేదని పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అయితే అతడి గురించి ఏమీ తెలియలేదు. కొన్ని రోజుల తర్వాత ప్రీతమ్ ఆటోను రూ.4.5 లక్షలకు సోనియా అమ్మేసింది. అలాగే భర్త మొబైల్ ఫోన్‌ను ప్రియుడు రోహిత్‌కు ఇచ్చింది. అయితే కొంతకాలం పాటు అతడు దానిని వినియోగించలేదు.మరోవైపు కాలువలో గుర్తు తెలియని మృతదేహాన్ని హర్యానా పోలీసులు గుర్తించారు. అయితే అది ఎవరితో అన్నది తెలియలేదు. ఇటీవల ప్రీతమ్ మొబైల్ ఫోన్‌ను సోనిపట్‌లో వినియోగిస్తున్నట్లు తాజాగా ఢిల్లీ పోలీసులు గుర్తించారు. దీంతో ట్రేస్ చేసి రోహిత్‌ను అరెస్ట్ చేశారు.కాగా, తనతో వివాహేతర సంబంధం వల్ల భర్త ప్రీతమ్‌ను సోనియా హత్య చేయించిందని రోహిత్ తెలిపాడు. దీని కోసం విజయ్‌కు ఆమె డబ్బులు ఇచ్చిందని చెప్పాడు. దీంతో సోనియాను పోలీసులు అరెస్ట్ చేశారు. పరారీలో ఉన్న విజయ్ కోసం వెతుకుతున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. హత్య జరిగిన ఏడాది తర్వాత ఈ కేసును చేధించినట్లు వెల్లడించారు.

## తదుపరి ఉపరాష్ట్రపతి ఎవరనే ప్రశ్నకు శశిథరూర్ ఏంచెప్పారంటే



**న్యూఢిల్లీ:** పహల్గాం ఉగ్రదాడిని ప్రపంచదేశాల్లో ఎండగట్టేందుకు అఖిల పక్ష ప్రతినిధి బృందాన్ని పంపాలని మోదీ ప్రభుత్వం అనుకున్నప్పుడు శశిథరూర్‌ను కేంద్రం ఎంపిక చేసింది. పార్టీని సంప్రదించకుండా శశిథరూర్‌ను ఎంపిక చేయడంపై కాంగ్రెస్ అభ్యంతరం వ్యక్తం చేసింది.జగదీప్ ధన్‌ఖడ్ ఇటీవల రాజీనామా చేయడంతో ఉప రాష్ట్రపతి ఎన్నిక అనివార్యమైంది. ఇందుకు సంబంధించిన షెడ్యూల్ ఇటీవల విడుదలైంది. దీంతో తదుపరి ఉప రాష్ట్రపతి ఎవరవుతునారనే ఆసక్తి కరమైన చర్చ జరుగుతోంది. పలువురి పేర్లు సైతం వినపడుతున్నాయి. సంఖ్యా పరంగా బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే నామినేటెడ్ అభ్యర్థికే విజయావకాశాలు బలంగా ఉన్నాయని, అయితే ఈ ప్రక్రియలో విపక్షాలను అధికార పార్టీ సంప్రదించే అవకాశాలు ఉండొచ్చని వినిపిస్తోంది.దీనిపై కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్‌ను మీడియా ఆదివారంనాడు ప్రశ్నించినప్పుడు ఫలితం అందరికీ తెలిసినదేనని, అధికార బీజేపీ సారథ్యంలోని ఎన్డీయేకే అనుకూలంగానే ఫలితం రావచ్చుని ఆయన సమాధానమిచ్చారు. 'అధికార పార్టీ నామినేట్ చేసిన వ్యక్తికే ఉప రాష్ట్రపతి పదవి దక్కుతుందని అందరికీ తెలిసిన విషయమే. సభ్యుల లెక్కలు మనకు తెలిసినవే' అని అన్నారు. విపక్షాలను సంప్రదించే అవకాశాలపై అడిగినప్పుడు, అదెవరు చెప్పగలరు? సంప్రదిస్తారనే ఆశిస్తున్నామని చెప్పారు.శశథరూర్ కాంగ్రెస్ పార్టీకి దూరమవుతూ బీజేపీకి దగ్గరవుతున్నారనే ప్రచారం కొద్దికాలంగా జరుగుతోంది. అందుకు బలంచేకూర్చే ఆసక్తికర పరిణామాలు కూడా చోటుచేసుకున్నాయి. పహల్గాం ఉగ్రదాడిని ప్రపంచదేశాల్లో ఎండగట్టేందుకు అఖిల పక్ష ప్రతినిధి బృందాన్ని పంపాలని మోదీ ప్రభుత్వం అనుకున్నప్పుడు శశిథరూర్‌ను కేంద్రం ఎంపిక చేసింది. పార్టీని సంప్రదించకుండా శశిథరూర్‌ను ఎంపిక చేయడంపై కాంగ్రెస్ అభ్యంతరం వ్యక్తం చేసింది. శశిథరూర్ సైతం యుఎస్ పర్యటనలోనూ, ఇతర దేశాల్లో పర్యటన జరిపిన సమయాల్లోనూ మోదీ సమర్థతను ప్రశంసించారు. మోదీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు శశిథరూర్ గ్లోబల్ డిప్లొమేట్‌గా, కాంగ్రెస్ సారథ్యంలోని యూపీఏ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశారు. అయితే, గత వారంలో ఆపరేషన్ సిందూర్‌పై పార్లమెంటులో చర్చ జరిగినప్పుడు కాంగ్రెస్ తరపు వక్తగా శశథరూర్‌ను పార్టీ దూరంగా ఉంచింది.కాగా, ఉపరాష్ట్రపతి ఎన్నిక రాష్ట్రపతి ఎన్నికలా ఉండదని, రాష్ట్రపతి ఎన్నిక ప్రక్రియలో రాష్ట్ర అసెంబ్లీలు కూడా పాల్గొంటాయని, ఉపరాష్ట్రపతిని మాత్రం కేవలం పార్లమెంటు సభ్యులే ఎన్నుకుంటారని శశిథరూర్ వివరించారు. సంఖ్యాపరంగా ఎన్డీయేకు గెలుపు అంచులోనే ఉందని, అయినప్పటికీ ఈ ప్రక్రియలో భాగంగా విపక్షాలను సంప్రదించే అవకాశాలు ఉండొచ్చని తాను ఆశిస్తున్నానని చెప్పారు.సెప్టెంబర్ 9న ఎన్నికఉపరాష్ట్రపతి ఎన్నిక సెప్టెంబర్ 9న జరుగనుంది. కాంగ్రెస్ సారథ్యంలోని విపక్షం ఉమ్మడి అభ్యర్థిని బరిలోకి దింపే అవకాశం ఉంది. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే సైతం ఉమ్మడి అభ్యర్థిని పోటీకి దింపనుంది. ఎన్నిక అనివార్యమైతే సెప్టెంబర్ 9వ తేదీ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ పోలింగ్ నిర్వహిస్తారు. అదే రోజు ఫలితాలు ప్రకటిస్తారు. రాజ్యసభ, లోక్‌సభ ఎంపీలు ఓటింగ్‌లో పాల్గొంటారు. రాజ్యసభ నామినేడెడ్ సభ్యులకు సైతం ఓటు వేసే అర్హత ఉంటుంది. ఆ ప్రకారం రాజ్యసభకు ఎన్నికైన 233 మంది, 12 మంది నామినేటెడ్ సభ్యులు, లోక్‌సభలోని 543 మంది సభ్యులు ఓటింగ్‌లో పాల్గొంటారు.

# బల్లికురవ గ్రానైట్ క్వారీలో ప్రమాదం ఆరుగురు మృతి

**బాపట్ల:** జిల్లాలోని బల్లికురవ సమీపంలోని ఓ గ్రానైట్ క్వారీలో ప్రమాదం చోటు చేసుకుంది. క్వారీ అంచు విరిగిపడి ఆరుగురు వ్యక్తులు మృతిచెందారు. మృతులను ఒడిశా వాసులుగా గుర్తించారు. ప్రమాద సమయంలో క్వారీలో 16మంది పనిచేస్తున్నట్లు సమాచారం. వెంటనే అప్రమత్తమైన అధికారులు క్వారీలో సహాయక చర్యలు చేపట్టారు. బల్లికురవ సమీపంలోని గ్రానైట్ క్వారీల్లో ప్రమాదాలు జరగటం సర్వసాధారణం అయిపోయింది. క్వారీల్లో ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్న అధికారులు మాత్రం చర్యలు తీసుకోవడంలో విఫలం అవుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ క్వారీ ప్రమాదాలపై ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఈ ఘటనపై విచారణ జరపాలి: సీఎం చంద్రబాబుబల్లికురవ క్వారీ ప్రమాద ఘటనపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేశారు. బాపట్ల జిల్లా బల్లికురవ క్వారీలో జరిగిన ప్రమాదంలో నలుగురు మృతి చెందడంతో పాటు మరి కొంత మంది కార్మికులు తీవ్రంగా గాయపడిన ఘటనపై సీఎం చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. క్వారీలో పనులు చేస్తున్న కార్మికులపై రాళ్లు పడటంతో ఆరుగురు కార్మికులు మృతి చెందారని అన్నారు. ప్రమాదంలో ఇంతమంది ప్రాణాలు కోల్పోవడంపై సీఎం చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంపై అధికారులతో సీఎం మాట్లాడారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని, ఈ ఘటనపై విచారణ జరపాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. ఈ ఘటన తీవ్రంగా కలచివేసింది: మంత్రి నారా లోకేష్ బాపట్ల జిల్లా బల్లికురవ సమీపంలోని ఓ గ్రానైట్ క్వారీలో బండరాళ్లు పడి ఆరుగురు కార్మికులు దుర్మరణం పాలవడం



తనను తీవ్రంగా కలచివేసిందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. ప్రమాదంలో రోజువారీ కూలీలు మృతిచెందడం బాధాకరమని అన్నారు. గాయపడిన వారికి అవసరమైన వైద్యసాయం అందించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని మంత్రి నారా లోకేష్ తెలియజేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి: మంత్రి కొలుసు పార్థసారథి బల్లికురవ క్వారీ ప్రమాదంపై జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొలుసు పార్థసారథి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని మంత్రి ఆదేశించారు. జిల్లా కలెక్టర్, ఎస్పీలతో ఫోన్ ద్వారా మాట్లాడారు. రెస్క్యూ చర్యలను వేగవంతం చేయాలని సూచించారు. బాధిత కుటుంబాలను ఏపీ ప్రభుత్వం పూర్తిగా ఆదుకుంటుందని మంత్రి పార్థసారథి హామీ ఇచ్చారు. ఈ దుర్ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలంటూ కలెక్టర్‌కు సూచించామని అన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి కొలుసు పార్థసారథి హెచ్చరించారు. క్వారీ ప్రమాదంపై మంత్రుల దిగ్భ్రాంతిబాపట్ల జిల్లాలో గ్రానైట్ క్వారీ ప్రమాదంపై మంత్రులు అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బల్లికురవ సమీపంలోని ఓ గ్రానైట్ క్వారీలో రాయిపడి ఆరుగురు కార్మికులు మృతి చెందడంపై మంత్రులు సత్యప్రసాద్, గొట్టిపాటి రవి కుమార్ విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు మంత్రులు సానుభూతి తెలిపారు. గాయపడిన కార్మికులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని అధికారులను మంత్రులు అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్ ఆదేశించారు. బాధ్యులపై కఠిన చర్యలు: మంత్రి కొల్లు రవీంద్ర..బల్లికురవ క్వారీ ప్రమాదంపై మంత్రి కొల్లు రవీంద్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనలో ఆరుగురు కార్మికులు మృతి చెందడం బాధాకరమని ఆవేదన చెందారు. మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించి, ప్రమాదంపై తక్షణమే విచారణ జరిపించాలని అధికారులకు ఆదేశించారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు.

# ఎల్వీ సుబ్రహ్మణ్యం వ్యాఖ్యలను ఖండించిన టీటీడీ చైర్మన్

**తిరుమల:** ఏఐ టెక్నాలజీని వినియోగించి భక్తులకు సులభతరంగా దర్శనం కల్పించడం సాధ్యం కాదంటూ మాజీ సీఎస్ ఎల్వీ సుబ్రహ్మ ణ్యం చేసిన వ్యాఖ్యలను టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు ఖండించారు. ఏఐ టెక్నాలజీపై అవగాహన లేకుండా ఎల్వీ సుబ్రహ్మణ్యం వ్యాఖ్యలు చేశారని విమర్శించారు. భక్తులకు సులభతరంగా దర్శనం కల్పించే అంశంపై



అధ్యయనం చేసేందుకు గూగుల్, టీసీఎస్ సంస్థలు ముందుకు వచ్చాయని చెప్పుకొచ్చారు. ఆదివారంతిరుపతిలో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు మీడియాతో మాట్లాడారు. ఈ సంస్థలు టీటీడీకి ఉచితంగా సేవలు అందిస్తున్నాయని బీఆర్ నాయుడు స్పష్టం చేశారు. దాతల సహాయంతో చేస్తున్న పనిని కూడా వృథా అనడాన్ని ఎల్వీ సుబ్రహ్మణ్యం విజ్ఞతికే వదిలేస్తున్నానని హితవు పలికారు. శ్రీవారి దర్శనం కోసం భక్తులు రోజుల తరబడి క్యూ లైనల్లో పడిగాపులు ఉండటం మంచిదా..? అని ప్రశ్నించారు. ప్రపంచం మొత్తం ఏఐ టెక్నాలజీని వినియోగిస్తోందని గుర్తుచేశారు. భక్తుల ఇబ్బందులు తొలగించడానికే ఏఐ టెక్నాలజీని వినియోగించాలని టీటీడీ బోర్డు తీర్మానం చేసిందని..ఇందులో ఎలాంటి తప్పు లేదని బీఆర్ నాయుడు పేర్కొన్నారు

# మీ సహకారానికి కృతజ్ఞతలు: పవన్ కళ్యాణ్

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో దూసుకుపోవడానికి నిరంతర సహకారం అందిస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ, : కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ, సీఎం చంద్రబాబుకు నా హృదయపూర్వక ధన్యవాదాలు అంటూ ఎక్స్ వేదికగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పోస్ట్ చేశారు. మదనపల్లె-పీలేరు, కర్నూలు-మండలెం జాతీయ రహదారుల ప్రారంభోత్సవం అనంతరం ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఎక్స్ వేదికగా చేసిన పోస్ట్ ద్వారా ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ, సీఎం చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కర్నూలు-మండలెం జాతీయ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో దూసుకుపోవడానికి నిరంతర



సహకారం అందిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఎక్స్ వేదికగా చేసిన పోస్ట్ లో ఇలా రాసుకొచ్చారు. మదనపల్లె-పీలేరు, కర్నూల ౧-మండలెం చాలా కాలంగా నిర్లక్ష్యానికి గుర య్యాయి. ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి పథ ంలో దూసుకుపోవడానికి కేంద్ర ప్రభుత్వం నిరంతరం వెన్నుదన్నుగా నిలుస్తోంది. ఈ 2 జాతీయ రహదారులు రాయలసీమ ప్రాంత పురోగతిని వేగవంతం చేయడంలో ఉపయోగపడతాయని ఆయన అన్నారు.

# వైసీపీ నేతల అక్రమాలపై స్పీకర్ లేఖ



**అమరావతి:** మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు లేఖ రాశారు. గత వైసీపీ ప్రభుత్వంలో విశాఖలో అక్రమంగా భూములు దోచుకున్నారని ఆరోపించారు. విశాఖ భూ ఆక్రమణలపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. మాజీ సైనికుల భూములకు ఎన్‌వోసీల జారీలో అక్రమాలపై జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ ఆరోపణలు చేశారు. విశాఖ భూ అక్రమాలపై ఆరోపిస్తూ .. అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు పేరు ప్రస్తావించడంతో అగ్గి రాజుకుంది. దీంతో భూములపై విచారణ జరపాలని అయ్యన్నపాత్రుడు విచారణకు ఆదేశించారు. మూర్తి ఆరోపణలపై ఎండాడ-2లో భూములకు ఎన్‌వోసీ ప్రక్రియపై విచారణ కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో విశాఖ భూ ఆక్రమణలపై వీలైనంత తొందరగా సమగ్ర విచారణ జరిపించాలని లేఖలో రాసుకొచ్చారు. ఈ భూఆక్రమణలపై మంత్రి అనగాని సత్యప్రసాద్ కూడా గతంలో కీలక వ్యాఖ్యలు చేశారు. ఫ్రీ హెూల్డ్ భూముల పేరుతో భారీగా అక్రమాలు చోటు చేసుకున్నాయని.. రాష్ట్రంలో వీటన్నింటిపై ప్రభుత్వం రీ వెరిఫికేషన్ చేపట్టిందన్నారు. గత సీఎం క్రిమినల్ మైండ్‌తో భూ అక్రమాలు జరిగాయని.. అవన్నీ వెలికి తీస్తామని స్పష్టం చేశారు. అన్ని వర్గాల ప్రజలకు ఈ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఫ్రీ హెూల్డ్ పేరిట గత ప్రభుత్వం భూములను దోచుకుందన్నారు సత్యప్రసాద్. అసైన్డ్ భూములు, చుక్కలు భూములపై రీ వెరిఫికేషన్ చేస్తున్నామని తెలిపారు. 22ఏ కింద ఉన్న భూములను 6 లక్షల ఎకరాలును గత ప్రభుత్వం తీసి అమ్ముకుందని వెల్లడించారు. వైసీపీ పాలనలో ఆ పార్టీ నేతలు సామాన్య వర్గాల అసైండ్ భూములను బెదిరించి లాక్కున్నారని అనగాని విమర్శించారు..

# కొడాలి నానిపై మరో కేసు నమోదు

**అమరావతి :** ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతిపక్ష నాయకులపై వరుసుగా కేసులు నమోదు అవుతున్నాయి. ఇప్పటికే మద్యం, ఇసుక, బెదిరింపులు, దాడుల పేరిట వైసీపీకి చెందిన కీలక నాయకులను అరెస్టు చేసి జైలులో పెట్టిన విషయం తెలిసిందే. వైసీపీకి కీలక నాయకుడు, మాజీ మంత్రి కొడాలి నాని పై తాజాగా ఏపీ పోలీసులు మరో కేసును నమోదు చేశారు. ఈ కేసుకు సంబంధించిన 41 సీఆర్‌పీసీ నోటీసులను గుడివాడలోని కొడాని నాని ఇంటికి వెళ్లి ఆదివారం అందజేశారు. చంద్రబాబుతో పాటు ఆయన కుటుంబాన్ని కించపరిచేలా నాని సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారని 2024లో విశాఖ వాసి అంజనాప్రియ ఫిర్యాదు చేసింది. పోలీసు శిక్షణ కేంద్రంలో కాకాణి గోవర్ధన్‌రెడ్డిని విచారిస్తున్నారు పోలీసులు. కాకాణిపై న్యాయవాది సమక్షంలో ప్రశ్నలను



సంధిస్తున్నారు. ఈ కేసుకు సంబంధించిన 41 సీఆర్‌పీసీ నోటీసులను గుడివాడలోని కొడాని నాని ఇంటికి వెళ్లి ఆదివారం అందజేశారు. రికార్డుల తారుమారు కేసులో 14వ నిందితుడిగా కాకాణి ఉన్నారు. ఈ కేసులో ప్రాథమిక ఆధారాల్లేవని, కేవలం రాజకీయ కక్షతో కాకాణిని నిందితుడిగా చేర్చారని, పోలీస్ కస్టడీ ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి శారదరెడ్డి రెండు రోజుల పోలీస్ కస్టడీకి అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఫిర్యాదును ఆదారంగా చేసుకుని విశాఖ మూడో టౌన్ పోలీసులు 353(2), 352, 351(4) సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

# మాజీ మంత్రి కాకాణినీకి రెండు రోజుల పోలీసుల కస్టడీ

**నెల్లూరు:** మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని పోలీసులు కస్టడీకి తీసుకున్నారు. వెంకటాచలం తహసీల్దార్ కార్యాల యంలో భూ రికార్డులు తారు మారు చేశారని కాకాణిపై కేసు నమోదు అయ్యింది. ఈ కేసు విషయంలో (ఆదివారం) ఆయనను గుంటూరు సీఐడీ పోలీసులు కస్టడీకి తీసుకు న్నారు. కాకాణిని పోలీసులు విచారించున్నారు. నెల్లూరు పోలీసు శిక్షణ కేంద్రంలో కాకాణి గోవర్ధన్‌రెడ్డిని విచారిస్తున్నారు



పోలీసులు. కాకాణిపై న్యాయవాది సమక్షంలో ప్రశ్నలను సంధిస్తున్నారు. రికార్డుల తారుమారు కేసులో 14వ నిందితుడిగా కాకాణి ఉన్నారు. వెంకటాచలం తహసీల్దార్ ఆఫీసులో ప్రభుత్వ భూముల రికార్డులను తారుమారు చేశారని వెంకటాచలం పోలీసులు కేసు నమోదు చేశారు. అవసరం లేదు...ఈ కేసులో కాకాణిని కస్టడీకి ఇవ్వాలని కోరుతూ.. గుంటూరు సీఐడీ పోలీసులు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై పోలీసులు తరఫున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలు వినిపిస్తూ ఈ కేసులో కాకాణి పాత్ర ఉందని, విచారించడానికి ఏడు రోజులు కస్టడీ అవసరం ఉందన్నారు. కాకాణి తరఫు సీనియర్ న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ.. ఈ కేసులో ప్రాథమిక ఆధారాల్లేవని, కేవలం రాజకీయ కక్షతో కాకాణిని నిందితుడిగా చేర్చారని, పోలీస్ కస్టడీ ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి శారదరెడ్డి రెండు రోజుల పోలీస్ కస్టడీకి అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో కాకాణిని విచారణ నిమిత్తం నెల్లూరు జైలు నుంచి గుంటూరు సీఐడీ పోలీసులు కస్టడీకి తీసుకున్నారు. ఇందులో భాగంగా కాకాణిని రెండు రోజులు విచారించనున్నారు.

# పెట్టుబడులపై జగన్ అండ్ కోవి అసత్య ప్రచారం మంత్రి సత్యకుమార్ ధ్వజం

**తిరుపతి:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వం సహకారంతో వచ్చిన పెట్టుబడులపై జగన్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పెట్టుబడులపైన సాక్షి ఛానల్‌లోనే చర్చ పెడితే చర్చకు తాను సిద్ధమని సవాల్ విసిరారు. (ఆదివారం) తిరుపతిలో మంత్రి సత్యకుమార్ యాదవ్ పర్యటించారు. తిరుపతిలో పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌లో రూ.2.5లక్షల కోట్లు కేంద్ర ప్రభుత్వ సంస్థలు పెట్టుబడులు పెడుతున్నాయని, ప్రైవేట్ పరంగా రూ.7 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. ఇలా పెట్టుబడులు పెడుతున్న సంస్థలకు తాము మళ్లీ ఏపీలో అధికారంలోకి వచ్చేస్తామని జగన్ అండ్ కో మెయిల్స్ చేయటం రాష్ట్రాన్ని దెబ్బతీయటానికి కాదా? అని ప్రశ్నించారు. ఏపీ మద్యం స్కాంలో ఎప్పుడు చూసినా జగన్ పక్కనే ఉన్న నేతలకు సంబంధించిన కోట్ల రూపాయలు బయట పడుతున్నాయని విమర్శించారు. వైసీపీ హయాంలో జరిగిన



స్కాముల్లో ఆ పార్టీ నేతలు, అనుచరులు దొరికినప్పుడు సంబంధం లేదని అంటున్నారని... కోర్టుల్లో ఏడ్చి, బయటకు వచ్చిన తర్వాత అరుస్తున్నారని.. అద్భుతంగా నటిస్తున్నారని ఎద్దేవా చేశారు మంత్రి సత్యకుమార్ యాదవ్. జగన్ కూడా జైలుకు వెళ్లాల్సి వస్తోందని తెలిసే... సానుభూతి పొందాలని వైసీపీ నేతలు చూస్తున్నారని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆరోపించారు. సొంత ఎంపీనే పోలీసులతో కొట్టించి, వీడియో కాల్‌లో చూసి జగన్ పైశాచిక ఆనందం పొందారని ధ్వజమెత్తారు. ఏపీ అసెంబ్లీ సమావేశాలకు జగన్ రావాలని... వారి పార్టీ నేతలు లాగా తాము అవహేళనగా మాట్లాడమని తెలిపారు. రప్పా రప్పా భాష మాట్లాడమని చెప్పుకొచ్చారు. జగన్ నిర్భయంగా అసెంబ్లీకి రావాలని.. అక్కడ నిజాలు చెప్పాలని సూచించారు. వైసీపీ ప్రభుత్వంలో ఇచ్చిన హామీలు, పెట్టుబడులు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, కూటమి ప్రభుత్వంలో ఇస్తున్న వాటిపై చర్చకు తా మసిద్ధంగాఉన్నామని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

# భయం, ఫ్రస్టేషన్‌తోనే దిగజారి మాట్లాడుతున్నారు జగన్ అండ్ కోపై మంత్రి పార్థసారథి ఫైర్

**అమరావతి:** జగన్ తన వ్యాఖ్యల ద్వారా సమాజానికి ఏం మెసేజ్ ఇవ్వాలనుకుంటున్నారని ఆంధ్రప్రదేశ్ మంత్రి కొలుసు పార్థసారథి ప్రశ్నల వర్షం కురిపించారు. రౌడీలు, గంజాయి స్మగ్లర్లు, బెట్టింగ్ రాయుళ్ల ఇళ్లకు జగన్ వెళ్లడం పరామర్శా? ఎలా అవుతోందని నిలదీశారు. ఇలాంటి పరామర్శలు వైసీపీ ఉనికిలో ఉందని చెప్పుకోవడానికే కదా అని మంత్రి కొలుసు పార్థసారథి ప్రశ్నించారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి సంచలన వ్యాఖ్యలు చేశారు. కూటమి ప్రభుత్వం అందిస్తోన్న సంక్షేమ పథకాలను చూసి జగన్‌లో ఫ్రస్టేషన్ పెరిగిపోతోందని విమర్శించారు. భయం, ఫ్రస్టేషన్‌తోనే దిగజారి జగన్ అండ్ కో మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి చంద్రబాబుపై నిన్న జగన్ చేసిన వ్యాఖ్యలు చూస్తే ఆయనలో భయం బయట పడుతోందని ఎద్దేవా చేశారు. తాను ముగ్గురు ముఖ్యమంత్రుల వద్ద పనిచేశానని.. జగన్ లాంటి రాజకీయం ఎప్పుడూ చూడలేదని విమర్శించారు. (ఆదివారం) అమరావతి వేదికగా మంత్రి కొలుసు పార్థసారథి మీడియాతో మాట్లాడారు. గతంలో గెలిచినా, ఓడినా నాయకులు ప్రజా సమస్యలపై హుందాగా మాట్లాడేవారని.. వారు వ్యక్తిగత దూషణలను ప్రోత్సహించేవారు కాదని స్పష్టం చేశారు మంత్రి కొలుసు



పార్థసారథి. జగన్ ఇందుకు పూర్తిగా విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని మంత్రి కొలుసు పార్థసారథి మండిపడ్డారు. జగన్ తన వ్యాఖ్యల ద్వారా సమాజానికి ఏం మెసేజ్ ఇవ్వాలనుకుంటున్నారని ప్రశ్నల వర్షం కురిపించారు. రౌడీలు, గంజాయి స్మగ్లర్లు, బెట్టింగ్ రాయుళ్ల ఇళ్లకు జగన్ వెళ్లడం పరామర్శా? ఎలా అవుతోందని నిలదీశారు. ఇలాంటి పరామర్శలు జగన్ చేయడం అంటే వైసీపీ ఉనికిలో ఉందని చెప్పుకోవడానికే కదా? అని ప్రశ్నించారు. ప్రతివర్గాన్ని నిలబెట్టేలా కూటమి ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తోందని.. అందుకే రాజకీయ మనుగడకోసం జగన్ చీప్ పాలిటిక్స్ చేస్తున్నారని ధ్వజమెత్తారు మంత్రి కొలుసు పార్థసారథి. గతంలో కంటే రెట్టింపు సంక్షేమాన్ని తమ ప్రభుత్వం అందజేస్తోందని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. తమ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలే జగన్‌లో ఫ్రస్టేషన్‌కు కారణం కావచ్చని చెప్పుకొచ్చారు. ప్రజలను డైవర్ట్ చేసేందుకు డైవర్షన్ పాలిటిక్స్‌తో జగన్ గగ్గోలు పెడుతున్నారని విమర్శించారు. ఈ నెలతో రూ.40 వేల కోట్లు కేవలం పింఛన్లపై తమ ప్రభుత్వం ఖర్చు చేసిందని వెల్లడించారు. 204 అన్నా క్యాంటీన్లు తెరిచామని, అన్నదాతల అకౌంట్లలో రూ.3,200 కోట్లు జమ చేశామని తెలిపారు. ఆగస్టు 15వ తేదీ నుంచి ఉచిత బస్సు అమలు చేస్తున్నామని ప్రకటించారు. ఇప్పటి వరకు 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశాం, ఉచిత ఇసుకతో నిర్మాణ రంగాన్ని నిలబెట్టామని మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు.

# లిక్కర్ స్కాం నుంచి ఎవరూ తప్పించుకోలేరు మంత్రి టీజీ భరత్



**కర్నూలు:** మద్యం కేసులో మంత్రి టీజీ భరత్ కీలక వ్యాఖ్యలు చేశారు. నూటికి నూరు శాతం లిక్కర్ స్కాం జరిగిందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం కొత్త మద్యం పాలసీ ప్రవేశపెట్టి పెట్టి ప్రజలను నిలువునా దోచుకుందని దుయ్యబట్టారు. ప్రతి ఒక్కరూ చెల్లింపులు చేస్తున్నప్పటికీ.. జగన్ హయాంలో మద్యం షాపుల్లో కేవలం క్యాష్ మాత్రమే తీసుకోవడం ఇందుకు సాక్ష్యమని ఉదహరించారు. క్యాష్ ఇస్తేనే మద్యం అమ్మకాలు అంటూ భారీ ఎత్తున వైసీపీ ప్రభుత్వం దోపిడీకి పాల్పడిందని అన్నారు. మద్యం కుంభకోణంపై ఆ పార్టీ ప్రజలకు సమాధానం చెప్పాల్సిందేనని నిలదీశారు. సీరియస్ యాక్షన్ తీసుకుంటాం.. టీజీ భరత్లిక్కర్ స్కాంలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరిపై సీరియస్ యాక్షన్ ఉంటుందని మంత్రి టీజీ భరత్ వ్యాఖ్యానించారు. ఈ రోజు కాకపోయినా.. రేపో.. ఎల్లుండో నిందితులకు శిక్ష తప్పదని.. ఎవరూ తప్పించుకోలేరని స్పష్టం చేశారు. కేసీఆర్ కూతురు కవితనే లిక్కర్ స్కాం ఆరోపణలతో జైలుకు వెళ్లివచ్చారని ఉదహరించారు. మహిళలను అసభ్య పదజాలంతో మాట్లాడే వాళ్ళను లోపలేస్తే..వైసీపీ వాళ్ళు పరామర్శలకు వెళ్తున్నారని మండిపడ్డారు. ఒక పక్క రేపే ఎన్నికలు జరుగుతాయనే రీతిలో వైసీపీ నేతలు హడావుడి చేస్తుంటే.. మరో పక్క ఆ పార్టీ అధినేత జగన్ రెడ్డి రేపే సీఎం అవుతున్నట్లు ఊహా లోకంలో విహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రానికి మంచి జరగకూడదు.. పెట్టుబడులు రాకూడదు.. ప్రజలు సంతోషంగా ఉండకూడదనేదే వైసీపీ పార్టీ కోరుకుంటోందని మంత్రి టీజీ భరత్ ఆరోపించారు

# ఇక చెన్నై సూపర్ కింగ్స్‌కు బ్యాటింగ్ సమస్య కాదు

## గత సీజన్‌లో ప్రదర్శనపై మహేంద్ర సింగ్ ధోనీ కామెంట్స్ వైరల్.

రీతురాజ్ గైక్వాడ్ తిరిగి వస్తే రాబోయే ఐపీఎల్ సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ బ్యాటింగ్ మరింత బలపడుతుందని ఆ జట్టు సీనియర్ ప్లేయర్, కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ అభిప్రాయపడ్డాడు. గత సీజన్‌లో కెప్టెన్ గైక్వాడ్ మధ్యలోనే మోచేయి గాయం కారణంగా టోర్నీకి దూరమైన విషయం తెలిసిందే. దాంతో గైక్వాడ్ స్థానంలో ధోనీ సీఎస్‌కే కెప్టెన్సీ బాధ్యతలు స్వీకరించాడు. ఐదుసార్లు చాంపియన్‌గా నిలిచిన జట్టు బ్యాటింగ్ ఇబ్బందికరంగా ఉన్నది. ముగిసిన గత సీజన్‌లో 14 మ్యాచుల్లో కేవలం నాలుగు విజయాలతో పాయింట్ల పట్టికలో పదో స్థానంలో నిలిచింది. చెన్నైలో జరిగిన ఓ ప్రైవేట్ కార్యక్రమంలో ఎంఎస్ ధోనీ మాట్లాడుతూ.. చెన్నై జట్టు గైక్వాడ్‌ను కొనసాగిస్తుందని తెలిపాడు. బ్యాటింగ్ ఆర్డర్ గురించి కొంచెం ఆందోళన పడ్డామని.. కానీ ప్రస్తుతం బ్యాటింగ్ ఆర్డర్ స్థిరపడిందని భావిస్తున్నానని చెప్పారు. గాయపడ్డ రీతురాజ్ గైక్వాడ్ తిరిగి వస్తాడంటూ సంతోషం వ్యక్తం చేశాడు. ఈ ఏడాది చివర్లో మినీ వేలంతో జట్టును మరింత బలోపేతం చేయడానికి ఫ్రాంచైజీ ప్రయత్నిస్తుందని తెలిపాడు. తాము ఈ సీజన్‌లో నిర్లక్ష్యంగా ఉన్నామని తాను చెప్ప లేనని.. అయితే, అధిగమించాల్సిన లోపాలు కొన్ని



ఉన్నాయని తెలిపాడు. డిసెంబర్‌లో జరుగబోయే మినీ వేలంతో ఆ లోపాలను అధిగమించేందుకు ప్రయత్నం చేస్తామని చెప్పాడు. ఏప్రిల్ 8న ముల్లన్‌పూర్‌లో పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రీతురాజ్ గైక్వాడ్ చివరి మ్యాచ్ ఆడాడు. ఈ సందర్భంగా ధోనీ గత రెండు సీజన్లలో సూపర్ కింగ్స్ ప్రదర్శన ఊహించినదాని కంటే బాగా లేదని అంగీకరించాడు. లోపాలను గుర్తించడం జట్టుకు ముఖ్యమని సీనియర్ ఆటగాడు తెలిపాడు. గత సీజన్‌లో జట్టుకు అంతా ఏమీ బాగా జరుగలేదని.. ఆశించిన మేర ప్రదర్శన ఇవ్వలేకపోయామని చెప్పాడు. కానీ, తప్పిదాల నుంచి నేర్చుకోవడం ముఖ్యమైందని తాను భావిస్తున్నానని.. ఈ సీజన్ బాగా లేదని.. ఎక్కడ తప్పుడు జరిగిందనే ప్రశ్నను ఎదుర్కోవాల్సి ఉంటుందని.. ఇదే ప్రశ్న తాము గత ఏడాది కూడా ఎదుర్కొన్నామని చెప్పుకొచ్చాడు టీమిండియా మాజీ కెప్టెన్.

# రూ.1కే సరికొత్త 4జీ ప్లాన్ ప్రకటించిన బీఎస్ఎన్ఎల్

## 30 రోజుల వ్యాలిడిటీ, రోజుకు 2జీబీ డేటా

రూ. 1కే సరికొత్త 4జీ ప్లాన్ ప్రకటించిన బీఎస్ఎన్ఎల్.. 30 రోజుల వ్యాలిడిటీ, రోజుకు 2జీబీ డేటాభారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ వినియోగదారుల కోసం అద్భుతమైన ఆఫర్‌ను ప్రకటించింది. భారతదేశ 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వరంగ టెలికాం సంస్థ ప్రత్యేకంగా 'ఫ్రీడమ్ ప్లాన్' పేరుతో కొత్త ఆఫర్‌ను ప్రకటించింది. ఈ ప్లాన్ కింద వినియోగదారులు కేవలం రూపాయికే 30 రోజుల పాటు 4జీ సేవలను పొందే వీలు కల్పిస్తున్నది. అయితే, పరిమిత కాలం మాత్రమే అందుబాటులో ఉంటుంది. ఇటీవలే బీఎస్ఎంఎల్ దేశవ్యాప్తంగా తన స్వదేశీ 4జీ నెట్‌వర్క్‌ను విజయవంతంగా ఇన్‌స్టాల్ చేసింది. ఈ ఫ్రీడమ్ ప్లాన్‌లో భాగంగా వినియోగదారులకు అపరిమిత లోకల్-ఎస్టీడీ కాల్స్, రోజుకు 2జీబీ హైస్పీడ్ డేటా, రోజుకు వంద ఎస్ఎంఎస్‌లు, ఉచితంగా సిమ్ సైతం లభిస్తుంది. ఈ ఆఫర్ ఆగస్టు ఒకటి నుంచి 31 వరకు దేశవ్యాప్తంగా అందుబాటులో ఉంటుందని ప్రభుత్వరంగ సంస్థ తెలిపింది. ఈ ఆఫర్ కోసం యూజర్లు సమీపంలోని బీఎస్ఎన్ఎల్ ఔట్‌లెట్‌కు వెళ్లి కొత్త కనెక్షన్ తీసుకోవాల్సి ఉంటుందని.. రూపాయి చెల్లించి ప్లాన్‌ను యాక్టివేట్ చేసుకోవచ్చని పేర్కొంది. అయితే, ఈ ప్లాన్‌లో కీలక కేవలంలో కొత్తగా బీఎస్ఎన్ఎల్ సిమ్ తీసుకునే వారికి మాత్రమే వర్తించనున్నది. ప్రస్తుతం బీఎస్ఎన్ఎల్ సేవలు వాడుతున్న లేదంటే ఇతర నెట్‌వర్క్ నుంచి పోర్ట్ అవ్వాలనుకునే వారికి ఈ ఆఫర్ వర్తించదని స్పష్టం చేసింది. ఈ ప్లాన్ ముగిసిన తర్వాత మిగతా సేవలను కొనసాగించేందుకు తప్పనిసరిగా రెగ్యులర్ ప్లాన్స్‌లో ఏదో ఒకదాన్ని




రీచార్జ్ చేసుకోవాల్సి ఉంటుందని తెలిపింది. ప్రస్తుతం బీఎస్ఎన్ఎల్‌లో రూ.147 ప్లాన్‌తో రీచార్జ్ చేస్తే అన్‌లిమిటెడ్ కాల్స్‌తో పాటు రోజుకు 2జీబీ డేటా లభిస్తుంది. బీఎస్ఎన్ఎల్ టైర్-2, టైర్-3 నగరాల్లో తన ఉనికిని బలోపేతం చేసుకునేందుకు ప్రయత్నం చేస్తు న్నది. ఇందులో భాగంగా మేకిన్ ఇండియాలో భాగంగా తయారు చేసిన స్వదేశీ 4జీ టెక్నాలజీని వినియోగిస్తున్నది. డిజిటల్ ఇండియా దిశగా కీలక అడుగుగా పేర్కొం టున్నారు. దేశవ్యాప్తంగా లక్షకుపైగా టవర్లు ఏర్పాటు చేయడంపై దృష్టి పెట్టింది. ప్రస్తుతం జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా వంటి ప్రైవేట్ సంస్థలు రూ.349, రూ.379, రూ.399లకు 4జీ ప్లాన్స్‌ని అందిస్తుండగా.. బీఎస్ఎన్ఎల్ మాత్రమే రూపాయికే కొత్త ప్లాన్ తీసుకువచ్చి ప్రైవేట్ సంస్థలకు షాక్ ఇచ్చింది. గమనించదగ్గ విషయం ఏంటంటే.. ప్రైవేట్ టెలికాం కంపెనీలు 5జీ సేవలతో పాటు ఓటీటీ యాప్‌లను కూడా ఉచితంగా అందిస్తున్న ప్పటికీ.. బీఎస్ఎన్ఎల్ ప్రస్తుతం కేవలం 4జీ సేవలకే పరిమితమైంది. ఇటీవలి కాలంలో కేంద్ర టెలికాం మంత్రి జ్యోతిరాదిత్య సింధియా బీఎస్ఎన్ఎల్ మొబైల్ సేవల బిజినెస్‌ను వచ్చే ఏడాది 50శాతంగా పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. యాక్టివేట్ చేసుకోవచ్చని ఎంటర్‌ప్రైజ్ బిజినెస్‌ను 25-30శాతానికి, ఫిక్స్‌డ్ లైన్ బిజినెస్‌ను 15-20శాతం వరకు పెంచాలని సూచించారు.

# వరంగల్‌లో అథ్లెటిక్స్ జోష్ జేఎన్ఎస్‌లో

## ఉత్సాహంగా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్

హనుమకొండ రస్తా, ఆగస్టు 3: హనుమకొండ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో అథ్లెటిక్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ, తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన 11వ తెలంగాణ స్టేట్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ ఉత్సాహంగా జరిగాయి. అండర్-14, 16, 18, 20 బాయ్స్ అండ్ గర్ల్స్?, మెన్ అండ్ ఉమెన్స్?కు నిర్వహించిన ఈ పోటీల్లో 33 జిల్లాల నుంచి 1400 మంది అథ్లెట్లు పాల్గొన్నారు. రెండు రోజుల ఈ పోటీల్లో అథ్లెట్లు సింథటిక్ ట్రాక్‌పై పరుగులు తీసి ప్రతిభ కనబర్చారు. బంగారు పతకమే లక్ష్యంగా బరిలోకి దిగారు. విజయం సాధించాలనే పట్టుదలతో చివరివరకు ఎంతో పోరాడారు. పోటీలకు ముఖ్యఅతిథి లుగా ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, కేఆర్ నాగరాజు పాల్గొని జెండాఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ రానున్న రోజుల్లో వరంగల్ క్రీడారంగానికి హబ్‌గా మారుతుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, ప్రానికి ఎమ్మెల్యేలు అందరం ప్రత్యేక దృష్టితో క్రీడాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలో క్రికెట్ స్టేడియం, స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు చేయాలని కోరిన వెంటనే సీఎం స్పందించిన చెప్పారు. ఈ సంవత్సరం నుంచే క్రీడా తరగతులు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన చెప్పారు. ఈ ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయంతో పాటు ముఖ్యంగా క్రీడారంగంపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ అధిక నిధులు కేటాయించిందన్నారు. చరిత్రలో ఎన్నడూలేనివిధంగా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన క్రికెట్ స్టేడియం ఏర్పాటు జరగ





దం చాలా సంతోషంగా ఉందన్నారు. వరంగల్ వేదికగా రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించడం అభినందనీయం, స్థానికంగా ఎలాంటి అవసరమున్నా, నా దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానన్నారు. ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ విద్య, వైద్యం, వ్యవసాయంతో పాటు ముఖ్యంగా క్రీడారంగంపై ప్రత్యేక దృష్టిసారించినట్లు, ఎమ్మెల్యేలు అందరం ప్రత్యేక దృష్టితో క్రీడా అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అనంతరంఅందరం ప్రత్యేక దృష్టితో క్రీడాభివృద్ధికి 5000 మీటర్ల పరుగుపందెంలో రాష్ట్రస్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో గెలుపొందిన క్రీడాకారులకు వారు బహుమతులను అంద జేశారు. తెలంగాణ అథ్లెటిక్స్??? అసోసి యేషన్ రాష్ట్ర కార్యదర్శి సారంగపాణి మాట్లా డుతూ 33 జిల్లాల నుంచి 1400 మంది అథ్లెట్లు పాల్గొన్నారని, వారికి భోజన, వసతి సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. అందరం ప్రత్యేక దృష్టితో క్రీడాభివృద్ధికి అథ్లెట్లు ఉత్సాహంగా పోటీల్లో పతకాలు సాధించేందుకు పట్టుదలతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి గుగులోతు అశోక్‌కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పగిడాల వెంకటేశ్వర్‌రెడ్డి, బిర్లా ఓపెన్ మైండ్స్?? డైరెక్టర్ నిషాంత్, కోచ్‌లు శ్రీమన్నారాయణ, నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు బలి చంద్రమోహన్, మంచిర్యాల సెక్రటరీ మారయ్య పాల్గొన్నారు.

# ఎలాన్ మస్క్ టెస్లా కంపెనీకి

## ఫ్లోరిడా కోర్టు భారీ జరిమానా

అగ్రరాజ్యం అమెరికా కు చెందిన దిగ్గజ ఎలక్ట్రిక్ ఆటోమొబైల్ కంపెనీ టెస్లా కు ఫ్లోరిడా కోర్టు భారీ జరిమానా విధించింది. 2019లో జరిగిన ఒక రోడ్డు ప్రమాదానికి సంబంధించి అప్పట్లో టెస్లా కంపెనీ పై కేసు నమోదైంది. టెస్లా కారులోని ఆటో పైలట్ వ్యవస్థ లో లోపంవల్లే ఆ ప్రమాదం జరిగిందని తాజాగా ఫ్లోరిడా కోర్టు తేల్చింది. బాధిత కుటుంబానికి 240 మిలియన్ డాలర్ల పరిహారం (భారత కరెన్సీలో సుమారుగా రూ.1,996 కోట్లు) చెల్లించాలని టెస్లాను ఆదేశించింది.వివరాల్లోకి వెళితే.. ఫ్లోరిడాలోని కీ లార్గోలో 2019 లో ఒక రోడ్డు ప్రమాదం జరిగింది. జార్జ్ మెక్ గీ అనే వ్యక్తి తన టెస్లా కారులో వెళుతూ అత్యాధునిక ఆటో పైలట్ ఫీచర్‌ను ఉపయోగించాడు. ఇది టెస్లా అందించిన ఆటోపైలట్ డ్రైవింగ్ వ్యవస్థ. మార్గమధ్యంలో జార్జ్ మొబైల్ కారులో కింద పడిపోయింది. కారు ఆటో పైలట్ మోడ్‌లోనే ఉండటంతో జార్జ్ కిందకు వంగి ఫోన్ తీసుకునేందుకు ప్రయత్నించాడు.దాంతో ఆ కారు అదుపు తప్పి పక్కనే పార్క్‌చేసి ఉన్న మరో కారును ఢీకొట్టింది. ఆ పై ఇద్దరు వ్యక్తులపైకి దూసుకువెళ్లింది. ఈ ఘటనలో 22 ఏళ్ల యువతి



అక్కడికక్కడే మృతి చెందగా, ఆమె స్నేహితుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘట నపై బాధిత కుటుంబాలు కోర్టును ఆశ్రయి ంచాయి. సుదీర్ఘ విచారణ అనంతరం తాజాగా ఫ్లోరిడా కోర్టు తీర్పు వెల్లడించింది. ఈ ప్రమా దానికి నష్టపరిహారంగా బాధిత కుటుంబాలకు మొత్తం 329 మిలియన్ డాలర్లు చెల్లించాలని కోర్టు కారు యజమానిని ఆదేశించింది.అయితే ప్రమాదానికి ఆటో పైలట్ వ్యవస్థ లోపం కూడా ఒక కారణమని గుర్తించిన కోర్టు.. ఆ మొత్తం పరిహారంలో 242 మిలియన్ డాలర్లను టెస్లా కంపెనీ చెల్లించాలని ఆదేశాల్లో పేర్కొన్నది. ప్రమాదానికి కారకుడైన కారు యజమాని మిగతా మొత్తం చెల్లించాలని స్పష్టంచేసింది. అయితే ఫ్లోరిడా కోర్టు తీర్పుపై పై కోర్టులో అప్పీల్ చేయనున్నట్లు టెస్లా సంస్థ తెలిపింది.

# యూపీఐలో వచ్చిన మార్పులేమిటంటే

మీరు ఫోన్‌పే, గూగుల్ పే, పేటీఎం, అమెజాన్ పే వంటి డిజిటల్ చెల్లింపుల యాప్‌లు వాడుతు న్నారా..? ఈ యాప్‌ల ద్వారా యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) సేవలను వినియోగించుకుంటున్నారా..? అయితే, ఈ వార్త మీ కోసమే. ఎందుకంటే ఈ నెల 1 నుంచే యూపీఐ సేవల్లో కొన్ని మార్పులు వచ్చా యి. అయితే, ఈ మార్పులతో రోజువారీ చెల్లిం పులపై ఎలాంటి ప్రభావం ఉండనప్పటికీ, యూపీఐ సేవల వినియోగంపైన మాత్రం యూ పీఐ అభివృద్ధి, నిర్వహణ సంస్థ నేషనల్ పేమెం ట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) కొన్ని పరిమితులను విధించింది. ఆ వివరాలు. ..బ్యాంక్ బ్యాలెన్స్‌ఇప్పటివరకు విని యోగదా రులకు యూపీఐ ద్వారా అపన రిమిత బ్యాంకు ఖాతాలో ఎంత నగదు ఉం దన ఎన్ని సార్లైనా పరిశీలించే వెసులుబాటు ఉంది. తాజాగా ఈ సేవలపై ఎన్‌పీసీఐ పరిమితి విధించింది. ఈ నెల 1 నుంచి ఒక్కో యూపీఐ యాప్ నుంచి రోజులో 50 సార్లు మాత్రమే బ్యాంకు అకౌంట్‌లోని బ్యాలెన్స్‌ను చెక్ చేసుకునే వీలుంటుంది. అత్యధిక లావా దేవీలు చోటు చేసుకునే సమయాల్లో వ్యవస్థపై ఒత్తిడిని తగ్గించేందుకు ఎన్‌పీసీఐ ఈ




నిర్ణయం తీసు కుంది. అయితే, యూపీఐ యాప్ నుంచి జరిపే ప్రతి చెల్లింపు పూర్తయ్యాక మీ ఖాతాలో నిల్వ ఎంత మిగిలి ఉందనేది వెంటనే మాదగ లుగు తారు.ఆటో చెల్లింపులువర్తకులకు స్వయం చాల క (ఆటోమేటిక్) చెల్లింపులు లేదా నెలవారీ ఈఎంఐ, ఓటీటీ సబ్‌స్క్రిప్షన్ పునరుద్ధరణ, మ్యూచువల్ ఫండ్ పథకాల్లో క్రమానుగత పెట్టు బడులు (సిప్) వంటి పునరావృత చెల్లింపులను ఇకపై ఉదయం 10 గంటలకు ముందుఆటో చెల్లింపులువర్తకులకు స్వయం చాల క లేదా రాత్రి 9.30 గంటల తర్వాతే ప్రాసెస్ చేయడం జరుగుతుందని ఎన్‌పీసీఐ తెలిపింది. వ్యవస్థపై లావాదేవీల ప్రాసెసింగ్ భారాన్ని తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకుంది.బ్యాంక్ అకౌంట్ వివరాలుయూపీఐ వినియోగదారులు ఇకపై తమ మొబైల్ నంబరుతో అనుసంధానితమైన బ్యాంకు ఖాతాల వివరాలను రోజులో గరిష్ఠంగా 25 సార్లు మాత్రమే పొందగలుగుతారు .పేమెంట్ వినియోగదారులు పెండింగ్‌లో ఉన్న లావాదేవీ స్టేటస్ (స్థితి) కేవలం మూడు సార్లే చెక్ చేసుకునే వీలుం టుంది. అది కూడా, ఒకసారి పరిశీలించాక కనీసం 90 సెకన్ల తర్వాతే మళ్లీ చెక్ చేసుకోగలుగుతారు.

# ఇది క్రీడా పోటీనా భారత్-పాక్

## మ్యాచ్‌పై ప్రియాంక చతుర్వేది ఆగ్రహం



స్తున్నారు భారత అభిమానులుగతంలో కూడా ఇలాంటి సంఘటనలు చూశాం. వరల్డ్ ఛాంపి యన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్‌లో యువరాజ్ సింగ్ నేతృత్వంలోని భారత టీమ్ సెమీఫైనల్‌కి చేరినప్పుడు, పాకిస్తాన్ టీమ్‌తో ఆడేందుకు నిరాకరించింది. ఆ నిర్ణయాన్ని భారత అభి మానులు స్వాగతించారు. ఇప్పుడు కూడా ఇలాంటి సంఘటనలకూడా ఇలాంటి భావనలు వ్యక్తమగా ఉన్నాయి. ఎలాంటి అధికారంక్రీడా మంత్రిత్వ శాఖ నుంచి ఒక సోర్స్ చెప్పిన దాని ప్రకారం, బీసీసీఐపై ప్రభుత్వానికి నేరుగా నియంత్రణ లేదట. నేషనల్ స్పోర్ట్స్ గవర్నెన్స్ బిల్ ఇంకా పాస్ కాలేదు. కాబట్టి, బీసీసీఐ నిర్ణయాలపై మాకు ఎలాంటి అధికారం లేదన్నారు. కానీ, ప్రజల భావనలను బీసీసీఐ ఎలా స్వీకరిస్తుందో చూస్తామని వెల్లడించింది.పాటించడం కీలక ఒద్దొపాక్షిక క్రీడా సంబంధాలు పాకిస్తాన్ తో కుదరవని, కానీ మల్టీలాటరల్ టోర్నమెంట్‌ల విషయంలో ఒలింపిక్ ఛార్టర్‌ని అనుసరించాల్సి ఉంటుందని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఈ ఛార్టర్ రాజకీయ కారణాలతో వివక్ష చూపడాన్ని నిషేధిస్తుంది. మరి 2036 ఒలింపిక్స్‌ని హోస్ట్ చేసే బిడ్‌లో భారత్ ఉన్నందున దీన్ని పాటించడం కీలకం. ఇప్పుడు ప్రశ్న ఏంటంటే, బీసీసీఐ ఈ టోర్నమెంట్‌లో భారత జట్టుని పంపుతుందా? లేక ప్రజల భావనలను గౌరవిస్తూ వెనక్కి తగ్గుతుందా? ఈ వివాదం ఎటు మళ్లుతుందో చూడాలి మరి.

ఆసియా కప్ 2025 షెడ్యూల్ వచ్చేసింది. సెప్టెంబర్ 9 నుంచి 28 వరకు యూఏఈలో ఈ టోర్నమెంట్ జరగబోతోంది. భారత్, పాకిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్, యూఏఈ, ఒమన్, హాంకాంగ్ టీమ్‌లు ఈసారి పోటీ పడనున్నాయి. అయితే, అందరి దృష్టిని ఆకర్షిస్తోన్నది ఏదంటే.. సెప్టెంబర్ 14న జరిగే భారత్-పాకిస్తాన్ మ్యాచ్. ఆసియా క్రికెట్ కౌన్సిల్ ఈ మ్యాచ్‌ని హైలైట్‌గా చెబుతోంది. సూపర్ ఫోర్ రౌండ్, ఫైనల్‌లో కూడా ఈ రెండు టీమ్‌లు మళ్లీ తలపడే అవకాశం ఉంది. ట మరో వివాదంఏసీసీ అధ్యక్షుడు ఏమన్నారంటే, ఈ ఆసియా కప్ కేవలం క్రికెట్ ఆట మే కాదు, ఆటతో పాటు లక్షలాది అభిమానుల హృదయాలను కూడా దగ్గర చేస్తుందన్నారు. అయితే, ఈ సంతోషకరమైన వార్తల మధ్య మరో వివాదం తెరపైకి వచ్చింది. రాజ్యసభ ఎంపీ, శివసేన నాయకురాలు ప్రియాంక చతుర్వేది బీసీసీఐపై తీవ్రంగా విమర్శలు చేశారు. ఎందుకంటే? పాకిస్తాన్?తో క్రికెట్ సంబంధాలు కొనసాగించడం అంటే మన దేశ పౌరుల రక్తం, మన సైనికుల ప్రాణాల కంటే డబ్బు ముఖ్యమా అని ప్రశ్నించారు పాకిస్తాన్?తో క్రికెట్.ఆమె భారత ప్రభుత్వంపై కూడా విమ ర్శలు చేశారు. ప్రభుత్వం ఆపరేషన్ సిందూర్ విషయంలో డబుల్ స్టాండర్డ్ పాటిస్తోందని ఆరోపించారు. ఇటీవల జరిగిన పహల్గామ్ ఉగ్రదాడి వల్ల 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడి వెనుక పాకిస్తాన్ మద్దతు ఉందని ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో చాలా మంది భారతీయులు పాకిస్తాన్?తో క్రికెట్ ఆడటాన్ని వ్యతిరేకి

# క్యాప్‌జెమినీలో 45000 నియామకాలు




టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) 12,000 మంది ఉద్యోగులకు ఉద్వాసన పలుకుతున్న సమయంలో ఫ్రెంచ్ ఐటీ కంపెనీ క్యాప్‌జెమినీ కాస్త ఊరట కలిగించే వార్త చెప్పింది. ఈ ఏడాది 40,000-45,000 నియామకాలు చేపట్టనున్నట్లు ప్రకటించింది. అందులో 35-45 శాతం అనుభవజ్ఞులను ఉద్యోగంలో చేర్చుకోవాలనుకుంటున్నట్లు క్యాప్‌జెమినీ సీఈఓ అశ్విన్ యార్డీ వెల్లడించారు. ఫ్రాన్స్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న ఈ కంపెనీకి చెందిన భారత కార్యాలయాల్లో ప్రస్తుతం 1.75 లక్షల మంది పనిచేస్తున్నారు. భారత్‌లో ప్రాంగణ నియామకాల (క్యాంపస్ హైరింగ్) ద్వారా ఫ్రెషర్లను ఉద్యోగంలో చేర్చుకునేందుకు కంపెనీ 50కి పైగా కాలేజీలు, క్యాంపస్‌లతో ఒట్టు కట్టింది. ప్రస్తుత సీజన్ హైరింగ్ కొనసాగుతోందని, కొత్తగా రిక్రూట్ చేసుకున్నవారికి కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతికతలో శిక్షణ ఇవ్వడంపై దృష్టిసారించినట్లు కంపెనీ తెలిపింది

# ఢీ కొరియోగ్రాఫర్ కృష్ణ మాస్టర్‌పై పోక్సో కేసు బెంగళూరులో అరెస్ట్

లైంగిక వేధింపుల ఆరోపణలు టాలీవుడ్‌లో కలకలం రేపుతున్నాయి. ఇటీవలే ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ లైంగిక ఆరోపణల కేసులో అరెస్ట్ అయ్యి, అనంతరం బెయిల్‌పై విడుదలైన సంగతి తెలిసిందే. ఆ ఘటన తాలూకు సంఘటనలు మరవక ముందే, ఇప్పుడు మరో ప్రముఖ డ్యాన్స్ మాస్టర్ కృష్ణపై లైంగిక వేధింపుల కేసు నమోదు కావడం పరిశ్రమలో చర్చనీయాంశం అయింది. 'ఢీ', 'బీబీ జోడీ', 'డాన్స్ ఐకాన్' వంటి పాపులర్ షోలతో గుర్తింపు పొందిన కోరియోగ్రాఫర్ కృష్ణ .. ఓ మైనర్ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించాడన్న ఆరోపణలతో, హైదరాబాద్ గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. అయితే బాలిక కుటుంబ సభ్యులు ఫిర్యాదు ఆధారంగా, పోలీసులు జువెనైల్ జస్టిస్ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు.ఈ ఘటన జరిగి చాలా రోజులు అవుతున్నా ఈ విషయం కాస్త ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అయితే కేసు నమోదు చేసిన వెంటనే కృష్ణ అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. దీంతో పోలీసులు గాలింపు చర్యలు ప్రారంభించారు. బెంగళూరులో అతని అన్న ఇంట్లో తలదాచుకున్నాడని గుర్తించిన పోలీసులు, అక్కడే అరెస్ట్ చేశారు. అనంతరం తెలంగాణలోని కంది జైలుకు తరలించారు.. ప్రస్తుతం కృష్ణ మాస్టర్ జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నాడు. ఇది కృష్ణ మాస్టర్‌పై వచ్చిన మొదటి ఆరోపణ కాదు. గతంలోనూ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా యువతులు, మహిళలతో పరిచయాలు పెంచుకుని మోసం చేశాడని పలు ఫిర్యాదులు వచ్చినట్లు సమాచారం.ఇటీవలే కృష్ణ మాస్టర్‌కు ఓ మహిళతో వివాహం కూడా జరిగింది. భార్యకు సంబంధించిన రూ.9.50 లక్షలు నగదు తీసుకుని పరారైనట్టు సమాచారం. ఇలా కొరియోగ్రాఫర్లపై ఇలా వరుసగా లైంగిక ఆరోపణలు రావడం సినీ పరిశ్రమపై తీవ్ర ప్రభావం చూపుతోంది. పరిశ్రమలో మహిళల భద్రతపై, మైనర్ బాలికల హక్కులపై మరోసారి చర్చ మొదలైంది. బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని పౌరసంఘాలు, మహిళా సంఘాలు కోరుతున్నాయి. ఈ ఘటనతో టాలీవుడ్ వర్గాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.





# సనాతన ధర్మం గురించి పవన్ కళ్యాణ్‌కి తెలిసినంత ఎవరికి తెలియదు

కేజీఎఫ్, సలార్ వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలతో ఇండియన్ సినీ పరిశ్రమను షేక్ చేసిన నిర్మాణ సంస్థ హొంబలే ఫిలింస్ ఇప్పుడు వినూత్న మార్గంలో అడుగులు వేసింది. పౌరాణిక నేపథ్యాన్ని ఆధారంగా తీసుకుని, పూర్తిగా యానిమేషన్ టెక్నాలజీతో మహావతార్ నరసింహ అనే చిత్రం రూపొందించారు. ఈ చిత్రం దేశవ్యాప్తంగా ప్రేక్షకులను ఆధ్యాత్మిక లోకంలోకి తేవడమే కాకుండా, కొత్త రికార్డులను సృష్టిస్తోంది.ఇప్పటి వరకూ మాస్, కమర్షియల్ సినిమాలపై దృష్టి పెట్టిన హొంబలే ఫిలింస్ ఈసారి సనాతన హిందూ పురాణ గాథను 3 యానిమేషన్ రూపంలో తెరపై ఆవిష్కరించింది. ఫలితంగా థియేటర్లలో సినిమాను వీక్షించిన ప్రేక్షకులు భక్తి పారవశ్యంలో మునిగిపోతూ, హారతులు ఇస్తూ, పాటలు, కీర్తనలు ఆలపిస్తూ, ఒక పవిత్ర అనుభూతిని సొంతం చేసుకుంటున్నారు.పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు విడుదలైన తర్వాత రోజు థియేటర్లలోకి వచ్చినా, 'మహావతార్ నరసింహ' నెమ్మదిగా పుంజుకుని, మౌత్ టాక్‌తో బాక్సాఫీస్ వద్ద జోరు పెంచింది. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా రూ. 70 కోట్లకు పైగా వసూళ్లు సాధించి, యానిమేటెడ్ సినిమాల విభాగంలో కొత్త మైలురాయిని సాధించింది. తెలుగులో ఈ సినిమాను అల్లు అరవింద్ సమర్పించగా, ఆయన సక్సెస్‌ను దృష్టిలో ఉంచుకుని సండే సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దర్శకుడు అశ్విన్ కుమార్, నిర్మాత అల్లు అరవి ంద్, రచయితలు తనికెళ్ల భరణి, జొన్నవిత్తుల రామలింగేశ్వర రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సినిమా చూసిన అనంతరం అందరూ తమ భక్తిశ్రద్ధలతో కూడిన అనుభూతులను పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో అల్లు అరవింద్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నాకు తెలిసి మా సన్నిహితులల్లో గానీ, కుటుంబాల్లో గానీ సనాతన ధర్మం గురించి పవన్ కళ్యాణ్‌కు ఉన్న జ్ఞానం అంతగా మరెవరికీ లేదు. ఆయన సనాతన ధర్మం గురించి మాట్లాడుతుంటే మేమంతా వింటూ మంత్రముగ్ధులమవుతాం. ఆయన ఈ 'మహావతార్ నరసింహ' సినిమా చూడాలని, దీనిపై మాట్లాడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా అన్నారు. అల్లు అరవింద్ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. పౌరాణిక అంశాలను ఆధునిక సాంకేతికతతో మిళితం చేస్తూ, ప్రేక్షకుల మనసులను హత్తుకున్న ఈ చిత్రం భారత యానిమేషన్ రంగానికి కొత్త దిశను సూచిస్తూ, సంచలనం సృష్టిస్తోంది.





# మీ తల్లినో చెల్లినో అలా అంటూ ఊరుకుంటారా అనసూయ ఫైర్

హాట్ యాంకర్, నటి అనసూయ 'చెప్పు తెగుద్ది' అంటూ మాస్ వార్నింగ్ ఇచ్చారు. వేదిక ముందు కొందరు యువత అసభ్యకర కామెంట్స్ చేయడంతో అవి ఆమె చెవిన పడ్డాయి. దాంతో ఒక్కసారిగా ఫైర్ అయింది అనసూయ. ప్రస్తుతం ఆమె వ్యాఖ్యలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. అసలు విషయం ఏంటంటే.. ప్రకాశం జిల్లాలోని మార్కాపురంలో ఓ షాపింగ్ మాల్ ప్రారంభించడానికి అనసూయ వెళ్లారు. ఆమె స్టేజీపై మాట్లాడుతుండగా కింద ఉన్న జనంలో కొందరు ఆకతాయిలు ఆమెపై కొన్ని కామెంట్స్ చేశారు. దీంతో అనసూయ కోపంతో ఊగిపోయింది. చెప్పు తెగుద్ది. కామెంట్ చేసిన వాడిని కిందకి వచ్చి కొట్టడానికి కూడా వెనకాడను. మీ ఇంట్లో ఉండే తల్లి, అక్క, చెల్లి, కాబోయే భార్య, గర్ల్ ఫ్రెండ్స్‌ను ఇలాగే కామెంట్స్ చేస్తారా? ఎవరన్నా అలా చేస్తే ఊరుకుంటారా? చాలా తప్పు ఇది. ఇలాంటి వారికి ఇక్కడ ఉంచొద్దు. ఇక్కడి నుంచి పంపించేయండి' అంటూ సదరు ఆకతాయిలపై ఫైర్ అయింది. ఈ వీడియో సోషల్ మీడియాలో తెగ తిరుగుతుంది. యాంకర్‌గా కెరీర్ ప్రారంభించిన అనసూయ తనకంటూ ప్రత్యేక క్రేజ్ తెచ్చుకుందనటిగానూ మంచి పాత్రలు చేస్తూ అలరిస్తోంది. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఆమె తరచూ వివాదాల్లోనూ నిలుస్తుంటారు.



# 'దేవర 2' సెట్స్ మీదకి వెళ్లేది అప్పుడేనా

నందమూరి తారక్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'దేవర 2' చిత్రంపై ఓ ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ వెలువడింది. ప్రస్తుతం జూనియర్ ఎన్టీఆర్ నటిస్తున్న 'డ్రాగన్' సినిమా షూటింగ్ పూర్తికాగానే, 'దేవర 2' సెట్స్‌పైకి వెళ్లేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం.దేవర చిత్రం విడుదలై మంచి విజయాన్ని నమోదు చేసుకున్న విషయం తెలిసిందే. దీంతో ఈ మూవీ పార్ట్ 2కి సంబంధించిన స్క్రిప్ట్ వర్క్, ప్రీ-ప్రొడక్షన్ పనుల్లో ప్రస్తుతం దర్శకుడు కొరటాల శివ తీరిక లేకుండా గడుపుతున్నట్లు తెలుస్తుంది. సోషల్ మీడియాలో వైరల్ వస్తున్న వార్తల ప్రకారం 'దేవర 2' షూటింగ్ వచ్చే ఏడాది జనవరి లేదా ఫిబ్రవరిలో ప్రారంభమయ్యే అవకాశం ఉంది. మొదటి భాగం హిట్ అయిన నేపథ్యంలో, రెండో భాగం కూడా అంతే స్థాయిలో అలరిస్తుందని అభిమానులు నమ్మకంతో ఉన్నారు. కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా తారక్ కెరీర్‌లోనే మరో మైలురాయిగా నిలవాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.




# తమిళ స్టార్ దర్శకులంతా ఒకే ఫ్రేములో

నెట్టింట వైరల్‌గా మారిన పిక్ ఇటీవల సినీ పరిశ్రమలో రీ యూనియన్ ట్రెండ్ బాగా హైలైట్ అయింది. సీనియర్ నటీనటులు, దర్శ కులు కలిసి గత జ్ఞాపకాలను పునరుద్ఘాటిస్తూ ఆనందంగా గడిపేస్తున్నారు. ఇటీవల 90ల కాలంలో సూపర్ హిట్స్ అందించిన తమిళ్, తెలుగు నటీనటులు కలిసి రీ యూనియన్ పార్టీ చేసుకున్న సంగతి మనకు తెలిసిందే. తాజాగా, తమిళ్ సినీ పరిశ్రమకు వెలకట్టలేని కృషి చేసిన దర్శకులు ఒకే చోట సమావేశమై ఒక ఫోటో కోసం పోజ్ ఇవ్వగా, ఆ చిత్రాన్ని దర్శకుడు గౌతమ్ వాసుదేవ్ మీనన్ తన సోషల్ మీడియా ఖాతా ద్వారా షేర్ చేశారు. ఈ ఫోటో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది.ఫోటోలో గౌతమ్ వాసుదేవ్ మీనన్, నెల్సన్ దిలీప్ కుమార్ (ఈ జెనరేషన్‌కు బాగా పరిచితమైన దర్శకుడు), శంకర్ (విజువల్ వండర్స్‌కు కేరాఫ్ అడ్రస్), మణిరత్నం (క్లాసికల్ మాస్టర్‌పీసులకు మారుపేరు), మిస్కిన్ (ఇంటెన్స్ నరేషన్‌కి పేరుగాంచిన దర్శకుడు), లింగుస్వామి (కమర్షియల్ హిట్‌లకు స్పెషలిస్ట్), మురుగదాస్ (పాన్ ఇండియా విజయాల కారకుడు), కేఎస్ రవికుమార్ (సినిమా మాస్టర్, స్టార్ హీరోల ఫేవరెట్ డైరెక్టర్) అందరు కూర్చొని ఫోటోకి పోజులిచ్చారు.ఈ ఫోటో సోషల్ మీడియాలో షేర్ చేసిన క్షణాల్లోనే వైరల్ అవగా, తమిళ్ ప్రేక్షకులతో పాటు తెలుగు సినీ ప్రేమికులు కూడా వీరందరు ఇలా కలవడం చూసి సంతోషం వ్యక్తం చేస్తున్నారు. "అందరూ కలిసి ఒకే ఫ్రేమ్‌లో ఉండడం అరుదైన సన్నివేశం", "ఈ ఒక్క ఫోటోలో సుమారు 100 బ్లాక్‌బస్టర్లు దాగున్నాయ్" అంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.ఈ రీ యూనియన్ పార్టీ ఎక్కడ జరిగింది? ఎందుకు సమావేశమయ్యారు అన్నదానిపై స్పష్టత రాకపోయినా, ఈ తరహా మీటింగ్‌లు టాలెంటెడ్ మేకర్స్ మధ్య బంధాన్ని బలపరిచే అవకాశం కల్పిస్తాయన్నది మాత్రం స్పష్టంగా అర్థమవుతుంది.. సినిమా ప్రేమికులకు ఇది నిజంగా ఒక విజువల్ ట్రీట్.



# బాస్ రా బచ్చా ఫరియాతో స్టెప్పులు ఇరగదీసిన మెగాస్టార్ ఫ్యాన్స్ ఖుషీ





మెగాస్టార్ చిరంజీవి క్రేజ్ గురించి చెప్పక్కర్లేదు. ఆయన సినిమా వచ్చిందంటే చాలు థియేటర్ల వద్ద భారీ కటౌట్స్.. పాలభిషేకాలతో ఫ్యాన్స్ చేసే హడావిడి గురించి తెలిసిందే.. ఇక బాస్ సినిమా టికెట్స్ కోసం చొక్కాలు చింపుకునేవాళ్లు. కానీ చిరు పేరు చెప్పగానే ముందుగా గుర్తుకువచ్చేది డ్యాన్స్. తెలుగు సినిమాకు బ్రేక్ డ్యాన్స్ నేర్పించింది ఆయనే. కొత్త కొత్త స్టెప్పులతో.. ఎనర్జిటిక్ డ్యాన్స్ పెర్ఫార్మెన్స్ తో వెండితెరపై మ్యాజిక్ క్రియేట్ చేశారు. ఎలాంటి బ్యాగ్రౌండ్ లేకుండానే నటనపై ఆసక్తితో సినీరంగంలోకి అడుగుపెట్టారు. మొదట్లో చిన్న చిన్న పాత్రలు పోషించారు. ఆ తర్వాత విలన్‌గానూ నటించారు. ఆత్మ విశ్వాసం, స్వయంకృషితో ఎదిగి ఇండస్ట్రీలోనే చక్రం తిప్పిన మెగాస్టార్ అయ్యారు. ఇప్పటికీ కుర్ర హీరోలకు పోటీగా వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తున్నారు.హిట్ల కంటే ఫ్లాపులే ఎక్కువ.. అయినా డ్యాన్స్ చేయాలంటే కోట్లే.. దశాబ్దాలుగా సినిమా ప్రపంచాన్ని ఏలేస్తున్న మెగాస్టార్.. ఇప్పటికీ చేతినిండా సినిమాలతో బిజీగా ఉన్నారు. ఖైదీ 150 సినిమాతో రీఎంట్రీ ఇచ్చిన చిరు.. ప్రస్తుతం బ్యాక్ టూ బ్యాక్ మూవీస్ చేస్తున్నారు. ఇటీవలే విశ్వంభర మూవీ చిత్రీకరణ కంప్లీట్ చేసిన చిరు.. డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వం కామెడీ ఎంటర్టైనర్ చేస్తున్నారు. ఇందులో నయనతార కథానాయికగా నటిస్తుంది. ఇప్పుడు వరుస సినిమాలతో బిజీగా ఉన్న చిరు.. ఫిట్నెస్ విషయంలోనూ కుర్ర హీరోలకు ఏమాత్రం తీసిపోవడం లేదు. బరువు తగ్గి స్లిమ్ గా మారిపోయారు. ఇక ఇప్పటికీ ఆయన గ్రేస్ ఏమాత్రం తగ్గలేదు. తాజాగా ఆయన డ్యాన్స్ వీడియో ఒకటి సోషల్ మీడియాలో తెగ వైరల అవుతుంది.ఇటీవల ఓ టీవీ ఛానల్ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేశారు చిరంజీవి. ఆయన రావడంతో అక్కడ ఫుల్ జోష్ నెలకొంది. ఇక ఆ తర్వాత స్టేజ్ మీద హీరోయిన్ ఫరియా అబ్దుల్లాతో కలిసి స్టెప్పులు ఇరగదీశారు చిరు.ఛానల్ వేడుకకు ముఖ్య అతిథిగా ఎప్పటిలాగే ఎనర్జిటిక్ డ్యాన్స్ పెర్ఫార్మెన్స్?తో ఉర్రూతలూగించారు. ముగ్గురు మొనగాళ్లు సినిమాలోని చామంతి పువ్వా పాటకు ఫరియాతో కలిసి స్టెప్పులు అదరగొట్టారు చిరు. 69 ఏళ్ల వయసులోనూ తగ్గేదే లే అన్నట్లుగా చిరు స్టెప్స్ వేస్తు ంటే..అక్కడున్నవారంతా విజిల్స్, అరుపులతో రచ్చ చేశారు. ఇందుకు సంబంధించిన వీడి యోను షేర్ చేస్తూ.. బాస్ రా బచ్చా.. ఇప్పటికీ అదే గ్రేస్..అదే జోష్.. అన్నయ్య గ్రేస్.. తగ్గేదే అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఆ వీడియోను మీరు చూసేయ్యండి

# చీరకట్టులో అందాల అప్సరస.



తెలుగు సినిమా ప్రపంచంలో తొలి చిత్రంతోనే కుర్రకారును ఆగం చేసింది. అందం, అభినయంతో మెస్మరైజ్ చేసిన ఈ వయ్యారి.. నటిగా ప్రశంసలు అందుకుంది. కానీ ఆశించిన స్థాయిలో మాత్రం అవకాశాలు అందుకోవడం లేదు. ఫస్ట్ మూవీతోనే హిట్టుకొట్టిన ఈ బ్యూటీకి అంతగా ఆఫర్స్ రావడం లేదు.ప్రస్తుతం సోషల్ మీడియాలో చీరకట్టులో క్రేజీ ఫోటోలతో మా యచేస్తుంది. ఈ అమ్మడుకు ఇన్ స్టాలో 20 లక్షలకు పైగా ఫాలోవర్స్ ఉన్నాయి. తాజాగా చీరకట్టులో అందాల మాయ చేస్తుంది ఈ వయ్యారి. సైడ్ యాంగిల్ ఫోటోస్ షేర్ చేస్తూ మరింత అందంగా కనిపిస్తుంది. ఇంతకీ బ్యూ టీని గుర్తుపట్టారా ప్రస్తుతం సోషల్ మీడియాలో చీరకట్టులో క్రేజీ ఫోటోలతో మాయ చేస్తుంది. ఈ అమ్మడుకు ఇన్ స్టాలో 20 లక్షలకు పైగా ఫాలోవర్స్ ఉన్నాయి. తాజాగా చీరకట్టులో అం దాల మాయ చేస్తుంది ఈ వయ్యారి. సైడ్ యాంగిల్ ఫోటోస్ షేర్ చేస్తూ మరింత అంద ంగా కనిపిస్తుంది. ఇంతకీ బ్యూటీని గుర్తుప ట్టారా..ఆమె మరెవరో కాదు.. హీరోయిన్ ప్రి యాంక జవాల్కర్. అనంతపురంకు చెందిన ఈ అమ్మాయి.. విజయ్ దేవరకొండ నటించిన టాక్సీవాలా సినిమాతో కథానాయికగా వెండి తెరకు పరిచయమైంది. ఈ సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఈ అమ్మడు.. ఆ తర్వాత స్టార్ హీరోయిన్ అవుతుందని అనుకున్నారు. ఆమె మరెవరో కాదు.